ఫండే
గత వారంతాల్లో పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
4-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 154, పేజీలు : 10+6 వెల : 6.50

అజిత్ వర్గం ఎన్సీపి అధ్యక్షుడుగా సునీల్ తత్కారే 5లో

పెళ్లికాని వారికి పింఛన్: హర్యానాలో కొత్తపథకం

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య



సిఐ ఆనందరావు(ఫైల్)

## పోలీసు శాఖలో అలజడిరేపిన ఘటన

## తక్షణమే వచ్చిన ఎమ్మెల్యే, ఎస్పీ

**తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ నుంచి ఎస్సైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభిమానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సిఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెలలుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసువర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రిపడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవ ≫2

# సత్వరమే అత్యవసర చికిత్సలు

## కొత్త '108' వాహనాలను ప్రారంభించిన సీఎం జగన్

## గ్రామీణ వైద్యసేవలు మరింత విస్తృతం

## ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పెంపు




సోమవారం అత్యవసర వైద్యసేవల నూతన 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,జులై3 ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యఆరోగ్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కీలకంగా అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యసేవలు అందించడంతో పాటుగా ప్రమాదంలో ఉన్నవారిని 108 సర్వీసులు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన 108 సర్వీసులను తమ ప్రభుత్వం అత్యంత ఉపయుక్తంగా మార్చిందన్నారు. 108 అంబులెన్స్ మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య పరికరాలున్న వాహనాలను అదనంగా వినియోగంలోకి తీసుకుని వచ్చింది. సీఎం వైఎస్ జగన్ కొత్తగా అదనంగా అందుబాటు లోకి వచ్చిన 108 అత్యావసర వైద్యసేవలందించే 146 వాహనాలను పరిశీలించారు. వైద్యపరికరాలు సౌకర్యాలు సరిగా ఉన్నది లేనిది పరిశీలించారు. అనంతరం ఆయన ఈ వాహనాలను తన కార్యాలయానికి సమీపం నుంచి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సీఎం జగన్ కొత్తగా ప్రారంభించిన వాహనాల కోసం ప్రభుత్వం రూ.34.79 కోట్లు వ్యయం చేసింది. ఏపీలో 108 సేవల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.188.56 కోట్లు వెచ్చిస్తుంది. 2020లో ఏపీ ప్రభుత్వం రూ.96.50కోట్లుతో 412 అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. అప్పటికి ఉన్న వారికి రిపేర్లు చేయించింది. తద్వారా వాటి సంఖ్య 748కి పెరిగింది. 2022లో అక్టోబరులో గిరిజన ప్రాంతాల కోసం మరో 20 అంబులెన్స్‌లను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. తద్వారా మొత్తం అంబులెన్స్‌ల సంఖ్య 768కి పెరిగింది. ఇప్పుడు కొత్తవాటితో కలిపి ఈ సంఖ్య 914కి చేరనుంది. ఫలితంగా రాష్ట్రంలో ప్రతి 74,609 మందికి అంబులెన్స్ సేవలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నూతన అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ కొత్తగాఅందుబాటులోకి తీసుకుని వచ్చిన అంబులెన్స్ వలన గ్రామీణ వైద్యసేవలు విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో 10 అంబులెన్స్‌లతోపాటు 104 సంచార వైద్యశాలల సంఖ్యను విస్తృతం చేస్తున్నామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు ≫2

# విజయవాడ, చెన్నై మధ్య కొత్త వందేభారత్



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ–చెన్నయిల మధ్య ఈ నెల 7నుంచి రాకపోకలు ఆరంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ అదేరోజున ఈ ట్రైన్‌తో పాటువైదు వందేభారత్ రైళ్ళను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఆ మేరకు సమాచారాన్ని మీడియాకు అం ≫2

# పేదలకు తీరిన సొంతింటికల

## సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు పంపిణీ

## రిజిస్ట్రేషన్ల ఖర్చు లబ్ధిదారులకు లేకుండా ప్రభుత్వానిదే భారం: మంత్రి ఆదిమూలపు సురేష్



సోమవారం యలమంచిలి మున్సిపాలిటీలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

**విశాఖపట్నం, జులై 3, ప్రభాతవార్త:** పట్టణ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అనకాపల్లిజిల్లా యలమంచిలి మున్సిపాలిటీలో నిర్మించిన టిడ్కో వాణిజ్య సముదాయం ఇల్లు ≫2

# అద్దంకి వాసి అమెరికాలో మృతి



పొట్టి రాజేష్ కుమార్ (ఫైల్)

**అద్దంకి, జులై3,ప్రభాతవార్త:** అద్దంకికి చెందిన పొట్టి రాజేష్ కుమార్ (42) ప్రమాదవ శాత్తు అమెరికాలో జరిగిన సంఘటనలో మృతిచెందారు. అందిన వివరాల ప్రకారం బాపట్లజిల్లా అద్దంకి పట్టణంలోని అభ్యుదయనగర్‌లో నివసించే పొట్టి రాజేష్ కుమార్ ఉద్యోగ రీత్యా సుమారు 10 నెలలు క్రితం కంపెనీ తరుపున అమెరికాలో ఉద్యోగంకొరకు కుటుంబంతో వెళ్ళారు. ఫ్లోరిడా రాష్ట్రంలో నివాసముంటున్నారు. అయితే రాజేష్ కుటుంబసభ్యు ≫2



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images are for illustration purpose only. Colors shown may vary from actual body colors due to printing on paper. Terms and conditions apply. The black shade glass on the vehicle is due to lighting effect. Creative visualization. *As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989.

04-07Pg2exHMNWJQE:Layout 1 7/4/23 12:26 AM Page 1





నూతన 108 అంబులెన్స్‌లు

# సత్వరమే అత్యవసర చికిత్సలు

≫ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు.ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు.అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒర ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారువాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు.ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు,ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.జాతీయ స్థాయిలోనే ఎంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఫ్యామిటీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాచరణ్, రహదారుల,భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ నందిగాం, సురేష్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముువ్వా తిరుమల కృష్ణబాబు పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయం

## డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభల సందర్భంగా సీఎం జగన్ సందేశం

## ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

విజయవాడ, జూలై3,(ప్రభాతవార్త)ప్రతినిధి: తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు.అమెరికాలోని డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభలను ఉద్దేశించి సీఎం జగన్ కీలక సందేశాన్ని పంపించారు.ఈ సందేశాన్ని మహాసభల్లో అక్కడి తెలుగు ప్రజలకు వేదికపై ప్రదర్శించారు.వేరే దేశంలో ఉన్నా మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాను. ఇంత మంది తెలుగువారు,గొప్పదైన సంస్కృతి,సాంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐక్యమత్యాన్ని చాటటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మిమ్మల్ని అందరికీ తలుచుకుంటుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు.అక్కడ పెద్ద,పెద్ద కంపెనీల్లో సీఈవోలుగా ఉన్నా మిమ్మల్ని చూసి నాసా వంటి సంస్థల్లో కూడా సైంటిస్టులుగాను,అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా,అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, మంచి డాక్టర్లుగా రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నాం.మీలో అనేక మంది మూలాలు,మన గ్రామాల్లోనే కాకుండా మన మట్టిలోనే ఉన్నాయన్నారు.మీలో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నుంచి వచ్చినా, అక్కడి వెళ్లి ఇలా రాణించడానికి ..మీ కఠోరమైన కమిటిమెంట్,ఫోకస్ ఈ రెండు మిమ్మల్ని ఆ గద్దె మీద నిలబెట్టాయి. నిజంగా మిమ్మల్ని చూసినపుడు స్ఫూర్తి మాలో ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు.ఆటువంటి కమిటిమెంట్,ఫోకస్ మన రాష్ట్రంలోని మన పిల్లల్లో ఎంతగానో ఉండటం నేను నా కళ్లారా చూసాను. ఆకాశమే హద్దుగా ఆకాశాన్ని దాటి వెళ్లాన్న కోరికతో ఉన్నవారు ఎంతో మంది ఉన్నారు. అందుకు వారికి కావాల్సిన సమయాలు కల్పించడాన్ని తపనతో ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు తరువాత అనూహ్యంగా మన రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరి రాయడాన్ని.అమెరికాలోను మన తెలుగువారు సాధిస్తున్న ప్రగతి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రానికి మీ సహకారాన్ని అందించాలన్నారు.

# ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

## నాలుగు గంటలుపైగా సమావేశం, కీలకమంత్రిత్వశాఖల ప్రగతినివేదికలు

న్యూఢిల్లీ,జూలై 3: కేంద్రకేబినెట్‌లో ప్రక్షాళన ఉంటుందని, నేతలను కొందరిని ఢిల్లీకి రావాలని పిలుపులు పంపించడం తప్పా ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం అత్యంత ఆత్యంతం రేకెత్తిస్తూ కొనసాగినప్పటికీ మంత్రివర్గ అంశం ఎంతమాత్రం ప్రస్తావన రాలేదు. సరికొత్త సమావేశం వివరాలు కూడా బయటకు పొక్కలేదు. రాజధానిలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్‌సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వివిధకీలక శాఖల మంత్రులు తమతమ శాఖలవారిగా ప్రగతినివేదికలను వివరించారు. విభిన్నమైన పాలనకు సంబంధించిన అంశాలపై మంత్రులకులు అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబరులో జరిగే జీ20 సమావేశాలను విజయవంతంచేయడం, ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాలంశాల్లో ప్రవేశపెడుతున్న బిల్లులు, వాటిపై మంత్రులు తీసుకోవాల్సిన కార్యాచరణ వంటివి ప్రస్తావించారని తెలుస్తోంది. సమావేశం తర్వాత ఫలవంతమైన అర్థవంతమైన చర్చాసమావేశంజరిగిందని ప్రధానిమోడీ సమావేశం ఫోటోలతోపాటు ట్వీట్‌చేశారు. గడచిన వారం రోజులుగా కేంద్ర కేబినెట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందని, మహారాష్ట్ర తిరుగుబాటుతో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్సీపీనుంచి వచ్చిన సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌లకు కేంద్రమంత్రిపదవులు ఉంటాయని అందరూ పెద్ద ఎత్తున అంచనాలువేసారు. అలాగే ఎన్సీపీలో శరద్‌పవార్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సునీల్ తత్కారేకుకూడా కేంద్రంలో బెర్త్ లభిస్తుందని భారీ ఎత్తున అంచనాలువేసారు. కానీ ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమగ్ర సమావేశంలో ఈ అంశాలేమీ ప్రస్తావనకు వచ్చిందీ లేనిదీ కూడా తెలియదు. మరోపక్క పార్టీ సీనియర్ నేతలనుసైతం ఢిల్లీకి రావాలని పిలుపు ఇవ్వడంతో పార్టీపరంగా కూడా కొన్ని రాష్ట్రాల్లో మర్పులుచేర్పులు ఉంటాయని భావించారు. సోమవారం అర్థరాత్రివరకూ ఎలాంటిసమాచారం బయటకు రాకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.



సోమవారం బెంగళూరు విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

# అద్దంకి వాసి అమెరికాలో మృతి

≫లతో కలిసి జాక్సన్ విట్లర్ బీచ్‌కి వెళ్లారు. బీచ్‌లో తను ఇరువురు పిల్లలు ఆడుకుంటూ శ్రీరామ్, సాత్విక్‌లు నీటి ప్రవాహానికి కొట్టుపోయే పరిస్థితిని గమనించిన రాజేష్, బీచ్ సిబ్బంది పాపను కాపాడారు. కుమారుడుని కాపాడేందుకు రాజేష్ తీవ్రంగా ప్రయత్నించి కుమారుడుని కాపాడి తాను నీటిలో మునిగి పోయారు. ఈ ప్రమాదంలో రాజేష్ మృతి చెందారు. కుమారుడుకు మాత్రం వైద్యసేవలు అందటంతో ఆయన ప్రమాదం నుండి బయట పడ్డారు. ఈ సమాచారం తెలియడంతో అద్దంకిలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యులు, బంధువులు, తీవ్రదుఃఖ సాగరంలో మునిగి పోయారు. అద్దంకి శాసనసభ్యులు ఈ సమాచారాన్ని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాజేష్ మృత దేహానికి స్వదేశానికి తీసుకోచ్చేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖమంత్రి జయశంకర్‌కు లేఖ రాయడం, ఫోన్‌లో సంప్రదించడం జరిగిందని గొట్టిపాటి రవికుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేసారు. అభ్యుదయ నగర్‌లో నివాసముంటున్న కుటుంబసభ్యులను సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్వయంగా వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. మృత దేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తెప్పించేందుకు తానా ప్రతినిధులతో కూడా మాట్లాడినట్లు గొట్టిపాటి రవికుమార్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట తెలగుదేశం నాయకులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, మాగులూరి గోపి, అత్తులూరి రమేష్, చుండూరి మురళీ సుధాకర్, చిన్ని హనుమా, భోజనపల్లి సత్యనారాయణ తదితరులు వున్నారు.

# పేదలకు తీరిన సొంతింటికల

≫పంపిణీ కార్యక్రమాన్ని వేలాదిమంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు. చైర్ పర్సన్ రమాకుమారి తదితర నేతల సమక్షంలో మంత్రి టిడ్కోకి ఇళ్ల సముదాయం వద్ద నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం గంటన్నర పోటు వర్షం అంతరాయం కలిగించడంతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తరలిం చారు. క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి మహోన్నత ఆశయంతో ముందడుగు వేసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. అన్ని మౌలిక వసతులతో సకల సదుపాయాలను కల్పించి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. విప్లవాత్మకమైన మార్పుతో టిడ్కో ఇళ్ళను ఆధునికరించి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పేదలైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌ల భారం కూడా పడకూడదని సదుద్దేశంతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌లో ఖర్చు పెట్టుకుని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తున్న ఇళ్ల పంపిణీలో ప్రతిపక్షం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజా రంజక పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి పాలనా తీరును కొనియాడారు.అనంతరం టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్. ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి. గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్. చైర్ పర్సన్‌రమాకుమారి.జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితరులంతా పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 279979
2nd Prize Rs.7000/- 76674
3rd Prize Rs.3500/-
04440 18476 26455 42247 48005
60322 60378 80298 86414 87789
4th Prize Rs.200/-
0250 0806 3822 5047 5077 5976 8201
8571 9277 9931
5th Prize Rs.100/-
0730 1012 1579 3794 4572 5102 6004
6098 8809 9660
6th Prize Rs.50/-
0029 1618 4176 5629 6478 7832 9008
0092 1640 4340 5635 6849 7995 9018
0267 1877 4350 5695 6998 8054 9236
0558 2170 4441 5740 7021 8065 9411
0617 2184 4583 5771 7244 8093 9716
0640 2389 4611 5849 7366 8149 9769
0728 2502 4801 5888 7374 8506 9774
0786 2637 4819 5921 7377 8612 9862
0842 2702 4911 5964 7380 8644 9924
0862 3280 5045 6000 7494 8652 9972
0896 3419 5065 6117 7552 8732
0902 3770 5308 6121 7668 8753
1152 3788 5374 6126 7683 8781
1484 3877 5467 6130 7715 8861
1535 4095 5623 6391 7780 8896

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 652539
2nd Prize Rs.7000/- 13827
3rd Prize Rs.3500/-
11126 14625 35973 45106 46540
67285 77660 84906 85347 91170
4th Prize Rs.200/-
1120 1185 2326 2489 5300 6650 7956
8111 8452 8924
5th Prize Rs.100/-
0785 2050 3065 6229 6238 6368 7588
7857 9260 9836
6th Prize Rs.50/-
0106 1663 3142 4684 5936 7390 9027
0151 1750 3220 4723 5965 7463 9121
0153 1870 3254 4865 5970 7577 9170
0171 2081 3407 4909 6008 7718 9316
0201 2264 3454 5008 6131 7734 9507
0216 2275 3509 5097 6395 7772 9691
0422 2282 3512 5212 6403 8113 9698
0451 2303 3520 5217 6666 8257 9714
0647 2316 3567 5277 6680 8326 9776
0697 2430 3767 5312 6708 8346 9801
0854 2529 3793 5516 6833 8351
1174 2648 3803 5543 6855 8371
1373 2797 3960 5625 6862 8408
1377 2962 4089 5642 6880 8641
1410 3044 4176 5770 7263 8850

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 879285
2nd Prize Rs.7000/- 25313
3rd Prize Rs.3500/-
05806 11976 23512 33417 35961
49353 56895 76646 82348 89930
4th Prize Rs.200/-
1036 1980 2792 3025 3162 5508 8786
8832 8887 9771
5th Prize Rs.100/-
0329 0459 2627 2767 4063 7484 7634
7713 8542 8587
6th Prize Rs.50/-
0087 1779 2922 4897 6266 7137 9026
0370 1908 2969 5050 6284 7343 9035
0487 1993 3034 5524 6329 7365 9139
0563 2014 3043 5660 6386 7371 9268
0575 2105 3215 5668 6428 7563 9316
0920 2106 3340 5733 6444 7570 9381
0974 2190 3352 5754 6454 8023 9510
1114 2209 3537 5830 6457 8074 9671
1141 2227 3701 6014 6484 8190 9843
1201 2230 3842 6015 6505 8209 9945
1207 2278 3892 6078 6520 8465
1239 2369 4268 6085 6769 8594
1292 2503 4298 6104 6783 8723
1658 2684 4468 6165 6968 8768
1707 2787 4672 6190 7087 8942

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 669634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
09916 19631 28115 52246 62159
67019 70023 80149 87613 96456
4th Prize Rs.200/-
0247 0723 2952 3496 3757 5366 6016
7529 9227 9341
5th Prize Rs.100/-
0253 0684 1311 3389 4140 4170 4681
5246 7867 9056
6th Prize Rs.50/-
0060 1874 3399 5136 6183 7863 9456
0080 2012 3432 5221 6186 8158 9513
0189 2100 3471 5237 6252 8196 9569
0205 2163 3666 5268 6262 8330 9761
0209 2196 3774 5287 6407 8396 9772
0250 2484 3777 5349 6561 8543 9773
0574 2492 4410 5360 6589 8624 9802
0583 2543 4493 5423 6677 8666 9865
0790 2621 4524 5459 6937 8668 9931
0833 2739 4637 5487 6987 9028 9938
1160 2763 4710 5696 7381 9179
1185 2843 4719 5822 7444 9239
1262 2999 4862 5927 7546 9288
1283 3085 4957 6132 7665 9294
1580 3372 5095 6152 7745 9362

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 486646
2nd Prize Rs.7000/- 24786
3rd Prize Rs.3500/-
03259 14753 19990 25369 49874
59123 71188 82448 84759 89929
4th Prize Rs.200/-
1749 3392 3429 3786 3842 7368 7558
7931 8964 9352
5th Prize Rs.100/-
0197 2129 2799 3257 3323 6172 7812
8032 8531 9956
6th Prize Rs.50/-
0032 1652 2704 4641 6188 8007 9191
0082 1709 2735 4727 6268 8017 9284
0115 1725 2778 4919 6554 8110 9340
0258 1781 2780 5131 6701 8129 9441
0360 1949 2883 5240 6880 8134 9656
0398 2029 3083 5293 7075 8179 9660
0427 2076 3526 5394 7091 8220 9713
0506 2173 3895 5437 7168 8267 9737
0628 2279 3988 5464 7212 8362 9764
0693 2292 4010 5556 7288 8433 9835
0738 2437 4124 5747 7438 8636
1039 2438 4357 5845 7614 8711
1051 2484 4369 6020 7848 8716
1238 2615 4615 6087 7895 8902
1408 2618 4617 6117 7905 9116

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 373562
2nd Prize Rs.7000/- 19362
3rd Prize Rs.3500/-
13205 17662 18469 37064 45965
48033 52936 76246 93110 96852
4th Prize Rs.200/-
0834 1869 1954 2363 3058 5504 5831
7056 7103 9615
5th Prize Rs.100/-
0330 2360 4257 4630 5121 5522 5672
6279 7097 8097
6th Prize Rs.50/-
0253 1957 2867 5056 6481 7388 9431
0401 1964 2968 5106 6496 7421 9485
0457 1992 3009 5157 6501 7474 9665
0803 1998 3337 5168 6555 7558 9714
0821 2021 3648 5320 6573 7621 9727
0842 2034 3677 5459 6719 7708 9734
0892 2122 3702 5912 6728 8265 9844
0981 2138 3956 5913 6892 8355 9942
1186 2160 4028 5935 6962 8389 9960
1238 2207 4224 5982 6983 8861 9968
1245 2257 4302 5991 7021 8876
1289 2300 4663 6033 7076 8906
1295 2465 4719 6058 7137 9006
1357 2528 4786 6197 7207 9167
1492 2546 4962 6446 7304 9322

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 229476
2nd Prize Rs.7000/- 12225
3rd Prize Rs.3500/-
09837 18863 20306 36648 39747
61310 65896 66925 72919 75473
4th Prize Rs.200/-
0313 2564 3601 4473 5772 6177 6929
7170 8466 9683
5th Prize Rs.100/-
2229 2293 2524 3194 3482 5792 6015
6838 9008 9977
6th Prize Rs.50/-
0110 2039 3049 4311 6103 7559 9120
0143 2128 3120 4771 6168 7808 9351
0217 2154 3138 4773 6508 7906 9478
0331 2167 3326 4975 6686 8056 9554
0799 2255 3357 5150 6765 8075 9607
0949 2267 3430 5277 6785 8085 9610
1015 2438 3481 5326 6790 8257 9684
1043 2602 3513 5341 6806 8280 9706
1119 2608 3618 5400 6827 8411 9943
1736 2621 3738 5453 6835 8424 9994
1778 2627 3775 5494 7016 8438
1842 2665 3856 5531 7028 8644
1854 2719 3926 5609 7051 8698
1887 2897 4061 5710 7124 8712
1957 3013 4189 5853 7251 8897

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 581707
2nd Prize Rs.7000/- 17038
3rd Prize Rs.3500/-
00613 02216 03486 06334 06736
39504 56740 57528 58763 72676
4th Prize Rs.200/-
0082 0276 0843 1182 2187 2779 3637
5709 6369 8805
5th Prize Rs.100/-
0149 2182 3448 3613 4745 5788 6153
6270 8293 9551
6th Prize Rs.50/-
0023 1212 2773 3542 5119 7302 9180
0217 1286 3032 3567 5131 7334 9228
0258 1393 3045 3597 5312 7695 9256
0340 1424 3224 3601 5475 7712 9295
0409 1582 3231 3863 5553 7886 9323
0537 1656 3247 4065 5847 8070 9486
0546 1747 3281 4073 5890 8231 9530
0553 1868 3288 4119 6028 8294 9574
0659 2060 3346 4376 6345 8329 9609
0823 2226 3348 4426 6436 8577 9725
0851 2367 3354 4618 6763 8623
0928 2530 3399 4714 6893 8721
0964 2571 3417 4761 6897 8874
1003 2740 3469 5040 7177 8935
1198 2743 3498 5051 7182 9103

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 448207
2nd Prize Rs.7000/- 32781
3rd Prize Rs.3500/-
16293 24952 40533 48661 60858
62039 66122 82045 85168 94087
4th Prize Rs.200/-
2248 3364 3457 3590 4427 6121 7104
8466 8629 8652
5th Prize Rs.100/-
0377 0764 1380 2631 3061 3255 3409
4097 9059 9888
6th Prize Rs.50/-
0030 1958 2865 4220 5906 7047 8255
0092 1996 2894 4420 5916 7090 8432
0416 2071 2919 4543 5924 7127 8484
0526 2127 2989 4662 5934 7133 8685
0685 2141 3023 4972 5942 7270 8772
0717 2160 3118 5089 6189 7309 9015
0731 2181 3234 5237 6283 7402 9489
0739 2182 3338 5355 6433 7493 9577
0878 2321 3473 5679 6483 7508 9818
1040 2502 3495 5694 6542 7557 9909
1041 2518 3812 5718 6638 7672
1196 2577 3945 5733 6715 7706
1325 2615 3949 5785 6790 7935
1847 2824 3978 5849 6963 8094
1948 2859 4078 5852 7023 8216

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 246968
2nd Prize Rs.7000/- 35237
3rd Prize Rs.3500/-
04631 26719 31076 35795 39987
41341 51190 60958 71991 97813
4th Prize Rs.200/-
0778 1178 1638 2915 2999 4580 4999
5011 7402 8485
5th Prize Rs.100/-
0008 0042 0945 1551 1559 2358 5209
5926 6638 7906
6th Prize Rs.50/-
0182 1865 3200 4181 5487 7191 8653
0246 1893 3227 4218 5716 7659 8833
0372 1947 3249 4456 5725 7770 8983
0399 1985 3397 4460 5937 7844 9096
0439 2063 3420 4499 6026 8050 9117
0440 2208 3624 4635 6215 8054 9272
0550 2215 3759 4728 6317 8137 9309
0729 2265 3858 4908 6430 8222 9398
1330 2370 3866 4951 6466 8288 9694
1389 2488 3898 4992 6534 8293 9934
1641 2524 3951 5102 6562 8322
1649 2632 4072 5190 6877 8326
1707 2836 4114 5205 6895 8436
1806 2872 4118 5233 7025 8533
1837 2990 4126 5444 7042 8557

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 258913
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
14220 25312 25940 36718 47150
58450 69725 71505 82733 93996
4th Prize Rs.200/-
0682 0997 1364 1715 2064 3228 3783
3846 4312 7258
5th Prize Rs.100/-
0384 0726 0755 0805 1251 2797 3499
7509 7707 8815
6th Prize Rs.50/-
0208 1773 3368 4322 5934 7898 9052
0264 2283 3389 4336 5945 8110 9268
0357 2384 3395 4387 6071 8189 9309
0374 2448 3618 4449 6093 8195 9480
0453 2469 3625 4485 6115 8291 9498
0498 2515 3638 4605 6128 8302 9667
0550 2582 3680 4758 6553 8305 9755
0569 2584 3689 5061 6592 8404 9877
0750 2592 3698 5138 6656 8479 9929
0904 2607 3754 5163 6753 8683 9938
0943 2719 3830 5375 6847 8715
1462 3037 3876 5507 7017 8732
1524 3215 3967 5568 7198 8818
1536 3255 4061 5644 7611 8922
1638 3297 4263 5761 7808 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 357316
2nd Prize Rs.7000/- 81697
3rd Prize Rs.3500/-
13262 13861 24779 35936 46394
57638 68395 79823 81197 92878
4th Prize Rs.200/-
0480 1054 2345 3846 5609 5612 7541
7975 8049 9624
5th Prize Rs.100/-
0098 0121 0969 4315 4379 5022 5880
7202 7854 8045
6th Prize Rs.50/-
0061 1477 2443 4170 5867 7402 8389
0339 1577 2741 4183 5912 7498 8670
0421 1696 2851 4286 6046 7545 8995
0525 1732 3126 4420 6158 7547 9163
0556 1832 3182 4519 6299 7585 9237
0672 1879 3346 4531 6376 7669 9276
1035 1914 3365 4621 6391 7787 9318
1285 1999 3521 4739 6888 7791 9396
1304 2034 3568 4812 6911 7997 9809
1341 2042 3594 4899 7066 8009 9941
1388 2227 3630 4935 7106 8080
1425 2252 3705 5153 7120 8185
1440 2324 3766 5338 7265 8195
1445 2340 3833 5702 7267 8282
1446 2394 4128 5753 7363 8379

# కొత్త వందేభారత్

≫ దించారు.ఇప్పటికే వందేభారత్ ట్రైన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు.అయితే ఈ రైలు పూర్తిస్థాయి రాకపోకలు ఈ నెల 8వ తేదీ నుంచి జరుగు తాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమా చారాన్ని అనుసరించి విజయవాడ నుంచి గూడురు,కాట్పాడి మీదుగా చెన్నయి వెళ్ళి, తిరిగి అదే మార్గంలో వస్తుంది.అయితే ఈ ట్రైన్ రేణిగుం టపై ఆగుతుందా? లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి వుంది.విజయవాడ-తిరుపతి మధ్య రాక పోకలు సాగించే రద్దీని దృష్టిలో ఉంచుకుని వందేభారత్‌ను రేణిగుంట మీదు నడపాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విజయవాడ నుం చి చెన్నయి నగరాల మధ్య ఏయే స్టేషన్లలో స్టాపేజీ ఉంటుంది. రాకపోకల షెడ్యూల్, టిక్కె ట్ ధరలు తదితరాలు ఒకటి,రెండు రోజుల్లో రైల్వే అధికారులు ప్రకటించనున్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

≫ పడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదేహాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

**విషాదం నింపిన సీఐ ఆత్మహత్య:** చిత్తూరు జిల్లాకు చెందిన సీఐ ఆనందరావు 1996 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీసు శాఖలో ప్రవేశించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన తిరుపతి, పులివెందుల, వేముల ఎస్సైగా, రైల్వే కోడూరు సీఐగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. 10 నెలల కిందట తాడిపత్రి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఏఆర్ ఎస్సై కూతురును ఆయన వివాహం చేసుకున్నారు. సీఐకి ఇద్దరు కూతుర్లు కాగా ఒకరు ఏవియేషన్, మరొకరు బీటెక్ విద్యను అభ్యసిస్తున్నారు. తమ తండ్రి బలవన్మరణానికి పని ఒత్తిడే కారణమని, గత మూడు నెలలుగా తాడిపత్రిలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని చెప్పేవారని పెద్దకూతురు భవ్య మీడియాతో పేర్కొనడం గమనార్హం.

**ఒత్తిళ్లు అవాస్తవం: ఎస్పీ శ్రీనివాసరావు:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతికి రాజకీయ, పనిఒత్తిళ్లు ఉన్నాయనడం అవాస్తవమని, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలే కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో తెలిపారు. శవపరీక్ష అనంతరం ఆసుపత్రి ఆవరణంలోనే ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, పోలీసు అధికారులు మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించి, పోలీసు లాంఛనాలతో ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వ సీఐ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై మాట్లాడుతూ పోలీసు శిక్షణ సమయంలో తాము ఒకే బ్యాచ్‌గా ఉన్నామని, సీఐ ఆనందరావు మృతి పోలీసు వ్యవస్థను తీవ్రంగా కలచివేసిందని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సీఐ తండ్రి కొడుకు మృతదేహంపై పడి 'నీవు నాకు వేయాల్సిన దండ..నేను నీకు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని'కన్నీటి పర్యంతమయ్యారు.

**ఃరాజకీయ రంగు పులుముకున్న సిఐ ఆత్మహత్య:** పని ఒత్తిడి తాళలేక సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నాడనే వాదనలు వినపడిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ విషయం పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. సీఐ ఆత్మహత్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు నేనే చావాల్సిందని, పాపం సీఐ ఆనందరావు బలయ్యాడని, తాడిపత్రిలో పోలీసులకు రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువయ్యాయని విమర్శించారు. నేను చెప్పింది తప్పుకాదని, వైకాపా నాయకుడు ఫయాజ్‌బాషా ఒక కేసు విషయంలో డీఎస్పీ ఆఫీసుకు రెండు సార్లు వెళ్లి సీఐ, ఎస్సైలను పిలిపించుకుంది వాస్తవం కాదా అని ఆయన ఆరోపించారు.

**శవరాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే పెద్దారెడ్డి:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతి చాలా బాధాకరమని, ఆయన మృతికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపిస్తున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడమే జేసీ దినచర్య అని, సీఐ మృతిపై తాము కూడా విచారణ కోరుతున్నామన్నారు.మీలాగా అధికారులను బెదిరించే సంస్కృతి నాది కాదని, రాజకీయ మనుగడ కోసం ఇతరుల మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే హితవు పలికారు.



సిఐ ఆనందరావు మృతికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

## వారం - వర్జ్యం

4-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
పాడ్యమి మ.03-16; పూర్వాషాఢ ఉ.10-17
వర్జ్యం సా.05-47 ల 07-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. ప్రశాంతత కరువవుతుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. వృథా ప్రయాణాలు చేస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు

**మీనం:** ఖర్చులు అధికం. రుణాలు తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు



## చిత్తూరు డెయిరీని 'అమూల్'కు కట్టబెట్టొద్దు

### ప్రజాసంపద పరులపాలు కాకుండా కాపాడండి

### సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, జులై3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దశాబ్దాలకాలం నుంచి ఉన్న సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ ద్వారా తెలియజేశారు.. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతోపాటు మూతబడిన చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఇపుడు మాట మార్చి రాష్ట్రంలోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బలహీనపర్చేలా గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకువచాచరని, ఇపుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ.6వేలకోట్ల ప్రజా సంపదనను అమూల్‌కు ప్రభుత్వం దోచిపెడుతోందని అన్నారు. చిత్తూరు డెయిరీని సిఎం జగన్‌రెడ్డి తమ కమీషన్లు, కేసుల మాఫీ కోసం అమూల్‌కు ఏడాదికి రూ.కోటి లీజుపై 99 ఏళ్లకు అప్పగించారన్నారు. చిత్తూరు డెయి రీకి చెందిన రూ.650 కోట్ల ఆస్తులు సైతం కట్టబెట్టారన్నారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధానరహదారిపై ఉన్న 33ఎకరాల స్థలంతోపాటు వి.కోట, మదనపల్లి, పీలేరు, శ్రీకాళహస్తి,, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లను కూడ అప్పజెప్పారన్నారు. జర్మనీ, జపాన్ వంటి విదేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ.30 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఈ సంపదంతా సిఎం జగన్‌రెడ్డి అమూల్‌కు అప్పనంగా ఇసనఉతన్నారని అన్నారు. చివరకు చిత్తూరు డెయిర్ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్టటం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. సహకారరంగ డెయిరీలను సమర్థంగా నడిపే సత్తా ఇక్కడి వారికి లేదా అని ప్రశ్నించారు.. స్థానికండా ఉండే డెయిరీలను కాదని ఎక్కడ గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావటంలో ఆంతర్యం ఏంటని అన్నారు. అమూల్ వల్ల ఇక్కడ ఉద్యోగాల కల్పన జరగదనే వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు.. ఇక్కడి ఉద్యోగాలను, సంపదను పొరుగు ఉన్న అమూల్‌కు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. మన పొరుగున్న కర్ణాటక, తమిళానడు రాష్ట్రాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెట్టాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమూల్ వల్ల ప్రజలకు కలిగిన లాభాలేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు పాడిరైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామన్న హామీపై సిఎం మాటతపిన మడమతిప్పారన్నారు. బోనస్‌గా రైతులకు ఏడాదికి రూ.312 కోట్లు చొప్పున ఇప్పటి వరకు సుమారు రూ,1,250 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని, ఈ నగదును రైతులకు ఎపుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రజావిరుద్ధ చర్యలు మానుకుని అమూల్‌కు దాసోహమనటం మానుకోవాలని, చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేయకుండా ఇక్కడి సహకార డెయిరీలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలని అన్నారు.ఇక్కడి ప్రజాసంపద పరులపాలవకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ సిఎస్‌కు లేఖ పంపారు.



## జీయంగార్ల చాతుర్మాస్యదీక్ష ఆరంభం

### పెదజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రం, చిన్నజీయర్‌కు నూలుఛాట్ వస్త్రం బహూకరణ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతిని:** తిరుమలలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాలు, సేవల్లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించే జీయంగార్ల ఛాతుర్మాసదీక్ష సంకల్పం ఆరంభమైంది. సోమవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠంలో కలశస్థాపన,కలశపూజ, విశ్వక్సేనారాధన, మేదినిపూజ, మృత్స oగ్రహణంశాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సేకరించిన పుట్టమన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. ఆ తరువాత పెద్దజీయర్‌స్వామి తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్ మఠం వద్దనుండి చిన్నజీయర్‌స్వామి, శిష్యబృందంతో కలసి ఊరేగింపుగా వెంకన్నఆలయానికి చేరుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసంప్రదాయాన్ని పాటిస్తూ స్వామివారిపుష్కరిణి,వరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుండి మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీ స్సులందుకున్నారు.గోవిందుని ఆలయమహాద్వారంవద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు సంప్రదాయంగా స్వాగతంపలికారు.జీయర్లలో పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని,చిన్నజీయర్‌కునూలుఛాట్‌వస్త్రాన్నిబహుకరించారు. ఈ సంకల్పంతో చాతుర్మాసదీక్ష మొదలైంది.

## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సర్పంచ్‌లు

### ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ సర్పంచులు తలపెట్టిన పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది.ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని,కుంటుపడిన గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి సర్పంచుల ఆందోళన దిగారు. వారిని అక్కడ నుంచి వెళ్ళి పోవాలని పోలీసులు వారిని హెచ్చరించారు.అందుకు వారు నిరాకరించారు.దాంతో పోలీసులు వారిని అదుపులకి తీసుకున్నారు.వారిలో కొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్ట్ చేస్తారా?, రావాల్సిన బకాయిలు, నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.20మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.నిధులు లేక గ్రామాల్లో రోడ్లు కుడా వేయలేని దుస్దితులు ఏర్పాడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిధులు పంచాయతీ ఖాతాలో వేయాలని గ్రామ సర్పంచిలు డిమాండ్ చేసారు.అరెస్ట్ చేసిన సర్పంచిలను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసారు.

# టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట

### ప్రపంచాన్ని శాసించే శక్తి మహిళలకు ఉంది

### మహిళలతో ముఖాముఖిలో లోకేష్



మహిళలతో మాట్లాడుతున్న లోకేష్

**నెల్లూరు జులై 3, ప్రభాతవార్త-వైద్యం:** టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామని టీడీపీ మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని అనిల్ గార్డెన్స్‌లో మహాశక్తి పేరుతో మహిళలతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ప్రపంచాన్ని శాసించగలిగే శక్తి మహిళలకు ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ సర్కార్‌లో మహిళలకు రక్షణ కరువైందని గంజాయి, మద్యం ఏరులై పారుతుండడంతో ఆకతాయిలకు అడ్డుఅదుపూ లేకుండాపోయిందని విమర్శించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన నిర్భయ చట్టాన్ని కాదని, దిశ చట్టంతో కేసులు నమోదు చేస్తుండడంతో దోషులు బెయిల్‌పై బయట తిరుగుతున్నారన్నారు. దిశ చట్టానికి చట్టబద్ధతలేదని ఆపేరుతో మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చట్టాలను అమలు చేస్తామన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు గత సీఎం చంద్రబాబు డ్వాక్రా గ్రూపుని స్థాపించారని తాము అధికారంలోకి వస్తే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తామన్నారు. మహిళల కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిచడంతోపాటు, విద్య కోసం ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.45వేలు అందిస్తామన్నారు. అదే విధంగా అంగన్వాడీ నుండి పీజీ వరకు మహిళలను గౌరవించేలా పిల్లల్లో చైతన్య పరిచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్ళ నుంచి 59ఏళ్ళ వరకు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వంతున ఏడాదికి ఐదేళ్ళ కాలంలో రూ.90 వేలు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 సంక్షేమ పథకాలను అమలు చేశామని, పసుపుకుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను పెట్టింది చంద్రబాబునేనన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలంటే వణికిపోయేవారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్ పన్నులు భారీగా పెరిగాయని, నిత్యావరస ధరలు కూడా పెరగడంతో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉంటే అమ్మ ఒడి ఇస్తానని సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు పెరిగిపోయాయని పాత బీహార్ అయిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఎలాంటి చట్టాలను తీసుకొస్తారని సుమ ప్రశ్నించగా నిర్భయ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు తమకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అడుగగా ఉద్యోగ భద్రతపై పెద్దలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. దంత వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలని, ఫిజకల్ అన్ని పాఠశాలలో అమలు చేయాలని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫీజురీఎంబర్స్‌మెంట్ మంజూరు చేయాలని, వైసీపీ దుర్మార్గులను నుంచి రక్షణ కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని పలువురు మహిళలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. కావలికి చెందిన సునీత వైసీపీ నాయకులు తీసుకున్న అప్పు చెల్లించలేదని, చిల్లర దుకాణాన్ని ధ్వంసం చేయడంతోపాటు పోలీసులు తమకు న్యాయం చేయలేదని లోకేష్ తెలిపింది. స్పందించిన లోకేష్ టీడీపీ అధికారంలోకి రాగానే నిందితులపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**మహాశక్తికి విశేష స్పందన:** అనిల్ గార్డెన్స్‌లో లోకేష్ యువగళం సందర్భంగా నిర్వహించిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల నుండి మహిళలు పెద్దఎత్తున హాజరైయ్యారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నూరిపర్వీన్ సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి.అనిత, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, తాళ్లపాక అనూరాధ, కప్పిర రేవతి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతిరుమలకు ఆర్టీసి సహకారం

### కొండ బస్సుల్లో స్టీల్ చెత్తబుట్టలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలను ప్రపంచంలోనే అత్యంత సుందర స్వచ్ఛతిరుమలగా ప్రకటించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతోబాటు సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కూడాఅమలుచేస్తున్నారు. ఇంకో సుందర తిరుమల శుద్ధతిరుమలలో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుమలను తీర్చిదిద్దేప్రక్రియలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా యంత్రాంగం కూడా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా మేనెల 13వతేదీ తిరుమల ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన నిరుపయోగంగా పడివున్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త సేకరించారు. కుళ్ళిన ,పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలు నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి తరలించారు.రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడంతో స్వచ్ఛతిరుమలకు తొలిఅడుగుపడింది. ఇదే సమయంలో తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని ఇఒ ధర్మారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే సమయంలో తిరుపతి పరిసరాల నుంచేగాక దేశం నలుమూలల నుంచి ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకునే ప్రయాణీకులు కొండకు నడిచే బస్సుల్లో ప్లాస్టిక్ సంచుల్లో తినుబండారాలు,ఇతరత్రా ఆహారపదార్థాలు స్వీకరించి బస్సుల్లో పడేస్తున్నారు. ఇవన్నీ కూడా ఘాట్‌రోడ్లలో ఎక్కడబడితే అక్కడ పడిపేరుకుపోతాయి. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త సేకరణ చేయాలని,స్వచ్ఛందంగా ప్రయాణీకులు చెత్తను సీట్లవద్ద, సీట్ల క్రింద ,ఘాట్‌రోడ్లపై పడేయకుండా బస్సుల్లోనే ప్రవేశ తలుపులకు లోపలభాగంలో స్టీల్‌చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం, వినియోగించి పడేసిన ప్లాస్టిక్ కవర్లును కూడా ఈ చెత్తబుట్టల్లో వేసేలా డ్రైవర్,కండక్టర్ ప్రయాణీకులకు సూచిస్తు న్నారు.తిరుమల–తిరుపతి మధ్య ప్రతిరోజూ 400వరకు ఆర్టీసి బస్సులు, మరో 60వరకు విద్యుత్‌తో నడిచే బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఇప్పటికే తిరు మల, తిరుపతి,అలిపిరి డిపో ఆర్టీసి బస్సుల్లో దాదాపు స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు చేశారు. రోజువారీగా బుట్టల్లో చెత్తను తిరుపతిలో డంపింగ్ యార్డు వద్ద సేకరించుకునేలా చూస్తున్నారు. మొత్తంమీద ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త,ప్లాస్టిక్ సంచుల సేకరణ మొదలవడంతో ఘాట్‌రోడ్లపై, తిరుమలకొండపై ఈ చెత్త క్రిందపడకుండా చూసే అవకాశం కలిగింది.



## కన్నులపండువగా గురుపౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి తిరుమలలో సోమవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుద్మంతుని వాహనంగా చేసుకుని సాయం సంధ్యవేళ గురుపౌర్ణమిన ఊరేగారు. శ్రీవేంకటేశ్వరస్వామి మహామహిమాన్వితమైన దేవుడు. సోమవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం సాగింది. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తానుదాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు. గరుడ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖచే ఉత్సవాలకు సమన్వయం చేయటానికి రాష్ట్రంలోని ఒక ఆలయం ప్రాధాన్యత మరో ఆలయానికి తెలిసే విధంగా ఉత్సవాల సందర్భంగా సారె' అందించే సత్ససంప్రదాయాన్ని ప్రవేశ పెట్టింది. ఈ నేపథ్యంలో విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శాకాంబరి ఉత్సవాలకు' రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల నుంచి సారె అందించేందుకు ఆదేశించింది. ఈనేపథ్యంలో సోమవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సంప్రదాయ బద్దంగా సారెను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు, డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,వేద పండితులు రామకృష్ణ, కృష్ణమూర్తి, రాకీ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రముఖులు నరసింహారాజు(నంద) భాస్కర్ ముదిరాజ్, సుబ్బారావులు సారె తీసుకెళ్ళగా వారికి ఆలయ మర్యాదలతో దుర్గమ్మ ఆలయ చైర్మెన్ కె.రాంబాబు,ఇఒ రమాప్రభ స్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాల సాక్షిగా సారెను' అమ్మవారికి అందించారు. ఇఒ భ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వాదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.



## ఈ యేడాది అధికమాసం!

### ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 17నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరంగవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. కరోనా వైరస్ పూర్తిగా నిర్వీర్యం అయిన తరువాత ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్‌మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారు చేస్తారు. భారతదేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగ రంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్సవాలు'కు దేశవిదేశాల నుండి లక్షలాది మంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు.

తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత.

# లింగమనేని గెస్ట్‌హౌస్‌పై వైఎస్సార్సీ విషప్రచారం



### నాడు వైఎస్‌కు సక్రమం అన్పిస్తే.. ఇపుడు జగన్‌కు అక్రమమా?

### కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ వక్రభాష్యం

### అమరావతిలో క్విడ్‌ప్రోకో ఎక్కడ జరిగిందో? సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులతో తమకు గిట్టనివారిపై విషప్రచారమే పరమావధిగా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు..సిఎం జగన్ అవినీతి నీలిమీడియా, కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ న్యాయవాదుల తీర్పులకు వక్రభాష్యాలు చెబుతోందని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ఏం క్విడ్ ప్రోకో జరిగిందో? ఎలా జరిగిందో? ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎక్కడుందో ఆ నీలి మీడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్‌రోడ్డుకోసం చంద్రబాబు క్విడ్‌ప్రోకోకి పాల్పడ్డారని చెప్పటం నిజంగా సిగ్గుమాలిన తనమే అని అన్నారు.. కరకట్ట పక్కనున్న లింగమనేని గెస్ట్‌హౌస్‌పై ఎసిబి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఒకలా ఉంటే, ఆ నీలి మీడియా వాటిని తనకునచ్చినట్టు మార్పుచేసుకని, తెదేపా అధినేతపై బురద జల్లడానికి పాకులాడుతోందని అన్నారు. న్యాయస్థానమిచ్చిన తీర్పు ఈ కథనాలు రాసే నీలిమీడియాకు అర్థం కాలేదా? అని అన్నారు.

ఎసిబి కోర్డు చాలా స్పష్టంగా ఈ ఆస్తిపై (లింగమనేని గెస్ట్‌హౌస్) తదుపరి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరపడం కానీ, ఎక్కడా తనఖా పెట్టడంగానీ, కోర్టు అనుమతి లేకుండా చేయవద్దు..' అని చెప్పిం దన్నారు. న్యాయం స్థానం అలా చెబితే ఈ నీలిమీడియా మాత్రం నేరాలు, ఘోరాలు జరిగిపోయినుట్ట అభూతకల్పనలు, అసత్యాలతో దుష్ప్రచారానికి తెరలేపిందన్నారు. ప్రజలను నమ్మించటానికి విషప్రచారం చేయటం, తాను అనుకున్నది జరిగాక తేలుకుట్టిన దొంగలా సైలెంట్‌గా అయిపోవటం జగన్‌రెడ్డి మొదట్నుంటీ అలవాలటే అన్నారు. నాడు తండ్రి వైఎస్ సక్రమ కట్టం అని నిర్ధారించిన నిర్మాణాన్ని ఇపుడు కొడుకు అక్రమ కట్టడం అనటం పైశాచికత్వం కాక మరేంటని అన్నారు. జగన్ చేసిన దుష్ప్రచారంలో ప్రధానంగా రాజధానిలో ఇన్‌సైడర్ జరిగిందనటం, ఆయన ప్రభుత్వం అతని నీలిమీడియా వైకాపా అధికారంలోకి రాకముందు చేసిన విషప్రచారాన్నే ఇపుడు చేస్తున్నారుగానీ, వాస్తవాలు ఏంటో నిగ్గుతేల్చలేదన్నారు.. అధికారరం చేపట్టి నాలుగేళ్ల అవు తున్నా. అదే ప్రచారమా? అని అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతూ రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఏం జరిగిందో అనే విషయంపై ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చి దోషులను శిక్షించలేకపోయారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.. అటాచ్ చేయటం అంటే అసలు జగన్ అవినీతి అక్రమాస్తుల్లో జరిగిన అటాచ్ గురించే మాట్లాడాల్సి ఉంటుందన్నారు. ఆయన నీలిమీడియా, ఛానల్ ఎపుడో అటాచ్ అయ్యాయని అన్నారు.

లింగమనేని గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేస్తే చంద్రబాబు వచ్చిన నష్టమేమీలేదని, 2015లో జీఒ నెం 3739 ద్వారా నాటి ప్రభుత్వం ఆ గెస్ట్‌హౌస్‌ను అప్పటి సిఎం అధికారిక నివాసంగా ప్రకటించిందన్నారు. దానిపై 10.3.2020న అక్రమ కట్టడం అని జగన్ నిగ్గుతేల్చారని, జగన్ అక్రమ కట్టడం అంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చింది దివంగత రాజశేఖ రరెడ్డి అని, 2005లో నాటి ఉడా విభాగం లింగమనేని గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చిందన్నారు. అంతేకాదు అక్కడి సమీపంలో ఆశ్రమాలు, ప్రకృతి వైద్యశిబిరాలు, మఠాలు, ఇస్కాన్ మందిరాలు ఉన్నాయని, చంద్రబాబు నివాసం ఉండే గెస్ట్‌హౌస్ అక్రమ కట్టడమైతే, దాంతోపాటు ఉన్నవన్నీ కూడ అక్రమకట్టడాలేగా అని చెబుతూ, మరి వాటికెందుకు జగన్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజల ఆస్తి అయిన ప్రజావేదికను కూల్చి వేసినపుడు జగన్‌రెడ్డి సైకోయిజం ప్రజలకు అర్థమైందన్నారు. జగన్ కక్ష సాధింపులు, వేధింపులు సహా ఆయన చేసే ప్రతిపనికి భవిష్యత్‌లో తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని బొండా హెచ్చరించారు.


**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ** (VMRDA)

పత్రికా ప్రకటన

Rc.No.11021/56/2023/L5 (E-2126047), తేది. 28-06-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీమతి ఉప్పు శాంత కుమారి & ఇతరులు, విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, గుణుపూరు గ్రామం నందలి సర్వే సంఖ్య 64/6A, 6B, 7A, 7B, 8A, 8B, 9A, 9B, 10A, 11A, 11B, 12A, 12B; 67/1, 3A, 3B, 4A, 5A, 5B, 5C, 5D ఎకరములు 9.12 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0087/LP/VMRDA/2020 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

వార్త


ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకు గాక, భావాలకు విలువనిస్తాయి.

- డి. టోక్వివిల్లి

# చుక్కల్లో కూరగాయల ధరలు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో అధ్యయనం చేయడం నైపుణ్యం, సంపూర్ణంగా అమలు చేయడం సామర్థ్యం అంటారు. కొన్ని సందర్భాల్లో పాలకులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులతోపాటు ఊహించని విధంగా పెరిగిన, పెరిగిపోతున్న కూరగాయల ధరలు సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా టమోటా ధరలు ఆకాశాన్నంటాయి. కిలో వంద రూపాయల నుండి రూ.160వరకు పెరిగిపోయాయి. వర్షాలు పడడం మరింత ఆలస్యం అయితే రెండువందల రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంత చొరవచూపి రైతుబజార్ల ద్వారా కిలో యాభైరూపాయలకు అందిస్తున్నది. ఒక్కరికి ఒకే కిలో అంటూరేషనింగ్ పెట్టారు. ఇంటిల్లిపాదీ కొన్ని చోట్ల క్యూలు కట్టి కిలోచొప్పున తీసుకుంటున్నారు. బహుశా టమోట చరిత్రలో ఇలాంటిపరిస్థితుల్లో గతంలో లేవనే చెప్పొచ్చు. మొన్నటివరకు కిలోపది, ఇరవై రూపాయల వరకే అన్న టమోట ఒక్కసారిగా ఎందుకు ఈ స్థాయికి పెరిగిపోయిందో చెప్పలేకపోతున్నారు. అంతకు ముందు కొనేవారు లేక కోసిన కూళ్లు కూడా రాక ఎన్నో క్వింటాళ్లు రోడ్లమీద పారబోసిన రైతులెందరో ఉన్నారు. పాలకులకు ముందస్తు వ్యూహంలేకపోవడం, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు సలహాలు ఇవ్వలేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. అదే సమయంలో కొందరు దళారులు ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ఉల్లిగడ్డ విషయంలో కూడా ఇదే జరిగింది. దేశవ్యాప్తంగా కూరగాయల సాగు రానురాను తగ్గిపోతున్నది. కూరగాయల రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే కూరగాయలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం పాలకుల కనీసకర్తవ్యం. రైతులకు ఆమేరకు చేయూతను అందించి ప్రోత్సహిస్తేనే అది సాధ్యమవుతుం ది. గత రెండుమూడు దశాబ్దాలుగా ఆ బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. భారత్‌లో దాదాపు డెబ్భైలక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సుమారుపది కోట్ల టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా.కానీ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కావలసిన ఉత్పత్తి జరగడంలేదు. ప్రస్తుత అవసరాల్లో అరవై శాతం మాత్రమే తీరుతుందని అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రెండు దశాబ్దాల్లో పెరగబోతున్న జనాభాకు కూరగాయల లోటు తీవ్రంగా ఉండబోతున్నది. వాస్తవంగా చూస్తే ప్రపంచంలో కూరగాయల ఉత్పత్తిలో చైనా తర్వాత రెండోస్థానం భారత్‌దే.కానీ మన ఉత్పాదకత ప్రపంచ సగటుతోకానీ చైనాతో గానీ పోల్చితే చాలా తక్కువనే చెప్పొచ్చు. కాలం చెల్లిన నాసిరకం విత్తనాలతో మనరైతులు సాగుచేస్తూ నష్టపోతుంటే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనవంగడాలతో చైనా లాంటిదేశాలు తమ ఉత్పాదకతను యేడాదియేడాదికి పెంచుకుంటూ ముందుకు వెళ్లుతున్నాయి. ఇక దేశంలో 175రకాల కూరగాయలు పండిస్తున్నా టమోట,క్యాబేజీ,కాలిఫ్లవర్, వంగ, ఉత్పత్తులే అధిక శాతం ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఫలితంగా బీదాబిక్కే కాదు సామాన్యులు, మధ్యతరగతి వారు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్నడబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కూలినాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతా. కూరగాయల సాగు పెంచడం ఒక్కటేదీనికి పరిష్కారమనేది అందరికి తెలిసిందే. సహజంగా కూరగాయల సాగు నగరాలకు, పట్టణాలకు సమీపంలోఉన్న గ్రామాల్లో చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. నగరాలపట్టణాల పరిసరప్రాంతాల భూముల్లో ఎనభైశాతంపైగా ప్లాట్లుగా మారిపోయాయి. దీనికితోడు గిట్టుబాటుకూడా కాకపోడంతో కూరగాయల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. పంట ఏకకాలంలో మార్కెట్‌లోకి వస్తే ధరలు కుప్పకూలుతున్నాయి. గిట్టుబాటుధరలు లభించక కూరగాయల రైతులు నష్టపోతున్నారు.కష్టమోనష్టమో అలవాటైనసాగు అని మరొకసారి ప్రయత్నం చేద్దామని ధైర్యం చేస్తున్న కొందరు కూరగా యల రైతులకు చేదు అనుభవాలే మిగులుతున్నాయి. రకరకాల కారణాలతో నష్టాల ఊబిలో ఇరుక్కుపోతున్నారు. దీనికితోడు దళారుల హస్తలాఘవంతో మరింతగా ఇక్కట్లపాలవుతున్నారు. రైతుబజార్లను రైతులే నేరుగా వినియోగదారులకు అమ్ముకునేవ్యవస్థను ఏర్పాటు చేసినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేదు. దళారులే రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించుకున్నారు. ఇది అధికారులకు కూడా తెలియందికాదు. అయినా ఏమీ చేయలేని నిస్సహాయకస్థితి. కొండెక్కిన కూరగాయల ధరలు ఇప్పట్లో దిగివచ్చే అవకాశాలు కన్పించడంలేదు. దళారుల చేతిలో దగాపడుతున్న రైతులు కూరగాయల సాగువిస్తీర్ణం తగ్గించుకోవడంతో రానున్న రోజుల్లోపరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. విత్తే స్థాయి నుంచి విక్రయించే వరకు కూరగాయల రైతులను ఆదుకుంటేతప్ప ఈపరిస్థితి అధిగమించలేమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డిగాల్

ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది.



కార్లైల్

# వ్యవసాయ సంఘాలను బలోపేతం చేయాలి

*ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్యబ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.*

బొల్లిముంత సాంబశివరావు

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా రైతాంగం పంట రుణాలు పొందటం తేలిగ్గా ఉంటుంది. ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంటరుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ, ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుము 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. నేడు ఈ సంఘాలు కుదించుకుపోతూ పంట రుణాలతోపాటు రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నాయి. భారత దేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. రైతుల బాధలను తగ్గించడానికి గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారి నుండి రక్షణ కల్పిస్తామంటూ బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలో రైఫీనెస్ తరహా సహకార ఉద్యమాన్ని అనుసరించింది. పూణె, అహ్మద్‌నగర్‌లోని రైతులు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో సహకార సంఘం అనే పదం ముందుకు వచ్చింది. 1903లో బెంగాల్ ప్రభుత్వ సహకారంతో మొదటి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1904 కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ యాక్ట్ ఆఫ్ ఇండియా 1904లో రూపొందించబడింది. 1912లో ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి మరో సహకార చట్టం రూపొందించారు.1918లోసహకారం రాష్ట్ర అంశంగా మార్చారు. 1938లో రుణమాఫీ, భూమి మెరుగుదల కోసం రుణాలు అందించడానికి భూమి తనఖా బ్యాంకులు ఏర్పడ్డాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 1939లో సీజనల్ అగ్రికల్చర్ కార్యకలాపాల కోసం సహకార సంఘాలను రీఫైనాన్సింగ్స్ చేయడం జరిగింది. రైతాంగ ఆందోళనలకు భయపడి వలస పాలకులు వ్యవసాయ సహకార చర్యలు తీసుకున్నా అవేవిరైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడలేకపోయాయి. అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగం ఎడల,వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎడల వలస పాలకుల విధానాలనే అనుసరిస్తున్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ రైతాంగానికి రుణాలు అందకుండా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుండి జిల్లా సహకార బ్యాంకులకు, దాని నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అవుతాయి. ప్రాంతీయ బ్యాంకులు ప్రాథమిక సహకార కమిటీల రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు చిన్న మొత్తాల రుణగ్రహితలకు రుణ సహకారం అందించాలి.ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరైనరీతిలో నెరవేర్చలేకపోతున్నాయి. ఇవి ఇచ్చే రుణమొత్తం తగ్గిపోతూ నామమాత్రంగా తయారైంది.1980



సంవత్సరం వరకు రైతాంగానికి రుణాలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాల, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకులు ప్రైవేటీకరణ విధానాల వలన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్యరుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్య ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండగా 63వేల సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు.ఉన్న సంఘాలనే మూతపడేలా చేస్తున్న కేంద్రప్రభుత్వం కొత్తగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడం, రైతాంగాన్ని మోసం చేయడమే. రాబోయే సాధారణ ఎన్నికల్లో రైతాంగం ఓట్లుపొందడం కోసం రైతాంగాన్ని మభ్యపెట్టేందుకే కొత్త సంఘాల ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లో 4061 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం పంట రుణాలకే పరిమితంగా ఉన్నాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి.ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయడం, వాటి అవినీతికి నిదర్శనం.రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45 శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016-17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్ 35, రాజస్థాన్ 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా వీరిలో సంస్థాగత రుణాలు పొందినవారు 16,21,19 శాతం ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూ యజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నరవరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వుబ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించడం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015-16లో సహకార బ్యాంకులద్వారా రైతులకు ఇచ్చినరుణాలు 17 శాతం ఉంటే 2018 నాటికి 12 శాతం తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలుతగ్గి,వాణిజ్యబ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76 శాతం రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువగా పొందుతున్నాయి. ఇంతకముందు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి. ●

# సంపన్నుల వలసల ప్రభావం ఎంత?



డాక్టర్ తిరుణహరి శేషు

పదిహేడువందల యాభైయేడు నుంచి 1947 వరకు అంటే దరిదాపు 200 సంవత్సరాలు బ్రిటిష్‌వారు భారతదేశాన్ని పరిపాలించిన రోజులలో భారతదేశం నుండి హోంఛార్జీల రూపంలో (బ్రిటిష్ సైన్యానికి అధికారులకు చెల్లించే జీతాలు, పెన్షన్లు అప్పులపై వడ్డీ) ఎంత సంపద తరలించ బడిందో తెలుసుకోవడానికి దాదాబాయి నౌరోజీ డ్రైన్ థియరీని (సంపద తరలింపు) ప్రతిపాదించారు అంటే బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశం నుండి బ్రిటిష్ హోం చార్జీల రూపంలో సంపద తరలించబడింది అనేది నాటి సత్యం. అయితే ప్రస్తుతం భారతదేశంలోని సంపన్నులు విలాసవంతమైన జీవనం మెరుగైన శాంతిభద్రతలు కాలుష్యానికి తావులేని చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం తక్కువపన్నులు కల ఆస్ట్రేలియా యూఏఈ, సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్ లాంటిదేశాలకు తరలివెళ్తున్నారనేది నేటి వాస్తవం. 2022లో 7500 మంది సంపన్నులు 2023లో దరిదాపు 6500 మంది సంపన్నులు భారత్ నుండి విదేశాలకు వెళ్లిపోయే అవకాశంఉందని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు సంపన్నుల కదలికల తీరుపై విశ్లేషించే హేన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023 వెల్లడి చేసింది. ఒక్క భారతదేశం నుండికాదు చైనా, యూకే, రష్యాలలాంటి దేశాల నుండి కూడా సంపన్నులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని హేన్లీ రిపోర్టు అభిప్రాయపడింది. ఒక మిలియన్ డాలర్లకంటే ఎక్కువ సంపద ఉన్నవారు అల్ట్రా రిచ్‌గా 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న వారిని సెంటీ మిలియన్లుగా ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్నవారిని బిలియనీర్లుగా పిలవబడుతున్నారు. భారతదేశంలో బిలియనీర్లసంఖ్య ఒకసంవత్సర కాలంలో 122 నుండి 166కు పెరిగింది అని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి చేసింది. అమెరికా, చైనాల తరువాత బిలియనీర్లు అత్యధికంగా ఉన్న మూడో దేశం భారత దేశమే. భారతదేశంలో ఒక మిలియన్ డాలర్ల నుంటి ఒక బిలియన్ డాలర్లకంటే ఎక్కువ



సంపద కలవారు దరిదాపు 345842గా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే చైనా, భారత్ లాంటి దేశాలలో ప్రతి సంవత్సరం సంపన్నుల సంఖ్య పెరగడమే కాదు ఈ రెండు దేశాల నుండి పెద్ద మొత్తంలో సంపన్నులు వలస వెళ్లుతున్నారు అనేది కూడా వాస్తవం. భారతదేశంలో 40 శాతంపైగా సంపద కేవలం ఒక్క శాతంసంపన్నుల చేతిలోనే కేంద్రీకృతమైందని ఆక్స్‌ఫామ్2002 నివేదిక తెలియచేస్తుంది. ఇలా సంపదను ఇక్కడ పోగేసుకున్న వారందరూ విదేశాలకు తరలి వెళ్లడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతుందా అనే చర్చకూడా జరుగుతుంది. వలస వెళుతున్న మెజార్టీ సంపన్నులు విలాసవంతమైన సౌకర్యవంతమైన జీవనం హోదా కోసం వెళుతున్నారు. వారి పెట్టుబడులను వ్యాపారాలు ఇక్కడే ఉండటం వలన ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రపంచీకరణ సాంకేతికీకరణ నేపథ్యంలో పెట్టుబడులు వ్యాపారాలు ఎవరు ఎక్కడ నుంచైనా నిర్వహించే వెసులుబాటు ఏర్పడింది. కాబట్టి సంపన్నుల వలసల వలన పెద్దగా ప్రభావం ఉండకపోచ్చు. కానీ సంపన్నులతోపాటు వారు పెట్టుబడులు కూడా తరలిపోతేనే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఏర్పడుతుంది. భారత్ నుండి మిలియనీర్లు వెళ్లిపోతున్నా పెద్దగా నష్టం ఉండదు. దేశంలో అంతకంటే ఎక్కువ మిలియనీర్లు తయారవుతారని న్యూ వరల్డ్ వెల్త్ పరిశోధక సంస్థ చీఫ్ ఆండ్రూ అమోయిల్స్ అభిప్రాయపడినారు. ఆరోగ్యకరమైన జీవనం పన్నుల సరళత్వం వారి సంపదకి రక్షణ,ఆర్థిక స్వేచ్ఛ లాంటి అంశాలు సంపన్నులు వలస వెళ్లడానికి కారణమవుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో భారతదేశం పెట్టుబడుల ఆకర్షణపైనే కాకుండా సంపన్నులను కూడా ఆకర్షించగలగాలి. విదేశాలకు వెళ్లే సంపన్నుల సంఖ్యను తగ్గించగలగాలి. బ్రిటిష్ కాలంలో భారతదేశం నుండి సంపద తరలిపోతే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అవకాశాలు లేక మేధో సంపత్తి తరలిపోయింది. ఇప్పుడు సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత సంపన్నులు తరలిపోతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే వలసల రూపం మారింది కానీ వలసలు మాత్రం ఆగలేదు. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లు భారతదేశంలో సంపన్నులు పెరగడమేకాదు అసమానతలుకూడా పెరుగుతున్నాయి. కాబట్టి అసమానతలు తగ్గకుండాప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా మెజార్టీ ప్రజలకు ఉపయోగం ఉండదు. ●

# ప్రజావాక్కు



## నిత్యావసరాల ధరలు పైపైకి

**రుతుపవనాలు** ఆలస్యం కావడంతో వర్షాలు లేక కూరగాయలు,నిత్యావసరాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు దూసుకుపోతున్నాయి. టమోట సెంచరీ దాటిపోగా ఇతర కూరగాయలు ధరలు సైతం దాదాపుగా అర్థసెంచరీ దాటాయి. క్యాబేజీ, బీరకాయ, పచ్చి మిర్చి, బెండ,దొండవంటి కూరగాయలు సైతం కిలో అరవై రూపాయల నుండి ఎనభై రూపాయల వరకు పలుకుతున్నా యి. ఇతర నిత్యావసరాలైన ఎండుమిరపకాయలు, పల్లీలు, పప్పులు సైతం అందనంత ఎక్కువ ధరలో సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. నిత్యావసరాల ధరల అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## ప్రశ్నించడం మన బాధ్యత

**అవినీతి**,అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్నచూపుచూస్తారు.వాళ్లమంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోటప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

**రాష్ట్రంలో** పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17 నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.

-ఎన్.కృష్ణ, కృష్ణాజిల్లా

## మందగిస్తున్న మౌలిక రంగాలు

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3 శాతం నుండి 4.3శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీకరిగిపోయాయి.ఈ నెల23తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 2,901 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి.అక్టోబర్ 2021లోఫారెక్స్ రిజర్వుల రికార్డుస్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

-డాక్టర్ కోలాహాలం రామ్ కిశోర్, వరంగల్

## మానసిక రుగ్మతలు నివారించాలి

**ఇటీవలకాలంలో** ప్రజలలో మానసిక రుగ్మతలు ఎక్కువైనాయి. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలలో పాపభీతి దైవభక్తి లేకుండాపోయింది. పురాణకాలంలో శ్రీరామచంద్రుడు, సత్యంకోసం14ఏళ్ల అరణ్య వాసం చేశాడు. పంచపాండవులు అస్త్రశస్త్రాలు చేతిలో ఉండికూడా సత్యంకోసం 12ఏళ్ల అరణ్యవాసం. ఒకయేడు అజ్ఞాతవాసం చేశారు. సాక్షాత్తు భగవంతుడు శ్రీకృష్ణుడు అండదండలు ఉండి కూడా పాండవులు కష్టాలు పడ్డారు. మనమెంత ప్రతి మనిషికి కష్టాలు సుఖాలు కామనే. కావునా ప్రతి భారతీయుడు పురాణగ్రంథాలు చదివి వాటి సారాన్ని గ్రహించాలి.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

**బ్యాంకు** ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇటువంటివి ప్రభుత్వరంగ బ్యాంకులలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రూ. 36,012 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐ తెలిపింది. ఇటువంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తి వివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోకపోవడమే.

-కె.నరేంద్రకుమార్, కర్నూలు

# యుగ పురుషుడు వివేకానందుడు



రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మిక చింతనను, విదేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి ఆయన. అమెరికాలోని చికాగోలో, ఇంగ్లాండులో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలను భారతసమాజం గర్వంగా గొప్పగా నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుంది. పాశ్చాత్య దేశాల్లో అడుగు పెట్టిన తొలి హిందూ సన్యాసి కూడా వివేకానందుడే కావడం విశేషం. ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. 'లేవండి, మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానందుని వ్యక్తిత్వాన్ని ఆయన జయంతి, వర్ధంతుల సందర్భంగా భారతీయులు యేటా స్మరించుకుంటున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుతోంది. స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12 తేదీన మకర సంక్రాంతి రోజున ఒక బెంగాలీ కుటుంబంలో కోల్‌కత్తాలో జన్మించారు. జులై 4, 1902న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య, తత్వశాస్త్ర గ్రంథాలు, నవలలు, చరిత్రలు, అన్ని మతాల గ్రంథాలు, ఇలా ఎన్నో చదివేవారు. జీవించింది కేవలం 39 సంవత్సరాలే కానీ శతాబ్దాల పాటు చెరిగిపోని ముద్రవేశారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల మధ్య ఒక వారధి నిర్మించారు. మన దేశానికి ప్రపంచ దేశాల్లో గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి. ఆయన జీవితం మొత్తం మీద తనకుంటూ చేసుకున్నది, దాచుకున్నది ఏది లేదు. ఆయన విదేశాలలో ఎలాంటి ముద్ర వేశారంటే ఇప్పటికి అమెరికాలో ఒక వీధికి 'స్వామి వివేకానంద స్ట్రీట్' అని పేరు పెట్టుకున్నారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, లోకమాన్యతిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి ఎంతో మంది స్వాతంత్ర్యయోధులకు వివేకానందుడే ఆదర్శం. 'మీరు ఇండియా గురించి తెలుసు కోవాలనుకుంటే స్వామి వివేకానంద గురించి చదవండి' అన్నారు విశ్వకవి ఠాగూర్. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి తద్వారా భారతీయ యువతకు దిశా నిర్దేశం చేశారు. భారత దేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు.అందుకే 'డబ్బు లేనివాడు కాదు, జీవితంలో ఒక ఆశయం అంటూ లేనివాడు అసలైన పేదవాడు' అనే వారు వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బతకమని' దేనికి భయపడవద్దని చెపుతుండే వారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంత మంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మనదేశంలో యువత మనసులో స్ఫూర్తినింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయనపుట్టిన రోజు జనవరి 12ను 'నేషనల్ యూత్ డే'గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో, పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. వ్యక్తి విజయవంతమైన జీవితం గడపడానికి కొన్ని సూత్రాలను వివేకానందుడు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనలతో వ్యక్తిలో నిస్వార్థమైన వైఖరులు ఏర్పడతాయని వివరించారు. సుఖదుఃఖాలు నాణేనికి రెండు పార్శ్వాలు లాంటివి. కాబట్టి సానుకూల దృక్పథంతో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు ఏడుస్తూ కూర్చుంటే సమయం వృధా అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. విశ్వంలో ప్రతి అంశం తార్కిక ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి తార్కిక ఆలోచనలతో ప్రపంచాన్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. ఎవరి సామర్థ్యంపై వారికినమ్మకం ఉండాలి. ఇతరులపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలి. 'మందలో ఉండకు, వందలో ఉండటానికి ప్రయత్నించు' ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు. అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది.ఇలా యువతకు వివేకానందుడు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. జీవితం నిరాశనిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయభ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు, సూక్తులను చదవాలి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు యుగపురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ●



నేడు స్వామి వివేకానంద వర్ధంతి

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

4-07Pg5:Layout 1 7/4/23 12:25 AM Page 1



# అజిత్‌వర్గంఎన్సీపి అధ్యక్షుడుగా ఎంపి సునీల్ తత్కారే

**ముంబయి,జులై 3:** మహారాష్ట్రలోఎన్సీపీ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఎవరికి వారే తమతమ నియామకాలు చేసుకుంటున్నారు. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌కు ఇద్దరు ఎంపిలు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్లకు లేఖరాయాలంటూ పవార్ కుమార్తె పార్టీ వర్కింగ్ అధ్యక్షురాలు సుప్రియాసూలే లేఖరాస్తే ఇపుడు అజిత్‌పవార్ వర్గం తమ వర్గం ఎన్సీపికి రాష్ట్ర అధ్యక్షుడుగా లోక్‌సభ ఎంపి సునీల్ తత్కారేని నియమించింది. తాముసైతం



ఎన్సీపీ నేతలమేనని, శరద్‌పవార్ ఎన్సీపీకి జాతీయ అధ్యక్షుడని ప్రకటించారు. మెజార్టీఎన్సీపి ఎమ్మెల్యేలు తమ వెంటే ఉన్నారని, మాపై అనర్హతవేటు వేసే అధికారాలు వారికి లేవని, పార్టీ గుర్తు, పేరు కూడా తమతోనే ఉన్నాయని అజిత్‌పవార్ వెల్లడించారు. సునీల్ తత్కారే ప్రస్తుతం రాయ్‌గఢ్ నియోజకవర్గంనుంచి ఎంపిగా కొనసాగుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే కేబినెట్‌లో ఆయన కుమార్తె అదితి తత్కారే మంత్రిగాప్రమాణంచేసారు. అంతకుముందు ఎన్సీపికి జాతీయ కార్యదర్శిగాకూడా పనిచేసారు. పార్టీ అధ్యక్షుడిగాప్రకటించిన వెంటనే శరద్‌పవార్ సునీల్‌ను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియాసూలే సిఫారసుచేసారు. సునీల్ తత్కారే భూ ఆగ్రమణ కేసులు, ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు ఉన్న కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. అయినా కానీ2016లో ఎసిబి ఆయనపై కేసులునమోదు చేసింది. మహారాష్ట్ర నీటిపారుదల కుంభకోణంలో జరిగిన కోట్లాదిరూపాయల అవినీతిలో సునీల్‌ప్రమేయం ఉందని ఆయనపై కేసులునమోదయ్యాయి. 2010 నుంచి 2014 మధ్యకాలంలో ఆయనపై ఈకేసు విచారణజరుగుతోంది. రాయ్‌గడ్‌లోని కోండనే ఇరిగేషన్‌ప్రాజెక్టులో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని, నిబంధనలు ఉల్లంఘించారన్నది ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. 2015లో ఆనాటి సీఎం దేవేంద్రఫడ్నవిస్ ప్రభుత్వమే ఆయనపై విచారణకు ఆదేశించడం విశేషం. రాష్ట్ర అధ్యక్షుడుగా తాను, తన కుమార్తె ఏక్‌నాథ్‌షిండేప్రభుత్వంలో మంత్రిగానుప్రమాణస్వీకారంచేసారు. అయితే అజిత్‌పవార్‌మాత్రం తనకు ఎన్సీపిలోని 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని, ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా తమకే మద్దతిస్తున్నందున అసలైన ఎన్సీపీ మాదేనని వాదిస్తున్నారు. సోమవారం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సునీల్ తత్కారే, ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అజిత్‌పవార్ ఏకగ్రీవంగా ఎన్సీపీ శాసనసభా పక్షనేతగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు ఆ నిర్ణయాన్ని కూడా తెలిపారు. ఇదిలా ఉంటే ఎన్సీపీని పూర్తిగా విస్మరించినట్లేనా.

శరద్‌పవార్‌తో తెగతెంపులు చేసుకున్నారా అన్న ప్రశ్నపై అజిత్‌మాట్లాడుతూ ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్ కొనసాగుతు న్నారన్నది మరిచిపోయారా అని ఎదురు ప్రశ్నవేసారు. ఇదే విషయమై ప్రఫుల్‌పటేల్‌నుకూడా ప్రశ్నించిన మీడియా ప్రతినిధులవంక సీరియస్‌గా చూస్తూ కారు అద్దాన్ని పైకి లేపుకుని వెళ్లిపోయారు.



# ఇద్దరు ఎంపిలు, ముగ్గురు నేతలపై బహిష్కరణ వేటు

## ఎంపిలపై లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయాలని పవార్‌పై ఒత్తిడి

**ముంబయి,జులై 3:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అజిత్‌పవార్ ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్లిన ముగ్గురు నేతలను పార్టీ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా పార్టీ ఇద్దరునేతలు అజిత్‌పవార్,ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. అలాగే పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియా సూలే ఎంపి ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారేలపై అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. రహస్య పార్టీ ఫిరాయింపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమెకోరారు. ఈచర్యలతో ఎన్సీపీ చీఫ్ తిరుగుబాటు నేతలపై సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉంబయి డివిజన్ ఎన్సీపీచీఫ్ నరేంద్ర రాథోడ్, అకోలా నగర జిల్లా ఛీఫ్ విజయ్ దేశ్‌ముఖ్, రాష్ట్రమంత్రి శివాజీరావ్ గర్జేలను బహిష్కరిస్తున్నారు. వీరుముగ్గురూ అజిత్‌పవార్‌ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుఅయ్యారు. అలాగే ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ ఇద్దరు ఎంపిలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని, పార్టీ నిబంధనలు కాదని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సుప్రియా సూలే తెలిపారు. అలాగే తొమ్మిది మంది ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణస్వీకారం సందర్భంగా వారిని సస్పెండ్ చేయాలని ఫిరాయింపులకు పాల్పడుతున్నవారిని తెలిపారు. అలాగే ఎన్సీపీ క్రమశిక్షణ కమిటీ కూడా ఇద్దరుఎంపిలు, తొమ్మిదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇదే పరిస్థితిని కొనసాగిస్తే పార్టీలో ఇదే విధానం ప్రారంభం అవుతుందని, పార్టీ శ్రేయస్సుకు భంగకరమని క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు అజిత్‌పవార్ విపక్ష కూటమికి నేతృత్వం వహిస్తారన్న ఊహాగానాలు వెలువడుతున్న తరుణంలో తన అన్నకొడుకు ఒక్కసారిగా తిరుగుబాటును ప్రకటించి విస్తుపోయేలా చేసారు. ఈ తిరుగుబాటును శరద్‌పవార్ దోపిడీతత్వమని పేర్కొన్నారు. శివసేనతో వెళ్లాలనేది బిజెపితో వెళితే తప్పేముందనిఅజిత్‌పవార్ తన తిరుగుబాటును సమర్థించుకుంటున్నారు. ఎన్సీపిలో విభజన ఉండదని, పార్టీ 1999లో స్థాపించిన తర్వాత తాను కాంగ్రెస్ పార్టీనుంచి ఎన్సీపీలోకి వచ్చినట్లు అజిత్ వెల్లడించడం గమనార్హం.

# అనర్హతవేటు పిటిషన్ అందింది, పరిశీలిస్తున్నాం

## మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్

**ముంబయి,జులై 3:** మహారాష్ట్ర అసెంబ్లీస్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ఎన్సీపీ నేతలుచేసిన అనర్హత పిటిషన్‌పై విచారణచేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అజిత్ పవార్‌తోపాటు ఇతర ఎనిమిది మంది పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శరద్‌పవార్ మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్‌కు లేఖలురాసారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో వీరంతా మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు జయంత్‌పాటిల్ మాట్లాడుతూ తమ పార్టీ ఇప్పటికే అజిత్‌పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలుచేసిందన్నారు. ఎన్నికల సంఘానికి ఈమెయిల్‌కూడా పంపించామని, అలాగే మహారాష్ట్ర స్పీకర్‌కు పిటిషన్ దాఖలుచేసామని ప్రకటించారు. సోమవారం ఈ విషయమై స్పీకర్ నర్వేకర్ మాట్లాడుతూ తనకు జయంత్‌పాటిల్ దాఖలుచేసిన పిటిషన్ అందినదని ఎన్సీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని కోరారని, సమగ్ర పరిశీలన తర్వాతనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పిటిషన్‌లో పొందుపరిచిన ఒక్కొక్క అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలకు సిఫారసుచేస్తామన్నారు. అయితే ఎంతమంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు అజిత్‌పవార్‌కు మద్దతిస్తున్నారన్న సమాచారం కూడా తనవద్ద లేదని ఆయన అన్నారు. ఎన్సీపీ శాసనసభలో తమ పార్టీనేతగా జితేంద్ర అవధ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ముంబ్రా కాల్వా ఎమ్మెల్యే అయిన అవధ్ ఎన్సీపీ రాష్ట్ర యూనిట్ జయంత్‌పాటిల్‌తనను పార్టీ చీఫ్ విప్‌గాను, పార్టీ శాసనసభా పక్ష నేతగా నియమించారని తెలిపారు.



# మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు

## సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



**ముంబై, జులై 3:** మహారాష్ట్రలో ఒక్కరోజులోనే పరిణామాలు వేగంగా మారిపోయాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి-శివసేన ప్రభుత్వంలో చేరడం రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తిప్పింది. ఏకంగా అజిత్ డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేయడమే కాకుండా తన వర్గం ఎమ్మెల్యేల్లో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. తాజాగా అజిత్ పవార్ ఎన్డీయే ప్రభుత్వంలో చేరడంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. త్వరలోనే మహారాష్ట్ర సిఎం మారనున్నారని వ్యాఖ్యానించారు. ఏక్‌నాథ్ షిండేకు పదవి గండం మొదలైందని, అజిత్ పవార్ త్వరలోనే మహారాష్ట్ర సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని చెప్పారు. దీంతో షిండే తన పదవిని కోల్పోయే ప్రక్రియ మొదలైందని, ఆయన 16 మంది శివసేన రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని అన్నారు. ఈ పరిణామాన్ని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌గా చూడరాదని, రెండు ఇంజిన్లలో ఒకటి ఫెయిలవుతోందంటూ పేర్కొన్నారు. సంజయ్ రౌత్ మాట్లాడుతూ మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు. ఈ విషయాన్ని నేను ఈ రోజు కెమెరా ముందు చెబుతున్నాను. ఏక్‌నాథ్ షిండేను సిఎంగా తొలగిస్తారు. 16 మంది రెబల్ ఎమ్మెల్యేలు కూడా అనర్హత వేటుకు గురవుతారు. పవార్‌కు పట్టాభిషేకం చేస్తారు. శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లను బిజెపి విచ్ఛిన్నం చేస్తోంది. అయితే దీని వల్ల బిజెపికి ఎటువంటి ప్రయోజనం లేదు. 2024 ఎన్నికల్లో మేమంతా కలిసే పోరాడుతాం.

ఎన్సీపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని మోడీయే చెప్పారు. ఇప్పుడు అదే నేతలను రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం షాకింగ్‌గా ఉంది అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎన్సీపిలో చీలిక ఏర్పడిన విషయం విదితమే. అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి అనూహ్యంగా షిండే-బిజెపి ప్రభుత్వంలో చేరడంతో ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది. అజిత్ పవార్‌తో ఉప ముఖ్యమంత్రిగా, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ వాల్సె పాటిల్, హాజన్ ముష్రీఫ్, ధనుంజయ్ ముండే, ఆదితీ తత్కారే, ధర్మారావు, అనిల్ పాటిల్, సంజయ్ బాంసోడేతో మంత్రులుగా రాష్ట్ర గవర్నర్ రమేశ్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో స్పీకర్‌తోపాటు డిప్యూటీ స్పీకర్ నరహరి, ఎన్సీపి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అజిత్ మాట్లాడుడూ, తమ పార్టీలో ఎలాంటి చీలిక లేదని, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎన్సీపీ పేరుతో, ఎన్సీపీ గుర్తుపైనే పోటీ చేస్తామని అన్నారు. అయితే పార్టీని ధిక్కరించి, ప్రభుత్వంలో చేరినవారిపై చర్యలు తీసుకోవడం ఖాయమని ఎన్సీపి అధ్యక్షుడు శరద్ పవార్ తేల్చిచెప్పారు. త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



# 76శాతం డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు రూ.2000నోట్లు

**ముంబయి,జులై 3:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో 76శాతం బ్యాంకులకు తిరిగివచ్చాయని, ఎక్కువశాతం డిపాజిట్లరూపంలోనే వచ్చినట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. గత మేనెల 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబరు 30వ తేదీవరకూ గడువునిచ్చి డిపాజిట్లు చేసుకోవాలని, లేదా చిన్న నోట్లకు మార్చుకోవాలని మార్గదర్శకాలు జారీచేసింది. బ్యాంకుల నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు ఇప్పటి వరకూ 2.72 లక్షలకోట్లు వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. జూన్ 30వ తేదీవరకూ భారీ మొత్తంనోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు అయ్యాయని వెల్లడించింది. ఒక్క జూన్ 30వ తేదీ ఒకనకరోజే 0.84 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్నిబట్టిచూస్తే మే 19వతేదీనుంచి ఇప్పటివరకూ 76శాతం నోట్లు డిపాజిట్ అయినట్లు తెలుస్తోందన్నారు. ఈమొత్తంలో 87శాతం డిపాజిట్లు రూపంలోను, మిగిలిన 13శాతం ఇతర చిన్ననోట్లకు మార్చుకున్నట్లు తేలింది.

# వారంతా నేరచరితులే.. బెదిరించి అటువైపు తిప్పుకున్నారు: శరద్ పవార్

**ముంబై, జులై 3:** ఎన్సీపీ నేత అజిత్ పవార్ షిండే ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ పార్టీ అధినేత శరద్ పవార్ స్పందిస్తూ, మహారాష్ట్రలో జరిగిన రాజకీయ క్రీడా వెనుక అసలు సూత్రధారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మా



వాళ్లంతా అవినీతిపరులే..వారిపై ఉన్న నేరాలను మాఫీ చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. అధికారం కోసం అర్రులు చాచి అజిత్ పవార్ చాలా పెద్ద తప్పు చేశారని, ఈ రహస్య ఒప్పందం మొత్తం ప్రధాని కన్నుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్. అజిత్ పవార్, ఛగన్ భుజబల్, హసన్ ముష్రిఫ్‌లతో పాటు మిగిలిన వారిపైన కూడా నేరారోపణలుండడంతో ప్రధాని వారిని బెదిరించి తమ వైపుకు తిప్పుకున్నారని వ్యాఖ్యానించారు. మా పార్టీ నుంచి ఫిరాయింపుకు పాల్పడిన వారందరూ ఆర్థిక నేరాలకు పాల్పడినవారే. కాంగ్రెస్ ఎన్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న అజిత్ పవార్ అప్పట్లో భారీఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో భాగస్వామి కాక ఒకరోజు ముందు అవినీతి నిరోధక శాఖ ఆయనపై కేసులు ఎత్తివేసిందని శరద్ పవార్ తెలిపారు. ఆయనలాగే ఇరిగేషన్ స్కాములో అదితి తాత్కారే తండ్రి సునీల్ తాత్కారే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పీడబ్ల్యుడి మంత్రిగా ఉన్నప్పుడు ఛగన్ భుజబల్ కూడా భారీస్థాయిలో మనీలాండరింగ్ చేసి 100కోట్లకుపైగా అవినీతికి పాల్పడ్డారు. ఇక హసన్ ముష్రి విషయానికి వస్తే తన సొంత కంపెనీ కోసం నిధులు మళ్లించిన కేసులో ముందస్తు బెయిల్ తీసుకుని అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. ఆ కేసు ఇంకా విచారణలో ఉంది. మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు ఇక్బాల్ మీమన్ అలియాస్ మిర్చితో సన్నిహిత సంబంధాల నేపథ్యంలో ఈడీ కేసును ఎదుర్కొంటున్న విషయం విదితమే. వీళ్లంతా నేరస్తులు కాబట్టే ప్రధాని పని సులువైందని ఆరోపించారు ఎన్సీపీ అధినేత. మా పార్టీని విడిచి వెళ్లిన వారిని వదలబోమని పార్టీ విధానాలను అనుసరించి వారిపై రాజ్యాంగబద్ధమైన చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.

# త్వరలో పెళ్లికాని వారికి పింఛను హార్యానా వినూత్న స్కీమ్!



**ఛండీగఢ్, జులై 3:** హార్యానా ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పెళ్లికాని 45-60 యేళ్ల వారికి పింఛను ఇచ్చేలా కొత్త పథకం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్వయంగా వెల్లడించారు. నెల రోజుల్లోగా ఈ పథకంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కర్నాల్‌లో జరిగిన సంవద్ కార్యక్రమంలో సిఎం ఖట్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ 60యేళ్ల పెళ్లి కాని వ్యక్తి మాట్లాడుతూ, పింఛను దరఖాస్తు విషయంలో తాను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. దీనికి సిఎం బదులిస్తూ 45యేళ్ల పైబడిని వివాహం కాని మహిళలు, పురుషులకు నెలవారీ పింఛను ఇచ్చేలా కొత్త పథకం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టాం. నెలరోజుల్లో ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఇక వృద్ధాప్య పింఛనును కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3వేలకు పెంచనున్నట్లు సిఎం తెలిపారు. ఈ పథకం అర్హత, ఇతర వివరాలను సిఎం వెల్లడించలేదు. ఎంత పింఛను ఇస్తారన్నది కూడా స్పష్టం చేయలేదు.

# ప్రతి పార్టీ లెక్క చెప్పాల్సిందే ఎన్నికల సంఘం

## కొత్త ఆన్‌లైన్ పోర్టల్

**న్యూఢిల్లీ, జులై3:** కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను సోమవారం ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇకపై ఈ పోర్టల్‌లోనే రాకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఖర్చులు, పార్టీకి వచ్చిన విరాళాలు తదితర వివరాలను ఈ పోర్టల్ ద్వారా అందించవచ్చు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఈ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్రమ నిధులను అరికట్టడం, రాజకీయ పార్టీల నిధులు, ఖర్చుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యం పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు చెప్పింది. తమ ఆర్థిక నివేదికను ఆన్‌లైన్‌లో ఇవ్వకూడదని భావిస్తే అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఆన్‌లైన్‌లో సమర్పించకపోతే నిర్దేశించిన ఫార్మాట్‌లో సిడిలు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ కాపీ ఫార్మాట్‌లో నివేదికను అందచేయాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో ఆర్థిన నివేదికలను దాఖలు చేయనందుకు పార్టీ పంపిన సమర్థన లేఖతో పాటు అలాంటి అన్ని నివేదికలను ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుందని ఇసి పేర్కొంది.



# రష్యాలో 7 లక్షల మంది ఉక్రెయిన్ చిన్నారులు!

**మాస్కో, జులై3:** ఏడాదిన్నర కాలంగా భీకర దాడులకు పాల్పడుతోన్న రష్యా తమ చిన్నారులను అక్రమంగా తరలిస్తోందని ఉక్రెయిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లో యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి వేల మంది చిన్నారులను రష్యా బలవంతంగా తీసుకెళ్లిపోతోందని అటు అమెరికా కూడా ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 7 లక్షల మంది చిన్నారులను రష్యా తమ ప్రాంతంలోకి తీసుకువెళ్లినట్లు తేలింది. ఈ విషయాన్ని రష్యా పార్లమెంటు సభ్యుడు ఒకరు వెల్లడించారు. ఇటీవలి కాలంలో 7 లక్షల మంది చిన్నారులు మా వద్ద శరణార్థులుగా ఉన్నట్లు గుర్తించాం. వీరంతా ఉక్రెయిన్‌లో బాంబుదాడుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారే అని రష్యా పార్లమెంటు ఎగువసభకు చెందిన గ్రిగోరి కరాసిన్ వెల్లడించారు. ఫెడరేషన్ కౌన్సిల్‌లో అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి చీఫ్‌గా ఉన్న ఆయన ఈ వివరాలు తెలియజేశారు. అయితే యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో తల్లిదండ్రులకు దూరమైన వారితో పాటు అనాథలుగా మారుతోన్న చిన్నారులను రక్షిం చేందుకు తాము ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రష్యా వెల్లడిం చిందని అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు పేర్కొన్నాయి. సైనికచర్య పేరుతో 2022 ఫిబ్ర వరిలో ఉక్రెయిన్‌పై రష్యా మొదలు పెట్టిన దండయాత్ర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా వేల మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇదే సమయంలో అనేక మందిని రష్యా బలంతంగా తమదేశం తీసుకెళ్లిందనే ఆరోపణలు వచ్చాయి. కేవలం జులై 2022 లోనే 2.6 లక్షల మంది చిన్నా రులను తీసుకెళ్లినట్లు అమెరికా అంచానా వేసింది.

# బోగస్ ఇన్వాయిస్‌లతో రూ.176 కోట్ల ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్

## చెన్నైలోనే మాస్టర్‌మైండ్‌ను అరెస్టుచేసిన జిఎస్టీ ఇంటెలిజెన్స్

**చెన్నై,జులై 3:** బోగస్ ఇన్వాయిస్‌లతో ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌లు పొందేందుకు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన 34 ఏళ్ల యువకుడిని అధికారులు అరెస్టుచేసారు. కేసు దర్యాప్తులో 176 కోట్ల మేర బోగస్ ఇన్‌పుట్‌క్రెడిట్ పొందినట్లు తెలుస్తోంది. జిఎస్టీ ఇంటెలిజెన్స్ యూనిట్ చెన్నై విభాగం నిర్వహించిన దర్యాప్తులో ఆసక్తికరమైన వివరాలు వెల్లడి అయ్యాయి. నిరుపేదలకు చెందిన ఆధార్ పాన్‌కార్డు వివరాలను పొందారు. వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికి వారిపేరుమీద డొల్లకంపెనీలను ఏర్పాటుచేసారు. ఈ మాస్టర్‌మైండ్ ఆధ్వర్యంలోనే ఈబోగస్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. మొత్తం 175.88 కోట్ల విలువైన ఇన్వాయిస్‌లు దాఖలుచేసారు. పన్నువిలువలు 973.64 కోట్లరూపాయలకుగాను 175.88 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను చూపించారు. ఈ వ్యక్తితోపాటు మరొకరిని కూడా గతనెల 22వ తేదీ అరెస్టుచేసారు. ఇంటరాగేషన్‌లో మాస్టర్‌మైండ్ వివరాలను పూర్తిగా రాబట్టిన అధికారులు దేశం వీడి వెళుతున్నట్లు సమాచారం అందడంతో బెంగళూరు ఎయిర్‌పోర్టులో తిష్టవేసి మరీ పట్టుకున్నారు. విదేశీ సిమ్‌కార్డులు, మారుమూల ఎవ్వరికీ చిక్కని సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ఆసరాచేసుకుని ప్రత్యేకమైన మొబైల్‌ఫోన్ల సాయంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు తేలింది. అయితే ఐపి అడ్రస్‌ట్రాకింగ్ వ్యవస్థద్వారా వాట్సాప్ చాట్స్, ఇతరత్రా ఏకకాలంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీల ద్వారా ఈ వ్యవహారం మొత్తం వెలికి తీయగలిగింది.

# హింసతో అట్టుడికి పోతున్న ఫ్రాన్స్

## తాజాగా వోక్స్‌వ్యాగన్ కార్లను ఎత్తుకెళ్లిన దుండగులు

**పారిస్, జులై 3:** ఫ్రాన్స్‌దేశంలో నాహెల్ అనే 17 ఏళ్ల యువకుడిని పోలీసులు కాల్చి చంపడంతో ఫ్రాన్స్‌లో గతంలో ఎన్నడూలేనంతగా అల్లర్లు చెలరేగాయి. వారం రోజులవుతున్నా ఇప్పటికీ అల్లర్లు సద్దుమణగలేదు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వ ఆస్తులను తగలబెడుతూ దుకాణాలను లూటీ చేస్తున్నారు. తాజాగా కొన్ని అల్లర ఇమూకలు ఒక కార్‌షోరూంను కొల్లగొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన జరిగిన రోజునుంచి నేటివరకూ కూడా ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ఎక్కడ బడితే అక్కడప్రభుత్వ




ప్రైవేటు ఆస్తులను ధ్వంసంచేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకూ రెండువేలమందికిపైగా అరెస్టులుచేసింది. ఏకంగా 45 వేలమంది పోలీసులను రంగంలోకి దించి కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. ఆందోళనకారులు పారిస్‌నగరంలో ఎక్కడికక్కడ దుకాణాల్లోకి చొరబడి చేతికి దొరికిన వస్తువులను తీసుకుని ఉడాయిస్తున్నారు. తాజాగా కొంతమంది నిరసనకారులు అక్కడి వోక్స్‌వ్యాగన్ కార్‌షోరూంను కొల్లగొట్టారు. ఖరీదైన కార్లన్నింటినీ దొంగిలించారు. ఎంతకష్టపడితే ఇలాంటి లగ్జరీ కార్లను కొనడానికి జీవితకాలం సరిపోదనుకున్నారో ఏమోకానీ కార్లన్నింటినీ లూటీ చేసారు. దుండగులు కార్లను ఎత్తుకెళుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో ప్రత్యక్షం అయింది. దీనికి కామెంట్ల రూపంలో ఆందోళనకారులు దుకాణాలను లూటీచేస్తోన్న విడియోలను పోస్టుచేసారు.

# విరిగిన చక్రంతో 10 కి.మీ. ప్రయాణించిన రైలు

## ఆందోళనకు గురైన ప్రయాణికులు


**పాట్నా, జులై3:** కొద్దివారాల క్రితం జరిగిన ఒడిభా రైలు దుర్ఘటన గుర్తొస్తే ఇంకా ఒళ్లు జలదరిస్తోంది. తాజాగా బీహార్‌లో ఓ ప్రయాణికుల రైలుకు భారీ ప్రమాదం తప్పింది. విరిగిపోయిన చక్రంతో రైలు 10కి.మీ. ప్రయాణించడమే అందుకు కారణం. బీహార్‌లోని హాజీపూర్, ముజఫర్‌పుర్ రైలు సెక్షన్‌లోని భగవాన్‌పుర్ స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. ప్రయాణికులు వెల్లడించిన వివరాల ప్రకారం ముజఫర్‌పుర్ స్టేషన్ నుంచి పవన్ ఎక్స్‌ప్రెస్



ముంబయికి బయలుదేరింది. ఆ తర్వాత ఎస్11 కోచ్‌లో పెద్ద శబ్దాలు వినిపించాయి. వాటిని విన్న ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికీ ఎక్స్‌ప్రెస్ వేగంగా ప్రయాణిస్తూనే ఉంది. తర్వాత భగవాన్‌పుర్ రైల్వే స్టేషన్ సమీపానికి వచ్చింది. అప్పటికి శబ్దాలు తగ్గకపోవడంతో అప్రమత్తమైన కొందరు ప్రయాణికులు రైలు చైన్ లాగేసి రైలును ఆపారు. ఆ తర్వాత స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఆ శబ్దాల గురించి తెలుసుకున్న అధికారులు ఆ కోచ్‌ను పరిశీలించి కారణం తెలుసుకున్నారు. రైలు చక్రం విరిగిపోవడమే అందుకు కారణమని గుర్తించారు. పవన్ ఎక్స్‌ప్రెస్ చక్రం విరిగిపోయిందని మాకు సమాచారం అందింది. వెంటనే మా బృందం అక్కడికి చేరుకుని మరమ్మతులు నిర్వహించింది అని రైల్వే అధికారి వీరేంద్రకుమార్ వెల్లడించారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

# పురుషులకూ జాతీయ కమిషన్ - పిటిషన్ విచారణకు సుప్రీం నో

**న్యూఢిల్లీ, జులై3:** దేశంలో పురుషుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పెళ్లయిన మగవాళ్లలో బలవన్మరణాలు అధికంగా ఉంటున్నాయని, గృహహింసే ఇందుకు ప్రధాన కారణమని పిటిషనర్ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది. న్యాయవాది మహేష్ కుమార్ తివారీ వేసిన వ్యాజ్యాన్ని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా సభ్యులుగా ఉన్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు నాణేనికి ఒకవైపు ఉన్న అంశాలనే చూపించాలనుకుంటున్నారా, పెళ్లయిన



వెంటనే ప్రాణాలు కోల్పోతున్న యువతుల డేటాను ఇవ్వగలరా? ఎవరూ ఆత్మహత్య చేసుకోవాలని అనుకోరు. ఆయా కేసులకు సంబంధించిన వాస్తవాలపై ఇది ఆధారపడి ఉంటుంది అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎస్‌సిఆర్‌బి 2021లో వెలువరించిన నివేదిక ప్రకారం ఆ యేడాది దేశం మొత్తమ్మీద 1,64,033 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 1,18,979కాగా మహిళలు 45,026 మంది, మరో 28 మంది ఇతరులు ఉన్నారు. బలన్మరణాలకు పాల్పడిన 1,18,979 మంది మగవాళ్లలో పెళ్లయినవారు 81,068 మంది ఉన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన 45,026 మంది మహిళల్లో వివాహితులు 28,680 మంది ఉన్నారు. పెళ్లయిన మగవాళ్లలో 33.2 శాతం మంది ఆత్మహత్యకు కుటుంబ సమస్యలు కారణం కాగా, 4.8 శాతం మంది మృతికి వివాహ సంబంధిత వివాదాలు కారణమని పిటిషనర్ మహేష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెళ్లయిన మగవాళ్లలో ఆత్మహత్యలను నివారించడానికి గాను గృహహింసపై పురుషులు ఇచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకునేలా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఆదేశాలివ్వాలని పిటిషనర్ మహేష్‌కుమార్ తివారీ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. వివాహం, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడే పురుషులకు సంబంధించి తగు అధ్యయనం నిర్వహించి ఇవేదిక అందించేందుకు లా కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా పురుషుల కోసం జాతీయ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలని పిటిషనర్ విజ్ఞప్తి చేసినప్పటికీ సుప్రీంకోర్టు మాత్రం వీటిని పరగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది.

# క్రిమియా చీఫ్‌పై హత్యకు కుట్ర భగ్నంచేసిన రష్యా

**క్యీవ్,జులై 3:** రష్యా స్వాధీనంచేసుకున్న క్రిమియా చీఫ్ హత్యకు కుట్రజరిగిందని రష్యా ఫెడరల్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది ఇందుకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదేశ అధికార వార్తాసంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్‌స్పెషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ హత్యాయత్నం జరిగినట్లు రష్యా మీడియా టాస్ ఆరోపించింది. రిపబ్లిక్ ఆఫ్‌క్రిమియా హెడ్ సెర్గీ అకస్యోవ్ హత్యకు కుట్రజరిగిందని, ఆకుట్రను భగ్నంచేసారని వెల్లడించింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఎస్‌బియు అధికారులచేత నియమితుడయిన 1988లో జన్మించిన రష్యా జాతీయుడిని అరెస్టుచేసినట్లు వెల్లడించింది.

04-07Pg6exHMNWJQE:Layout 1 7/4/23 12:24 AM Page 1



# సమస్త బాధల విముక్తే గురుపౌర్ణమి అంతరార్థం

## - శ్రీగురుధామ్‌లో పరిమళించిన గురుపౌర్ణమి వేడుకలు

**జగ్గయ్యపేట, జూలై 3, ప్రభాతవార్త :** మహోన్నత మానవ జన్మలో జీవన యోగం గురించి అవగాహన చేసుకునేందుకు గురుబోధ అవసరం అవుతుందని, సమస్త బాధల విముక్తే గురుపౌర్ణమి అంతరార్థమని డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.



గురుపౌర్ణమి వేడుకల్లో అనుగ్రహభాషణ చేస్తున్న ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో సద్గురు శ్రీశివానందమూర్తికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జరిగిన గురువందన కార్యక్రమంలో వెంకటరమణ సత్సంగ అనుగ్రహభాషణచేశారు. మన సంప్రదాయంలో గల విగ్రహారాధన ద్వారా కోరిక లేని నేను లేదని, మానవీయ సంబంధాలను కొనసాగించే నేను యొక్క ప్రయాణాన్ని గురువు అవగాహన కలిగిస్తారని అన్నారు. వినయం లోపించిన వారికి భగవత్‌దర్శనం అసాధ్యమవుతుందన్నారు. దేశ కాలాలకు అతీతమైన పరమాత్మను దర్శించుకునే క్షణంలో మనసులో కోరిక కూడా స్ఫురణకు రాదని, అప్పుడు తానే భగవత్ స్వరూపంగా అనుభవం కలుగుతుందన్నారు. దేహానికి పరిమితం కానివాడు గురువు అవుతాడన్నారు. జన్మ, దేహం, ప్రపంచంలేని వస్తువు గురువు అని అది ఒక అద్భుతమైన తత్వమని అన్నారు. శిష్యులున్నారు వారు బాగుపడాలి, వారు అజ్ఞానంలోవున్నారని గురువెప్పుడూ భావించడన్నారు. చూస్తుంటారన్నారు. సద్గురు పల్లకీసేవ, అర్చన, కర్పూర-నక్షత్ర నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శ్రీగురుధామ్‌లో ఉచిత హోమియో వైద్య సేవలను వెంకటరమణ ప్రారంభించారు. డాక్టర్ వెంకట వాసిరెడ్డి ఆనంద శంకర్ వైద్యసేవలను అందించారు. వేడుకలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో గురుకుటుంబ సభ్యులు తరలివచ్చారు.



మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సమీక్షను నిర్వహిస్తున్న సీఎం జగన్

# స్త్రీ,శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత: సిఎం జగన్

**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్త్రీ,శిశు సంక్షేమం కోసం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పిల్లలు,తల్లుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక కార్యచరణను చేపట్టి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్ళుగా రూపొందిం చామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతా క్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సీఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు తెలపారు. చిన్నతనం నుంచి పిల్లలకు తెలుగు,ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసు కుంటూ ఈ కార్యక్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్ధవంతమైన ఎస్ఓపీ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. పెన్షన్లు ఎంత పకడ్బందిగా పంపిణీ చేస్తున్నామో,సంపూర్ణ పోషణ్ పంపిణీ కూడా అంతే సమర్ధవంతంగా చేయాల న్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలనా న్నరు.అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మెరుగైన పనితీరును మెరుగుపరు చ్కోవాలనా న్నరు.కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు. పని తీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలా స్పంది స్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్ వైజర్లు పైన కుడా పర్యవేక్షణ అవసర మన్నారు.

అధికారులు వారి పని విధానం, ప్రగతిపై ఆరా తీయ దంతో పాటుగా, అంగన్ వాడీ లపై నివేదికలు తెప్పించు కోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు.బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత,నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పొరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించేస్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనంం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్‌వైజరులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సులోనే పసిమొగ్గలలాంటి బాలికల జీవితాన్ని చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు.కళ్యాణమస్తు పథకం ,షాదీ తోఫా పథకాల ద్వారా బాల్య వివాహాల నివారణలో ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు.ఈ విషయంలో తల్లిదండ్రులకు అత్యంత అవగాహన కల్పించాల్సిన బాధ్యతను స్త్రీ,శిశు సంక్షేమ శాఖాధికారులతో పాటుగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తీసుకోవాలన్నారు.

## అలిపిరి తనిఖీ కేంద్రంలో మళ్లీ డొల్లతనం

### పెంపుడు కుక్కతో తిరుమలకు చేరిన కర్ణాటక భక్తులు

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం మళ్లీ డొల్లతనం కనిపించింది. కర్నాటక నుంచి టెంపోట్రావెలర్‌లో వచ్చిన భక్తులు తమతో బాటు వెంట పెంపుడుకుక్కపిల్లను తీసుకు వచ్చారు. అయితే తిరుమలలో కుక్కలు పెంచు కోవడంగానీ, కుక్కలు ఉండటం నిషేధం. టిటిడి ఆరోగ్యశాఖ కూడా కుక్కలు లేకుండా చర్యలు తీసు కుంటుంది. అలాంటిది సోమవారం మధ్యాహ్నం ఏకంగా కర్నాటక భక్తులు తమవెంట కుక్కపిల్లను తీసుకువచ్చినా తనిఖీ సిబ్బంది గమనించలేదు. ఏకంగా తిరుమలకు చేరుకోవడంతో కుక్కతోబాటు భక్తులు ఉండటాన్ని గమనించి విజిలెన్స్ కు ఫిర్యాదు చేశారు.విజిలెన్స్ సిబ్బంది ఆ వాహనాన్ని గుర్తించి తిరుపతికి తరలించారు.

## నాటా సాహితీ పురస్కారం అందుకున్న డా.అప్పిరెడ్డి హారినాథరెడ్డి

**అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో** నార్త్ అమెరికా తెలుగు అసోషియేషన్ (నాటా) మహాసభలలో అనంతపురం నివాసి సాహితీ, సామాజిక రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హారినాథరెడ్డి నాటా విశిష్ట సాహితీ పురస్కారం అందుకున్నారు. మహాసభలో అవార్డు ప్రధాన ప్రత్యేక కార్యక్రమం నాటా అధ్యక్షులు కొర్సపాటి శ్రీధర్‌రెడ్డి నిర్వహించారు. నాటా వ్యవస్థాపకులు డాక్టర్ ప్రేమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నాటా సలహా మండలి చైర్మన్ డా.ఆదిశేషారెడ్డి, బోర్డు సభ్యులు ఆళ్ల రామిరెడ్డి, గోసాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హారినాథరెడ్డి చేస్తున్న సాహిత్య కృషిని వివరించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంత సాంస్కృతిక వికాసానికి చేస్తున్న ప్రయత్నానికి అభినందించారు. మహా సభలలో భాగంగా కొనసాగిన రాయలసీమ సదస్సులో డా.అప్పిరెడ్డి హారినాథరెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని, రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వారసత్వం, సమకాలిన సమస్యలపై ప్రసంగిఇంచారు. సీమ జనజీవితం నీళ్లతో ముడిపడి ఉందని అందరూ నీళ్ల సాధనకు సిద్దదం కావాలన్నారు. రాయలసీమలో ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక వికాసానికి, అభివృద్ధికి ప్రవాస సీమవాసులు మద్దతుగా నిలవాలన్నారు.



## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

# 25వేల మంది దర్శనం

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ

**శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. గురుపౌర్ణమి కావటంతో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్తుల సందడే కనబడింది. కాగా పట్టణంలోనూ, ఆలయ పరిసరాల్లో పలువురు ఆధ్యాత్మిక వాదులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ విశ్రాంతి సాగర్‌బాబులు వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1986 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 173 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 68 జరిగాయి.అర్చనలు 168,గోపూజలకు 106 మంది దీపారాధన 31 హోమాలు 6 జరిగినట్లు అధికారులు వివరించారు. సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు.ఆది,సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.

# రైతుబజార్‌లో సబ్సిడీ ధరలతో టమాటాల విక్రయాలు

### - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జూలై 3, ప్రభాతవార్త** టమాటాల ధరలు దేశవ్యాప్తంగా అనూహ్యంగా పెరిగిపోవటంతో వినియోగదారులకు ఊరట కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో రైతుబజార్లలో సబ్సిడీ ధరలతో టమాటాల అమ్మకాలు చేపట్టినట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట రైతుబజార్‌లో సోమవారం కిలో టమాటాలు రూ.50ల వంతున అమ్మకం కౌంటర్‌ను ఉదయభాను ప్రారంభించారు. వినియోగదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అయితే సబ్సిడీ ధరల కౌంటర్‌ను ప్రారంభించిన అర్ధగంటలోనే టమాటాల అమ్మకాలు పూర్తవ్వటం కొసమెరుపు. అనంతరం వచ్చిన వినియోగదారులు ఇతర కౌంటర్లలో కిలో రూ.85ల వంతున టమాటాలను కొనుగోలు చేయవలసి రావటంతో విచారం వ్యక్తపర్చారు. దాదాపు 50 బాక్సుల టమాటాలు సబ్సిడీ ధరలకు అమ్మేందుకు రాగా అవి అంత తక్కువ సమయంలోనే అమ్మకం జరిగినట్లు ప్రకటించటం విమర్శలకు దారితీసింది. కాగా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం గ్రామంలో ఎస్‌టి ప్రాంతంలో ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు రూ.50 లతో చేపట్టిన సిమెంట్ రోడ్డు-పక్కాడ్రైన్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపనచేశారు. నాలుగేండ్ల పరిపాలనలో జయంతిపురం గ్రామంలో పలు సంక్షేమ పథకాల ద్వారా రూ.9.75 కోట్ల నిధులను నేరుగా లబ్ధిదారులకు అందించామన్నారు. గ్రామంలో ఇండ్ల పట్టాల సమస్య కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, లాహోరి బద్దునాయక్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్‌లోగల సాయిబాబా మందిరం వద్ద జరిగిన గురుపౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కన్నులపండువగా ద్రౌపదమ్మ వసంతోత్సవం

**శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంతోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ద్రౌపదమ్మ ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో అంగరరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. ఆదివారం ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం తరువాత అమ్మవారిని అదే అలంకారంతో పట్టణంలో ఊరేగింపు జరపటం ఆనవాయితి. వధువుగా పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు.ఈ నేపధ్యంలో ఆలయ ఇన్‌చార్జి వెంకటస్వామి సూచనలతో ఉత్సవాల ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్, దఫేదార్ దాముల సారధ్యంలో ఊరేగింపును జరిపారు. సన్నిధివీధిలో వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవం,తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్ర ఉత్సవం కన్నుల పండువగా తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి,జయరారామారావు వీధి,పాతవరదయ్యపాళెం రోడ్డుల మీదుగా ఆలయం వద్దకు చేర్చారు.

## అన్ని సమస్యలకు పరిష్కారం చదువే అందుకే విద్యకు అగ్రస్థానం

### - ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాటా) డల్లాస్‌లో ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో** ఇప్పటి తరానికి మంచి చదువు అందిస్తే భవిష్యత్తులో మన రాష్ట్రం అన్నింట్లోనూ అగ్రస్థానంలో ఉంటుంది. అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి చెప్పారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాటా, డల్లాస్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదు అన్నదే జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం అని తెలిపారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిపోయాయని, ఏ కార్పోరేట్ విద్యా సంస్థ అందించలేని అద్భుతమైన వసతుల మధ్య పేద పిల్లలు చదువుతున్నారని అన్నారు. విద్యా రంగంపై పెట్టే ఖర్చు తక్షణమే ఫలితాలు ఇవ్వదని, ఇప్పటి విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకన్నాక ఆ ఫలాలు మనకు కనిపిస్తాయన్నారు. కొన్ని దశాబ్దాల నుంచి విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఈరో అమెరికా ఐరోపా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా సరిగ్గా అదే దూర దృష్టితో రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన మొదలగునవి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కసం ప్రవేశ పెట్టిన అన్ని పథకాల గురించి సాంబశివారెడ్డి ప్రవాసాంధ్రులకు వివరించారు.

# భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

### - రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్



రైలు భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 3 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో తిరిగే రైళ్ల నిర్వహణ, భద్రతా కార్యకలాపాలకు సంబంధించి నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమంగా నిర్వర్తించాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని జోన్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయం నుంచి ఆయన సోమవారం భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అదనపు జిఎం ధనుంజయులుతో కలిసి మాట్లాడుతూ.. రైళ్ల నిర్వహణ, భద్రతా రైళ్ల రాకపోకలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకుండా విధుల నిర్వహణపై నిత్యం అప్రమత్తంగా ఉంటూ భద్రతా పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైళ్ల ఎసి, నాన్-ఎసి బోగీల్లో అగ్ని మాపకాలను గుర్తించే పరికరాలపై వివరణాత్మకంగా సమీక్షించారు. రైళ్లలో భద్రతా, సమయపాలనలను మెరుగు పరచడంతోపాటు, రైల్వే ఆస్తుల నిర్వహణ సవ్యంగా ఉండేలా విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. సమీక్ష సమావేంలో జోనల్ స్థాయి ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులు అమిత్ గోయల్, కెఎస్ జైన్,పిడి మిశ్రా, నాగ్యా జికె, ద్వివేదిలతోపాటు జోన్ పరిధిలోని డిఆర్‌ఎంలు ఏకె గుప్త, శరత్ చంద్రయాన్, కె.వెంకటరమణారెడ్డి, శివేంద్రమోహన్, రామకృష్ణణ్, నీతి సర్కార్ డివిజన్‌కు చెందిన అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, అక్కిరెడ్డి, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, మంగాచార్యులు, శీతల్ బన్సల్, మనోజ్, వైపి సింగ్, చంద్రశేఖర్, కుందా ప్రదీప్‌బాబు, జయశంకర్ చౌహాన్, ఆయా విభాగల సంబంధిత అధికారులు సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్యకు కారకులపై కేసు నమోదు చేయాలి

### - డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ



**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడిపత్రి సిఐ ఆత్మహత్యకు కారకులైన డిఎస్పీ గంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి లేఖ ద్వారా కోరారు. పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న సిఐ ఆనందరావు తాడిపత్రిలో పనిచేస్తూ పని ఒత్తిడికి ఎందుకు గురయ్యారని ప్రశ్నించారు.. 10 నెలల క్రితం తాడిపత్రికి బదిలీపై వచ్చిన ఆయన ఎమ్మెల్యే కేతిరెడ్డి చెప్పిన పనులు చేయలేక అడుగడుగునా తెదేపా వారిపై తప్పుడుకేసులు పెట్టలేక తీవ్ర ఒత్తిడికి గురయ్యారని అన్నారు. డిఎస్పీ గంగయ్య కూడ ఎమ్మెల్యే చెప్పినట్టు తూచాతప్పకుండా చేయమని సిఐ ఆనందరావు మీద తీవ్ర ఒత్తిడి పెట్టేవారని అన్నారు. తప్పులు కేసులు పెట్టలేక మనస్సాక్షిని సమాధానం చెప్పుకోలేక ఆనందరావు తీవ్ర ఆత్మక్షోభ అనుభవించారని అన్నారు. తానుసరిగా పనిచేయలేదని తీవ్ర ఒత్తిడికి గురవుతున్నానని పదేపదే తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల వద్ద వాపోయారని అన్నారు. పలు దఫాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి డిఎస్పీ గంగయ్య , అనందరావు కులాన్ని కించపరిచేరీతిలో మాట్లాడేవారట అని పేర్కొన్నారు. నిజాయితీ పరుడైన ఒక సీనియర్ అధికారిని ఆనందరావు అనుమానాస్పద మృతిపూఐ దర్యాప్తు చేయాలన్నారు. సిఐ ఆనందరావు ఆత్మహత్యకు కారకులైన ఎమ్మెల్యే కేతిరెడ్డి, డిఎస్పీ గంగయ్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టి వెంటనే అరెసున చేయలన్నారు.. రాష్ట్రంలో పలుచోట్ల ఎంతో మంది పోలీసు అధికారులు అధికారి పార్టీ నేతల అక్రమ ఆదేశాలు పాటించలేక తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని పోలీసు అధికారులకు రక్షణ కల్పించాలని డిజిపి, ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

# సమాచార కమిషన్ సభ్యుల భర్తీకి నోటిఫికేషన్

### చీఫ్ కమిషనర్, ఐదుగురు సభ్యుల నియమకం

### దరఖాస్తుకు ఆగస్టు 4 చివరి తేదీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఖాళీగా ఉన్న సభ్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ఎట్టకేలకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఒక చీఫ్ కమిషనర్‌తో పాటు, మరో ఐదుగురు సభ్యుల నియామకం చేయనుంది. సమాచార హక్కు చట్టం 2019 సవరణలకు అనుగుణంగా సెక్షన్ 15, 16 ప్రకారం అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఇందు కోసం తుది గడువును అగస్టు 4వ తేదీగా పేర్కొంది. ఇందుకు నిర్దిష్ట ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తును పూర్తి చేసి సమర్పించాలని సూచించింది. కాగా సమాచార కమిషన్‌లోని చీఫ్ కమిషనర్ పదవీ కాలం గత ఏడాది ఏప్రిల్ నెలలో ముగిసినా ఇంత వరకూ కొత్తవారిని ఎవరినీ రాష్ట్ర ప్రభుత్వం నియమించ లేదు. అలాగు ఈ కమిషన్‌లోని మిగిలిన ఐదుగురు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిపోయింది. దీంతో చీఫ్ కమిషనర్, ఇతర సభ్యులు లేకుండా మొత్తం రాష్ట్ర సమాచార కమిషన్ ఉత్సవ విగ్రహంలా మిగిలింది. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్‌కు సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌పైనా ధర్మాసనం సంతృప్తి చెంద లేదు. వివరణ ఇవ్వాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపధ్యంలో గత నెల చివరి వారంలో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం తీరును హైకోర్టు తప్పుపట్టింది.

# ప్రముఖ పారిశ్రామికవేత్త సికె మెహతా కన్నుమూత

**అహ్మదాబాద్, జులై 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, దీపక్ గ్రూప్ చైర్మన్ ఎమిరిటస్ చిమన్‌లాల్ కె మెహతా సోమవారం కన్నుమూసారు. గుజరాత్‌లోని అమ్రేలి ప్రాంతానికి చెందిన మెహతా సామాన్య మానవులం దరికీ చిరపరి చితమైన వ్యక్తి. రసాయన ఉత్పత్తుల వ్యాపారంలోను, పారిశ్రామిక రంగంలోనూ మెహతా అందరికీ తెలుసు. మొదటితరం పారిశ్రామికవేత్తగా కార్పొరేట్‌రంగానికి చిరపరిచితమైన ప్రముఖులు. వాణిజ్యం, ఉత్పత్తిరంగంపరంగా పేరుప్రఖ్యాతులు పొందిన మెహతా 1971లో దీపక్ నైట్రేట్‌ను ఉత్పత్తిచేసారు. దీపక్ ఫౌండేషన్‌ను స్థాపించి 40 ఏళ్లపాటు కార్పొరేట్ సామాజిక సేవలందించారు. దేశవ్యాప్తంగా 20 లక్షలమంది ప్రజల జీవనోపాధికి తోడ్పాటునిచ్చారు.ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, ప్రత్యేక అవసరాలు, వృత్తినైపుణ్య సామర్థ్యం వంటి వాటిలో అవిరళ కృషిచేసారు.



# ప్రగతిభవన్ వద్ద కెఏ పాల్ హాల్‌చల్

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ పాల్ ప్రగతిభవన్ వద్ద హాల్‌చల్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసేందుకు వచ్చానన్నారు. దీంతో అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. అకిలేష్ యాదవ్‌కు అపాయింట్‌మెంట్ ఇచ్చి తనకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అక్టోబర్2న నిర్వహించబోయే ప్రపంచ శాంతి మహాసభల్లో పాల్గొనేందుకు అహ్వానం ఇచ్చేందుకు వచ్చానని పాల్ అన్నారు. దానివల్ల తెలంగాణలో లక్షలమంది ఉద్యోగాలు వస్తాయని అందులో భాగంగానే సిఎం కెసిఆర్‌ను కలిసేందుక ప్రగతిభవన్‌కు వచ్చానని కెఏ పాల్ తెలిపారు. అయినా పోలీసులు అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయాడు.

## రాష్ట్రంలో 15 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికల నేపధ్యంలో తెలంగాణలో తొలుత 15 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెవెన్యూ డివిజనల్ అధికార్లుగా పనిచేస్తున్న వారిని ఆయా జిల్లాలకు అదనపు కలెక్టర్లుగా బదిలీ చేశారు. అలాగే వీరితో పాటు, మరికొంత మంది రెవెన్యూ డివిజనల్ అధికారులను బదిలీ చేశారు. వీరే కాకుండా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఇంకో ముగ్గురిని కూడా ఈ బదిలీల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.





70వ వార్డు శ్రామికనగర్‌లో ద్రోణంరాజు కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సోమవారం నిర్వహించారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు జోన్ 6లో ఎటువంటి రుసుము వసూలు చేయకుండానే లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు, ధృవీకరణ, ధృవీకరణ పత్రాలు జారీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎడిసి వర్మ, జెడ్‌సి 4, సిబ్బంది జివిఎంసి కో-ఆర్డినేటర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)





# టీడీపీ విజయంతోనే యువతకు న్యాయం

## తెలుగుదేశం పార్టీ యువనేత గంటా రవితేజ



**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని అప్పుడే యువతకు తగిన గుర్తింపు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ యువనేత మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తనయుడు మరో మాజీ మంత్రి నారాయణ అల్లుడు గంటా రవితేజ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగమై అనంతరం నెల్లూరులో నారా లోకేష్‌తో రవితేజ ప్రత్యేకంగా భేటీ అయ్యారు ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ యువతకు అన్ని విధాలా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తోందన్నారు. నిరుద్యోగ సమస్యను చెక్ విప్పి ఉద్యోగావకాశాలు పెరగాలంటే అదొక్క టీడీపీతోనే సాధ్యమన్నారు. యువతకు అధిక సీట్లు కేటాయించే అవకాశముందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత చాలా నష్టపోయిందని అవేదన వ్యక్తం చేశారు. తగిన ఉద్యోగావకాశాలు కరువై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీడీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు యువత కృషి చేయాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. యువతీయువకులంతా సంఘటితంగా టీడీపీకి మద్దతు పలికి వచ్చే ఎన్నికల్లో సత్తా చూపించాలని విజ్ఞప్తి చేశారు.

# పట్టణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన జగన్

- సకల సదుపాయాలతో టిడ్కో ఇల్లు పంపిణీ - రిజిస్ట్రేషన్ల ఖర్చు లబ్ధిదారులకు లేకుండా ప్రభుత్వమే భారం

: మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్





**యలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త**

పట్టణ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీలో నిర్మించిన టిడ్కో వాణిజ్య సముదాయం ఇల్లు పంపిణీ కార్యక్రమాన్ని వేలాదిమంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్. స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు. చైర్ పర్సన్ రమాకుమారి తదితర నేతల సమక్షంలో మంత్రి టిడ్కోకి ఇళ్ల సముదాయం వద్ద నీటిశుద్ధి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం గంటన్నర పాటు వర్షం అంతరాయం కలిగించడంతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తరలించారు. క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి మహోన్నత ఆశయంతో ముందడుగు వేసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. అన్ని మౌలిక వసతులతో సకల సదుపాయాలను కల్పించి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. విప్లవాత్మకమైన మార్పుతో టిడ్కో ఇళ్ళను ఆధునికరించి లబ్ధిదారులకు అందజేయడం మిగతా 10లో

# ఈస్ట్ పాయింట్ కాలనీలో షిరిడీ సాయి బాబాకు విశేష పూజలు

## అధికంగా తరలివచ్చిన భక్తజనం




**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

గురుపౌర్ణమి సందర్భంగా ఈస్ట్ పాయింట్ కాలనీ షిరిడీ సాయి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో దేవాలయాన్ని అనేక రకాల పూలతోను వివిధ రకాల పండ్లతోను, స్వీట్స్‌తో దేవాలయాన్ని కాంతులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, ఆలయ ట్రస్టీ అబ్బు, పలువురు ప్రముఖులు పాల్గొని సాయిబాబాకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రజలపై బాబా వారి కృప అందరిపై ఉండాలని కోరారు. పూజ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, స్థానిక కార్పొరేటర్లు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగించండి



**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులు నడిచిన మార్గంలోని వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జోనల్ కమిషన్లను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో భక్తులు నడిచిన మార్గాన్ని పరిశీలించారు గిరిప్రదక్షిణకు లక్షలాది మంది భక్తులు వచ్చారని వారు నడిచే మార్గంలో ప్రతిచోట పేపర్ ప్లేట్స్ వాటర్ బాటిల్స్ ఆహార పదార్థాలు ఉన్నాయని ఆయా జోన్ల పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లను వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులు నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను పారిశుద్ధ కార్మికులచే తొలగించి కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌కు తరలించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గిరిప్రదక్షిణకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు విద్యుత్ వెలుగులు లాంటి సదుపాయాలు భక్తులకు కల్పించామని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని కమిషనర్ అభినందించారు.

# పటిష్ట బందోబస్తు నడుమ గిరిప్రదక్షిణ

-అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహణ

-కంట్రోల్ రూమ్ ద్వారా సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

-అధికారులను, సిబ్బందిని అభినందించిన సిపి త్రివిక్రమ వర్మ



**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

విశాఖ నగరంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ పటిష్టపోలీస్ బందోబస్తు నడుమ ప్రశాంతంగా జరిగింది. నగర పోలీస్ కమిషనర్ సియం త్రివిక్రమవర్మ ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారు. గిరిప్రదక్షిణ జరిగే రహదారులన్నీ నిరంతరం పర్యవేక్షణకోసం సిసికెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం ద్వారా సిపి త్రివిక్రమ వర్మ స్వయంగా పర్యవేక్షిస్తూ భక్తులకు మిగతా 10లో




# బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



ఆరిలోవ, జూలై 3, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల రాజేంద్రనగర్‌లో అనారోగ్యంతో బాధపడుతూ వై.జానికి అనే మహిళ మృతిచెందడంతో సోమవారం వైఎస్సార్ బీమా కింద తక్షణ సహాయం 10వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కన్నెటీ సుబ్బారెడ్డి, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు 125వ శతజయంతి సందర్భంగా వ్యాసరచన వక్తృత్వ పోటీలు

నక్కపల్లి, జూలై 3 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషుక్లబ్ వ్యవస్థాపకులు వైవెంకటరమణ ఆధ్వర్యంలో స్వాతంత్ర ఉద్యమ పోరాటమోదుడు అల్లూరి సీతారామరాజు 125వ శతజయంతి సంధర్భంగా విద్యార్థులకు సీతారామరాజు జీవిత చరిత్ర స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాత్రపై వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతినెల విద్యార్థులకు ఆంగ్లంలో పోటీపరీక్షలో క్లబ్ తరుపున నిర్వహించడం వలన విద్యార్థులలో పోటీతత్వం భాషపై ప్రావీణ్యం సాధించాలని క్లబ్ నిర్వాహకులు వెంకటరమణ తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం బికవిత, ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.



















# 2వ విడత 79 విలేకర్లకు అక్రిడేషన్లు మంజూరు- కొద్ది రోజుల్లో పాత్రికేయులకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ రవి పట్టం శెట్టి





అనకాపల్లి, జూలై 3, ప్రభాతవార్త

అక్రిడేషన్ల ప్రక్రియలో 2వ విడతగా జిల్లాలోని 79 మంది విలేకరులకు ప్రెస్ అక్రిడేషన్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో చర్చించి మంజూరు చేశారు. మొదటి విడత మంజూరు చేసిన 160 అక్రిడేషన్లతో కలిపి మొత్తం 239 మంది విలేకరులకు ప్రెస్ అక్రిడేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా పరిధిలో అక్రిడేషన్లు కలిగిన పాత్రికేయులు అందరికీ వైద్య పరీక్షలను నిర్వహించేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సమావేశంలో కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రెస్ అక్రిడేషన్ కమిటీలో సభ్యులుగా ఉన్న విలేకరులకు ఆయన అక్రిడేషన్ కార్డులను అందజేశారు. ఈ సమావేశంలో అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, వి.లోవరాజు, టి. రమేష్, కే.చంద్రశేఖర్, ఎస్ కే చాంద్ భాషా, గృహ నిర్మాణ శాఖ పిడి కే. రమామణి, జిల్లా రవాణా అధికారి సుజాత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చిన్న మునిస్వామి, డిఐపిఆర్ఓకె. ఇంద్రావతి, డిపి ఆర్ ఓడి.సాయి బాబా ఆరోగ్యశ్రీ అధికారి తదితరులు పాలొన్నారు.

# విశాఖ ఉక్కుకు త్వరలో రాహుల్ గాంధీ



గాజువాక, జులై3, ప్రభాతవార్త.

గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రెండు రాష్ట్రాల ఇంటక్ వైస్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల ముత్యాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రాహూల్ గాంధీ విశాఖ ఉక్కుకు వస్తారని ఈ విషయిం ఏపీ రాష్ట్ర రథసారధి గిడుగు రుద్రరాజు తెలిపారన్నారు. ఇటీవల ఆయన గన్నవరం ఎయిర్‌పోర్టులో రాహూల్ గాంధీని కలిసి విశాక ఉక్కుకు రావాలని స్వాగతించినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు యరబాల భూలోక, చక్రధర్‌రావు, ఎం.వర్మ, కొత్తపల్లి పెంటయ్య, టి.నర్సింగరావు, సనివాడ హరిబాబు, ఆనంద్, షరీఫ్ పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

కొయ్యూరు, జూలై3, ప్రభాతవార్త



గంజాయి నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్‌పరివర్తన కార్యక్రమం కొనసాగుతూ ఉంది. ఇటీవల గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇటీవల పలువురు నిందితులను అరెస్టుచేసిన పోలీసులు ఇందులోభాగంగా 10కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకుని అరెస్టుచేసారు. ఈమేరకు కొయ్యూరు ఎస్ఐ రాజారావు అందించిన వివరాలిలా ఉన్నాయి. చింతపల్లి మండలంలోని మారుమూల గ్రామాలనుండి పెదవలస, బూదరాళ్ల, దొడ్డవరం, చీడిపాలెం, కాకరపాడు, రాజవొమ్మంగి, ఏలేశ్వరం, ఎర్రవరం మీదుగా 10కిలోల గంజాయిని తరలిస్తున్న రాజమండ్రికి చెందిన షేక్ రిజ్వన్‌తోపాటు చింతపల్లి మండలానికి చెందిన కొర్రామోహన్‌బాబుతో కలిసి గంజాయి బైక్‌పై తరలిస్తూ ఆదివారం సాయంత్రం పట్టుబడినట్టు ఎస్ఐ రాజారావు వివరించారు. ఈమేరకు నిందితులను సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వివరించారు.

# మనిషి, మనిషికీ ప్రభుత్వసాయం.. ఇంటింటికీ ఉపయోగకరం

## రాజేంద్రపాలెం, చిట్టింపాడులలో విజయవంతంగా 'జగనన్న సురక్ష'

కొయ్యూరు, జూలై3, ప్రభాతవార్త



మనిషి, మనిషికీ ఏదోరూపంలో ప్రభుత్వ సాయమందించడం, ఇంటింటికీ ఉపయోగకరంగా ఉండటమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధానుద్దేశ్యమని ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ లాలంసీతయ్య తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం, చిట్టింపాడు గ్రామసచివాలయాల్లో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. చిట్టింపాడులో 326మంది ప్రజలు పాల్గొనగా, 1464సర్వీసులు నమోదుచేసి, 217మందికి వివిధ దృవపత్రాలు పంపిణీచేసారు. అలాగే రాజేంద్రపాలెంలో 414మంది ప్రజలు హాజరవగా, 850సర్వీసులు నమోదుకాబడగా, 200మందికి వివిధ దృవపత్రాలు అందజేసారు. మిగతావారికి వాలంటీర్ల ద్వారా అందించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామసచివాలయాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేకసమావేశాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ- సాంకేతిక లోపంతోనో, లేక అలసత్వంతోనో మరేతర కారణంతోనో అర్హులై ఉండికూడా ప్రభుత్వపధకాలు అందుకోలేని లబ్ధిదారులకు వాటిని వారి చెంతకు చేర్చడమే జగనన్నసురక్ష లక్ష్యమన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా పలువురు వక్తలు ప్రసంగించారు. రెండుచోట్ల వేర్వేరుగా సాగిన ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ కొప్పురాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపిమండలపార్టీ అధ్యక్షుడు జల్లిబాబులు, పిఎసిఎస్ సుమర్లసూరిబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, చిట్టింపాడు సర్పంచ్ నేమానినూకాలమ్మ, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, రెండుటీంల అధికారులు , పలువురు లబ్ధిదారులతోపాటు రాజేంద్రపాలెం, చిట్టింపాడు గ్రామసచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నర్సయ్యపేట వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తక్షణమే నిధులు మంజూరు చేయాలి

చోడవరం, జూలై 3, ప్రభాతవార్త



చోడవరంలో లోవోల్టేజ్ కరెంట్ కోతల సమస్యల పరిష్కారానికై నర్సయ్యపేట వద్ద పెండింగ్‌లో వున్న రెండో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తక్షణమే నిధులు మంజూరు చేయాలని స్పందనలో కలెక్టర్‌కు రైతు కూలి సంఘం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా చోడవరంలో 500మంది వర్తక, వ్యాపార వర్గాల వద్యుత్ వినియోగదారుల సంతకాల సేకరణ జరిగింది. సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహనరావు సమస్యను కలెక్టర్‌కు వివరిస్తూ చోడవరంలో 28ఏళ్ల క్రితం 1995-96లో ప్రస్తుతం వున్న 33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారని కానీ నేడు విస్తృతంగా పెరిగిన చోడవరం టౌన్‌తో పాటు అంకుపాలెం, లక్ష్మీపురం, నర్సయ్యపేట గాంధీ గ్రామ పంచాయతీలు కూడా దీనిపైనే ఆధారపడి వున్నాయని విద్యుత్ కనెక్షన్లు విపరీతంగా పెరిగినా మరొక కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయలేదని దీంతో అన్ని వర్గాల ప్రజలు లోవోల్టేజీ కరెంట్ కోతల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఏడేళ్ల క్రితం నర్సయ్యపేట వద్ద ప్రతిపాదించిన రెండో విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా పెండింగ్‌లో వుందని దీనికి నర్సయ్యపేటలోని సర్వే నెంబరు 298లో 50సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టకపోవడంతో పెండింగ్‌లో వుందని తక్షణమే నిధులను మంజూరు చేసి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైలా రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మరిసా నాయుడు, ఎస్‌వైఎస్ జిల్లా నాయకుడు ఎస్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 11అనుబంధ సేవలు ఉచితం : మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కరనాయుడు



గొలుగొండ జూలై 3, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11అనుబంద సేవలను ఉచితంగా అంది ంచే లక్ష్యంతో ప్రభుత్వం మీముందుకు అధికారులను తీసుకొచ్చిదని నర్సీపట్నం మార్కెట్‌కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో బాగంగా పాతకృష్ణాదేవిపేట,కోమిర(రావణాపల్లి)సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు అవవమైయ్యే 11రకాల కుటుంబ అనుబంద సేవలను ఇంటివద్దే గుర్తించి మరలా ఇంటికే చేర్చే కార్యక్రమంగా వివరించారు. సర్పంచ్ పందిరి సత్యంనాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసమే జగనన్న సురక్ష ప్రవేశపెట్టిదన్నారు. ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వం అధికారులను పంపి వారి అవసరాలను గుర్తించి ఉచితంగా సేవలు అందిస్తుదన్నారు. అవినీతి లేకుండా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తుదన్నారు. ప్రతీపక్షాలు ఎన్ని కుట్రలు అదికారం దక్కించుకోవడం కోసమే అన్నారు. ఇంతటి ప్రజా అనుభదంతో ముందకు సాగుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు అదరించాలని కోరారు. అలాగే తప్పుడు మాటలు,తప్పుడు ప్రకటనలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అర్హుత ఒక్కటే కోలమానంగా పథకాలు అంధిస్తున్నారని అన్నారు. సురక్షలో గుర్తించిన కుటుంబానికి అవసరమైన పత్రాలు అందించారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు,సచివాలయాల కన్వినర్ కోరుప్రోలు ఫణిశాంతారాం,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నల్లబెల్లి శ్రీనివాసరావు,ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,పి గిరిబాబు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు,తాహాశీల్ధార్ జి అనందరావు,ఇఓపిఅర్‌డి రఘురాం,అర్ఐ నాగరాజు,కార్యదర్సులు కిరణ్మయి,అప్పారావు,సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గోన్నారు.

# వెలుగులో జరుగుతున్న అవినీతి పట్ల చర్యలు తీసుకోవాలి

## సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరికి సభ్యురాలు ఫిర్యాదు

పాయకరావుపేట, జూలై 3 ప్రభాతవార్త



వెలుగు ప్రాజెక్టులలో జరుగుతున్న ఆర్ధికఅవినీతిపైన చర్యలు చేపట్టాలని భాదిత ఇందిరాకోలనీ శాంతిమహిళాద్వాక్రాగ్రూప్ సభ్యురాలు దువ్వాడ రమణమ్మ సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరికృష్ణస్వరూప్‌కి పిర్యాదుచేసారు. సోమవారం పాయకరావుపేటలోని పరివర్తనా నిలయంలో ఇందుకు సంభందించిన పిర్యాదు పత్రాన్ని కృష్ణస్వరూప్‌కి అందచేసారు. గ్రూప్‌పొదుపుసొమ్ము సుమారు రూ1లక్షా50వేలు గ్రూప్ లీడర్లు ప్రభావతి, అప్పయ్యమ్మ సొంత అవసరాలకు వాడుకున్నారని ఇంకా బ్యాంకు సకాలంలో సొమ్ము జమచేయకుండా అవినీతికి అవకతవకలకు పాల్పద్దారని తనను అన్యాయంగా గ్రూప్‌నుండి తొలగించారని తెలిపారు. ఈవిషయంపైన స్థానిక వెలుగు అధికారులు గ్రూప్ సమన్వయ అధికారి ఏసిసిప జిల్లాప్రాజెక్టు పిడి జిల్లా కలెక్టర్ ఎంపీడీఓ పాయకరావుపేట పోలీస్‌స్టేషన్‌లకు పిర్యాదుచేసినా ఎవరూ పట్టించుకోలేదని న్యాయవాది వడ్లమూరికి తెలిపారు. ఈవిషయంపైన న్యాయవాది కృష్ణస్వరూప్ స్పందిస్తూ డ్వాక్రా పొదుపు సంఘాల్లోని లక్షలరుపాయలు ప్రజల సొమ్ములను గ్రూప్‌అధ్యక్ష, కార్యదర్శులను మభ్యపెట్టి డ్వాక్రాసమన్వయ వెలుగు ప్రాజెక్టు అధికారులు కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన గ్రూప్‌లోని సభ్యురాలును వేదించి అవినీతికి పాల్పడుతున్న తెలిపారు. వెలుగు అధికారుల నేతృత్వంలోనే గ్రూపు పొదుపుసొమ్ములను దోచుకుంటున్నారని ఇది పాయకరావుపేట మండలంలో జోరుగా సాగుతున్న భాగోతం అంటూ విమర్శించారు. ఇప్పటికైనా మహిళాగ్రూపు పొదుపుల్లో జరుగుతున్న ఆర్ధిక అరాచకం అవినీతి కార్యకలాపాలపైన జిల్లా కలెక్టర్, వెలుగుజిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌లు న్యాయవిచారణ జరిపించాలని శాంతిగ్రూప్‌సభ్యురాలు చేసిన పిర్యాదుపై తక్షణమే చర్యలు చేపట్టాలని కృష్ణస్వరూప్ డిమాండ్‌చేసారు. లేని పక్షంలో అవినీతికి పాల్పడుతున్న వారిపైన కోర్టులద్వారా చర్యలు తీసుకునేలా స్పందిస్తామని తెలిపారు. శాంతిమహిళాగ్రూప్‌సభ్యురాలు దువ్వాడరమణమ్మకు న్యాయంజరిగేలా చూస్థామని కృష్ణస్వరూప్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు అనకాపల్లి జిల్లాఅధ్యక్షులు గారిజయబాబు, పార్టీనాయకులు దువ్వాడచ ంటిబాబు,మూర్తిసింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పనులు వెంటనే ప్రారంభించాలి

నక్కపల్లి, జూలై 3 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పధకంద్వారా ఇంటింటికీ మంచినీరుపైపులు కుళాయిలు ఏర్పాటుచేయడానికి 1కోటి75లక్షలు నిదులు మంజూరుచెయ్యాలని సోమవారం స్పందన కార్యక్రమంలో గ్రామానికి చెందిన 10 వార్డు సభ్యులు మైలపల్లిమహేష్‌బాబు అనకాపల్లిజిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదు ద్వారా కోరారు. ఇందుకు సంభందించి పనులు చేయడానికి ఒక కాంట్రాక్టర్‌ను ఏర్పాటుచేసి 6నెలలు గడుస్తున్నట్లు తెలిపారు. పైపులైన్లు వేయడానికి కావలసిన పైపులు తదితర సామగ్రి తీసుకువచ్చి గ్రామంలో ఉంచడం జరిగిందన్నారు. అయినా పనులు నేటికీ ప్రారంభంకాలేదన్నారు. దీనికారణంగా ప్రజలు మంచీనీరు అందక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించి రాజయ్యపేటగ్రామంలో జలజీవన్ మిషన్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# వైద్యఆరోగ్యశాఖ-ఐసిడియస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం

## క్షేత్ర స్థాయిలో సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చింతూరు జూలై 3 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం చింతూరు ఐటిడిఎలో వైద్యఆరోగ్యశాఖ అధికారులు,ఐసిడియస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వమించారు, ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మాత శిశు మరణాలు జరకుండా క్షేత్రస్థాయి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. గర్భిణి స్త్రీలను గుర్తించి వారికి ఆర్‌సిహెచ్ పోర్టల్ నందు నమోదు చేసి వారి పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు మరియు రక్త హీనత నివారించటానికి ఐయఫ్ఎ మాత్రలను సకాలంలో అందించాలని, శిశు మరణాలు



జరగకుండా ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు ప్రణాళిక బద్దంగా టీకాలు వేయాలని, గర్భిణి స్త్రీ ప్రసవం తరువాత క్షేత్ర స్థాయి సిబ్బంది అయిన ఎయన్‌యం, ఆశా, యంయల్‌హెచ్‌పి మరియు అంగన్‌వాడి కార్యకర్తలు విధిగా బాలింతలను సందర్శించాలని, శిశువులకు ఏమైన అనారోగ్య సమస్యలు ఉంటె గుర్తించి వెంటనె వైద్యశాలకు తరలించాలని సుచించారు. ప్రతి గర్భిణి స్త్రీకి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడి సృష్టించాలని, మరియు కుటుంబ వైద్యుల ద్వారా గ్రామాలకు అందే వైద్య సేవలను గుర్తించి క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రతి కుటుంబానికి తెలిసే విధంగా సమాచారం ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో హైరిస్క్ గర్భిణీలను గుర్తించి ఏ వైద్య శాలకు తరలించాలో ముందె ప్రణాళిక తయారుచేసుకోవాలని తెలిపారు.ప్రసవం తరువాత గర్భిణీ స్త్రీలకు అందవలసిన జనని సురక్ష యోజన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.మరియు సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగూ మరియు చికెన్ గున్యా మొదలకు వ్యాధులు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, దోమల మందు పిచికారి, దోమతెరల వాడకం, ఫ్రైడే డ్రై డే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఉప జిల్లా వైద్యాధికారి డా॥పి.పులయ్య,వైద్యాధికారులు, ఐసిడియస్ సిడిపివోలు, ఎయన్‌యంలు, యంయల్‌హెచ్‌పిలు తదితరులు పాల్గోన్నారు.
























## జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉందాము

### 20వేలు ఆర్ధిక సహాయం అందించిన గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

సమాజాభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల శ్రీనుబాబు కోరారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శ్రీనుబాబు తన సొంత నిధులతో పలువురు జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం సేవలందించిన వీడియో జర్నలిస్టు శివప్రసాద్ కుటుంబానికి రూ. 10వేల రూపాయలు అందజేశామన్నారు. ప్రస్తుతం శివప్రసాద్ గోవా సమీపంలో వైద్యం పొందుతున్నాడన్నారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాట్లు గుర్తించి తన పరిధి మేరకు సాయం అందించామన్నారు. భవిష్యత్తులో కూడా శివప్రసాద్ కుటుం బాన్ని ఆదుకుంటా నని చెప్పారు. మరో సీనియర్ సినీ జర్నలిస్టు బాబూ దేవ్‌కు రూ. 5వేలు జగదాంబ ప్రాంతానికి చెందిన మరో సీని యర్ జర్నలిస్టుకు 5వేలు ఆర్థిక సహాయం శ్రీనుబాబు అంద జేశారు. వేప గుంట ప్రాంతా నికి చెందిన మరో జర్నలిస్టు రాజశేఖర్‌కు త్వరలో చేయూత అంది స్తామన్నారు. తనకు పదవులతో సంబం ధం లేదని తన పరిధి మేరకు సాయం అందిం చడమే ధ్యేయంగా ముందుకు సాగు తున్నట్లు శ్రీను బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ భార్య వి అన్నపూర్ణ జర్నలిస్టు బాబుదేవ్ పాల్గొ న్నారు.




## కృష్ణ కాలేజీలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో డేటా ఎంట్రీ కోర్సు ప్రారంభం

విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త



స్థానికంగా ఉన్నటువంటి డా.వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్ విభాగంలో అసోసియేట్ డేటా ఎంట్రీ కోర్సును ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా. ఐ విజయబాబు తెలియ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం అందజేసినట్టువంటి ఈ స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ ద్వారా అనేక శిక్షణా తరగతులును నిర్వహించి విద్యార్థులలో అనేక నైపుణా ్యలనను పెంచి వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా దోహద పడుతూన్నయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయి చైతన్య కృష్ణ పాల్గొని పిల్లలను ప్రతి ఒక్కరూ కళాశాలకు ఈ 42 రోజులు వచ్చి కోర్సును చక్కగా అభ్యసించాలని కోరారు. చక్కగా అభ్యసించాలని కోరారు. ఈ కోర్సు కోఆర్డినేటర్ డా. జి రాజశేఖర్, ట్రైనర్ ఎల్ సుగుణ విద్యార్థులకు కోర్సు వివరాలను తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి జయ ఆంగ్ల విభాగాధిపతి డా. విసుధార్, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ పిఉమామహేశ్వరరావు జెకెసి మెంటార్లు రాకేష్ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

ఆషాడ గురు పౌర్ణమి సోమవారం ఉదయం 9గంటలకు మన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. ఈ మన్యుసూక్త హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాద, గ్రహగోషా నివారణ, కార్యసిద్ధి కలుగును అని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్ఆర్ పేరిట బాక్సింగ్ పోటీలు భేష్

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు



విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరిట బాక్సింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని వైసీపీ విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆయన మద్దిలపాలెంలోగల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పదవ వైఎస్ఆర్ కప్ 2023 జిల్లాస్థాయి సీనియర్స్ మేన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ పోటీలు పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ గత పదేళ్లుగా పోటీలు నిర్వహించడం హర్షణీయం అన్నారు. వైఎస్ఆర్‌పై అభిమానంతో మారుతి ప్రసాద్ ఈ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి హీరో సుమన్ తదితరులు ప్రముఖులు రోజుకు ఒక అతిధి పాల్గొంటారు అని తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా బాక్సింగ్ పోటీలు నిర్వహించడం అనావాయితీగా వస్తోంది అన్నారు. మారుతి బాక్సింగ్ క్లబ్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మధురవాడలో పదేళ్లుగా తమ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి అన్నారు. 2007 నుంచి పోటీలు ప్రారంభించాము అని గుర్తు చేశారు. జూలై 7 నుంచి 9వ తేదీ వరకు చంద్రంపాలెం జిల్లాపరిషత్ హైస్కూల్ వేదికగా మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయన్నారు. 7వ తేదీ స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ పోటీలను ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో ట్రైక్వాండో కోచ్ ఆనంద్ విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు డి రామకృష్ణరెడ్డి మారుతి బాక్సింగ్ క్లబ్ సభ్యులు వైసీపీ నాయకులు వసుపులేటి గోపి బంగారు ప్రకాష్ అప్పన్న వైసీపీ నాయకులు కొల్లి సింహాచలం రవిరెడ్డి ఉమామహేశ్వరరావు, పీలా వెంకటలక్ష్మి, యువశ్రీ కృపా జ్యోతి చొక్కర శేఖర్ బంధికాన జ్యోతి చొక్కర శేఖర్ బంధికాన రాధ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం ఎంఈవో-1కు ఏపీటీఎఫ్ సత్కారం




చోడవరం, జూలై 3, ప్రభాతవార్త

చోడవరం విద్యాశాఖాధికారి-1గా పదోన్నతిపై బాధ్యతలు చేపట్టిన ఎన్.జయలక్ష్మీకు ఏపీటీఎఫ్ చోడవరం శాఖ తరపున సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ టీ.త్రినాధ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం.మహాలక్ష్మీనాయుడు, మండల శాఖ ప్రెసిడెంట్ ఆర్.చీరంజీవి, మండల శాఖ కార్యదర్శి బీవీకే కిషోర్, ఉపాధ్యాయ కోఆపరేటివ్ సొసైటీ కార్యదర్శుల ు జి.శ్రీనివాస రావు, పీవీరమణి, జీ.శ్రీనివాస్, జిల్లా కౌన్సెలర్లు పాల్గొన్నారు





















## పట్టణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన జగన్

5వ పేజీ తరువాయి

జరిగిందన్నారు. పేదలైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌ల భారం కూడా పడకూడదని సదుద్దేశంతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌లో ఖర్చు పెట్టుకుని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తున్న ఇళ్ల పంపిణీలో ప్రతిపక్షం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజా రంజక పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి పాలనా తీరును కొనియాడారు. అనంతరం టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి. గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్. చైర్ పర్సన్ రమా కుమారి. నియోజకవర్గ పరిశీలకులు జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితరులంతా పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తు నడుమ గిరిప్రదక్షిణ

5వ పేజీ తరువాయి

ఎటువంటి ఆటంకం లేకుండా సహాయ సహకారాలు అందించారు. ప్రతిఏటా జరిగే ఈ గిరిప్రదక్షిణకు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలు మాత్రమే కాకుండా, ఇతర జిల్లాల ప్రజలు, పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిపితోపాటు ముగ్గురు డిసిపిలు విద్యాసాగర్‌నాయుడు, ఆనందరెడ్డి, నాగన్న నిరంతరంగా పర్యవేక్షించారు. ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు. గిరిప్రదక్షిణ చేసే భక్తులకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రహదారులపై ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ప్రధాన కూడళ్ళలో డ్రోన్ సహాయంతో పర్యవేక్షించారు. గిరిప్రదక్షిణలో భాగంగా సముద్రస్నానాలు చేసే జోడుగుళ్ళపాలెం, అప్పుఘర్‌ల వద్ద డిసిపి-1 భక్తులను, సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గిరిప్రదక్షిణ ముగించుకుని దర్శనానికి వెళ్ళే భక్తులకు క్యూలైన్లు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడిక్కకడ బారికేడ్లు ఏర్పాటుచేసి డిసిపి (క్రైమ్స్) నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా దర్శనం చేసుకునే వాతావరణం కల్పించారు. నగరంలో పరిస్థితులకు అనుగుణంగా, ఎంతో పగడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం పర్యవేక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి నగరపోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ - 2023

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**

మహిళలు, ఆడపిల్లల కొరకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జూలై 3న రజనీస్ కర్ణాటక్, ఎమ్‌డి, సిఈఓ చేత ప్రారంభించడం పట్ల బ్యాంక్ హర్షం వ్యక్తపరిచింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని శాఖల ద్వారా ఈ పథకం మహిళలకు, ఆడపిల్లలకు అందుబాటులో ఉండును. వారు వ్యక్తిగత ఖాతా ద్వారా ఈ పథకంలో డిపాజిట్లు చేయవచ్చును. మహిళ సమ్మాన్ ద్వారా మహిళలు, ఆడపిల్లలు తమ ఆర్థిక ప్రయాణంలో గణమైన అభివృద్ధి చెంది వారి సాధికరతను పొందగలరని బ్యాంక్ ఆఫ్ ఇండియా, కె. శ్రీనివాస్, జోనల్ మేనేజర్, విశాఖపట్నం జోన్ వారు తెలిపారు. ఈ రోజే మీ మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్‌ను తెరవడానికి మీ సమీపంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లను సందర్శించగలరు.

## సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం

### 42వ వార్డులో 'గడప గడపకు మనప్రభుత్వం'లో కెకెరాజు






**జగదాంబ, జూలై 3,ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు రైల్వేన్యూకాలనీ సచివాలయం 1086236 రైల్వేన్యూకాలనీ, కన్నారావు వీధిప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవ్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావుతో కలిసి పర్యటించారు. ఈ కార యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెల్సు కుంటు పర్యటించారు. ఈ సందర్భంగా కెకెరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రలో నేను విన్నాను నేను ఉన్నాను, అని చెప్పి అధికారంలోకి రాగానే ప్రజలకు చెప్పిన ప్రతి హామీని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, స్థానిక సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని తెలిపారు. ఏదైనా పథకం ద్వారా లబ్దిపొందాలంటే కాళ్ళరిగేలా కార్యాలయాలు, నాయకులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తి భిన్నంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుచేసు ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు నాయకులు, కార్యకర్తలు, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష , రాష్ట్రసంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి అవనాపు విక్రమ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ళ శివగణేష్, డైరెక్టర్లు రాయుడుశ్రీను,నాగమణి, ఎయిర్‌పోరు అడ్వయిజరీ కమిటి మెంబర్ అంబటి శైలేస్, సీనియర్ నాయకులు బోగవిల్లి గోవింద్, హరిప్నాయక్, కె.చిన్నా, మహాధాన్యగోపి, యడ్ల శ్రీనివాసరెడ్డి, సమ్మెట్ల వెంకటేష్, ముప్వల సంతోష్, అశోక్, రాము, జివిఎంసి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










## గురుపౌర్ణమి సందర్భంగా పలు సాయిబాబా ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వంశీకృష్ణ




విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త

గురు పౌర్ణమి సందర్భంగా ఈస్ట్ పాయింట్ కాలనీ శిరిడి సాయి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు స్థానిక కార్పొరేటర్ ముప్వల లక్ష్మి సురేష్ పాల్గొన్నారు. శివాజీ పాలెం సాయి బాబా దేవాలయంలో జరిగిన గురు పూర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదములు అందజేయగా కమిటీ సభ్యులు శాలువా వేసి సన్మానించి స్వామివారి చిత్రపటానిన బహూకరించారు ఈ కార్య క్రమంలో శ్రీ కృష్ణ సేవ సంఘం పెద్దలు గ్రామ పెద్దలు వైసీపీ నాయకులు భక్తులు పాల్గొన్నారు. 23వ వార్డు పరిధిలో గల మద్దిలపాలెం లో సాయిబాబా దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ గుడ్ల సత్యసాయిరెడ్డి దంపతలు ఆహ్వానం మేరకు ఆలయంలో పూజ కార యక్రమం లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధనను భక్తులకు కాసేపు వడ్డించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు స్థానిక వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా పలు దేవాలయాలలో పూజలు జరిపిన నగర మేయర్ దంపతులు




**విశాఖపట్నం, జూలై 3 ప్రభాతవార్త**

గురువును మించిన దైవం లేదని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు పేర్కొన్నారు. సోమవారం మేయర్ దంపతులు గురు పౌర్ణమి సందర్భంగా నగరంలోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా శ్రీహరిపురంలోని 59వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ సురేష్ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం నగరంలోని ద్వారకా నగర లలితమ్మ గుడి మద్దిలపాలెం చైతన్య నగర్‌లోని సాయబాబా మందిరం ఆరిలోవ చనిగదిలి సాయిబాబా మందిరం కొత్త వెంకోజి పాలెం బాబా మందిరాలను దర్శించి ప్రతే ్యక పూజలు జరిపి పలుచోట్ల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మేయర్ దంపతలు మాట్లాడుతూ ఆది గురువు వేదవ్యాసుడు వేదాలను నాలుగో భాగాలుగా విభజించి అయ్యాడని, ఆయన భారతం భాగవతం లాంటి ఎన్నో గ్రంధాలని రచించారని ఆయన అందించి ఆధ్యాత్మిక వారసత్వం కారణంగానే వ్యాసుడికని ఆది గురువు గా కొలుస్తామని తెలిపారు. గురు అందాకారం రూ-తొలగించడం అంటే గురు అనగా అందాకారాన్ని తొలగించేవారు అని అర్థమని వ్యాసుడు పుట్టినరోజు అయిన ఆషాడ పౌర్ణమని గురుపౌర్ణిగా భావించి గురువులను పూజిస్తామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్లు ముక్కా శ్రావణి, అప్పారి శ్రీవిద్య గిరిధర్ నెక్కల్ల లక్ష్మి సురేష్ పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలాండ్ దేశంలో పనిచేస్తూ మరణించిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన పరుచూరి

**విశాఖపట్నం, జూలై 3, ప్రభాతవార్త**




జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు నియోజకవర ్గంలో అనకాపల్లి మండలం రేబాక గ్రామ జనసైనికుడు కోన శేషు ఉద్యోగరీత్యా పోలాంట్ దేశంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాపయ్యపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనసైనికుడు కోటాపాటి అప్పారావు ఇంటికి వెళ్లి వార కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుమారుడికి అవసరమైన వైద్యం తన సొంత ఖర్చులతో చేయిస్తాను అని భాస్కరరావు హామీ ఇచ్చారు అనంతరం అనకాపల్లి పట్టణం 82వ వార్డు కి చెందిన జనసేన నాయకులు యాలకుల ధర్మ సత్యగారి తండ్రి ఇటీవల మరణించడంతో ఇంటికి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మూలపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన జనసైనికులు ఆలంశంకర్, నక్కరాజు గణేష్ నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## అగనంపూడి షిరిడి సాయి ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు

**అగనంపూడి, జూలై 3, ప్రభాతవార్త**



శ్రీ షిరిడి సాయి మందిరంలో గురు పౌర్ణమి మహోత్స వాల సందర్భంగా ఎక్కువ జాము నుంచి షిరిడీ నాధునికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేశారు. 10గంటలకు శిరిడ్డి సాయి నాధునికి అన్న అభిషేకం నిర్వహించారు బాబా ను దర్శించుకున్న వారిలో అనకాపల్లి నియోజకవర్గం పార్లమెంటరీ ఇంచార్జి దాడి రత్నాకర్ గాజువాక వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జి తిప్పలదేవాన్ రెడ్డి స్టీల్ ప్లాంట్ ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి రాజశేఖర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు శ్రీవాత్స వ చిన్న శ్రీను 85వారుడ వైసీపీ నాయకులు ఇళ్లపు ప్రసాదు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణానంద శర్మ సమర నాయకులు వెంకటరమణ, ఎం నరసింగరావు వి నారాయణ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అతిధులందరికీ దేవస్థానం కమిటీ ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న సమారాదన కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్య వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి ఓటమి భయంతో దొంగ ఓట్ల నమోదు- బుద్ధ నాగజగదీష్

**అనకాపల్లి,జూలై 3, ప్రభాతవార్త**



జాతీయ స్థాయిలో జగన్‌రెడ్డి పరిపాలన తీరు ఇండియా టుడే సర్వేలో రాష్ట్ర ముఖ్యమంత్రి పనితీరు 11వ స్థాయిలో ఉందని అతని గ్రాఫ్ పడిపోతుందని అలాగే ప్రశంత్ కిషోర్ సర్వే ఐ ప్యాక్ టీం సభ్యులు ఎమ్మెల్యేల పనితీరు ఏమి బాగోలేదని ఇప్పుడు ఎమ్మెల్యేలుగా ఉన్న 40మంది సభ్యుల డిపాజిట్ కూడా రాదని ఇటీవలే జగన్‌రెడ్డికి ఇచ్చిన రిపోర్టులో స ్పష్టమైందని జగన్‌రెడ్డి పనీతీరు ప్రజా వ్యతిరేకత పెరగడం వల్ల ఓటు శాతం 9శాతినికి తగ్గిపోయిందని క్యాడర్ ఎమ్మెల్యేలు జారిపోయే పరిస్థితి కనపబబం కల్ల జాతీయస్థాయి టైమ్స్ నా సర్వేలో పార్లమెంట్ సీట్లు 24నుంచి 25 వస్తాయని సోషల్ మీడియా విడుదల చేసి కార్యకర్తలను నాయకులను ఎమ్మెల్యేలను నమ్మించడానికి చేసే ప్రయత్నాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాఉన్నామని తెలుసుకున్న వైసీపీ అడ్డదారులలోనైనా గెలవడానికి నిర్ణయించుకొని అధికారులను లోబరుచుకొని దొంగ ఓట్లను నమోదు చేయడం త్ర్యర్థి పార్టీల సానుభూతిపరుల ఓట్లు భారీగా తొలగించే పనిలో వాలంటీర్లు గృహసారథులతో వ్యతిరేకం ఓట్లను గుర్తించడం ఖాళీగా ఉన్న ఇళ్ల డోర్ నెంబర్లతో దొంగ ఐడీలు సృష్టించడం ప్రారంభించిందని ఒకే డోర్ నెంబర్లపై వందల సంఖ్యలో ఓట్లును వేల సంఖ్యలో తొలగించడం వంటివి జరుగుచున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని రాష్ట్ర వ్యాప్తంగా 86లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని ఎన్నికల కమిషనర్ నిద్ర పోతుందని నాగజగదీష్ మండిపడ్డారు. ఏపీలో ప్రజాస్వామ్యం మరింత ప్రమాదంలో పడిందని ప్రభుత్వానికి అధికార యంత్రాంగం సహకారం చూస్తేంటే ఈ రాష్ట్ర ఎంత ప్రమాదకర పరిస్థితిల్లోకి వెళుతుందని ఆందోళనలు కలిగించే విధంగా ఉందని జగన్‌రెడ్డి తమ కులం వాడని నా కులం వాడని, నేను అభిమానించే వ్యక్తిని నా మతానికి చెందిన వ్యక్తిని వారిసేవలో తరిస్తే తమకు మంచి భవిష్యత్తు ఇస్తారని 18సంవత్స రాలు లోపు ఉన్న వారిని ఓటర్లుగా చేర్పించడానికి పథకాలు రచిస్తున్నాడని దీన్ని తిప్పి కొట్టడానికి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఓటర్లు లిస్టులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను వెరిఫికేషన్ చేసి అసలు సిసలైన ఓటర్లను గుర్తించి పార్టీ విజయానికి కృషి చేయాలని నాగజగదీష్ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డా. కె కె వి ఏ నారాయణరావు ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి 85వ జయంతి



**రుషికొండ, జూలై 3, ప్రభాతవార్త**

గీతం విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ విద్యావేత్త పార్లమెంట్ మాజీ సభ్యుడు స్వర్గీయ డాక ్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి 65వ జయంతిని సోమవారం గీతం డీమ్ ్డ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి విగ్రహం స్మృతివనం వద్ద గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ్‌ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ కేంపస్ లైఫ్ ప్రోఐవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్ కేంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ బి గీతాంజలి లా కళాశాల డీన్ అనితారావు, గీతం మేనేజ్‌మెంట్ డీన్ అమిత్‌భద్ర ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేధవతి గీతం దంత వైద్యకళాశాల, ఆసుప త్రి ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు, వివిధ కళాశాలల డైరెక్టర్లు బోధన, బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి గీతం వంటి విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారని విశాఖ హైదరాబాద్ బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్య అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు. స్వర్గీయ డాక్టర్ మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

## బుధవారం చింతూరు ఐటిడిఏలో జరిగే గ్రీవెన్స్ రద్దు

**చింతూరు జూలై 3 ప్రభాతవార్త**

చింతూరు ఐటిడిఏలో బుధవారం జరగాల్సిన గ్రీవెన్స్ రద్దు అయినట్టు ఐటిడిఏ అధికారులు తెలిపారు. మరుసటి బుధవారం ఎదావిధిగా గ్రీవెన్స్ జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.





























## ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు

పీఎం పాలెం, జూలై 3, ప్రభాతవార్త

చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువై ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాథ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా వారికి క్షీరాభిషేకం, పంచామృత సుగంధ ద్రవ్యాల జలాభిషేకములతో ఆలయ అర్చకులు పట్నాల ప్రసాద్ శర్మ, శంకర్రావు స్వాముల అభిషేకం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సాయిబాబా వారికి అన్నాభిషేకం జరిపించారు. అనంతరం బాబా వారికి అలంకరణ చేసి హారతి సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ధన సహాయంతో మహా అన్నసంతర్పణ జరిపించారు. ఈ కార్యక్రమంలో మూడు వేల మంది భక్తులు సాయినాధుని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీక రించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిల్పారామాలు డీఈఓ డి.శ్యాము సుందర్రెడ్డి, స్థానిక శిల్పారామం ఏఓ విశ్వనాథరెడ్డిలు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని, సాయినాధుని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు వారిని దుశ్శాలువ తో సత్కరించారు. పి.వి.రమణమూర్తి కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్త పిళ్ళా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్ళా సూరిబాబు, కమిటీ ఉపాధ్యక్షులు పివిజి అప్పారావు, సెక్రటరీ కొగోతి తాతా రావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్కు వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీస రమణ, పోతిన జోగి, సభ్యులు పిళ్ళా వెంకట రమణ, పోతిన పైడిరాజు, నాగోతి అప్పలరాజు, కేశనకుర్తి అప్పా రావు, పొట్నూరి హరికృష్ణ, మరుపిల్లి ఆనంద్, గ్రామ పెద్దలు పిళ్ళా శ్రీనివాసరావు, మీస రామారావు, పిళ్ళా సత్యనారాయణ, బావిశెట్టి సత్యనారాయణ, జగుపిల్ల నాని, బోయిల్లి నాని, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ ముఖ్య సభ్యులు, పిళ్ళా పోతరాజు, పిళ్ళా రాము, జగుపిల్లి అప్పారావు, పి.వెంకటరమణ, పిళ్ళా అప్పన్న, బొల్లు అప్పారావు, పిళ్ళా సూరి పాత్రుడు, గుడేల కామేశ్వరరావు, పిళ్ళా రాజు, ఎస్.శ్రీను, రమేష్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే

రంపచోడవరం, జూలై 3, ప్రభాతవార్త



ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దర ఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సం బంధిత అధికారులకు పరిష్కారం కొరకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారం స్పందన ఐటీడీఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఐటీడీఏ ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 41 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. మారేడుమిల్లి మండలం పోదు లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా ఫస్ట్ వెయిటింగ్ హాలు ఏర్పాటు చేయాలని, పుల్లంగి గ్రామంలో ఎంఎల్హెచ్పి ఏర్పాటు చేయాలని గుడిసె గ్రామంలో స్కూలు స్కూలు భవనం టీచర్ని ఏర్పా టు చేయాలని పుల్లంగి గ్రామ పంచాయితీ సర్పంచ్ వి.జార్జిబాబు దరఖాస్తు సమర్పించారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన డి.రావిలంక గ్రామంలోని 18 సం.ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని పోలవరం ప్రాజెక్టు ముంపు గాని భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఎం.బంగారు బాబుతో పాటు మరో 20 మంది కలిసి దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో మా భూ సమస్య పరిష్కరించాలని చదరం దైవ వజ్ర వసంతమణి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు గ్రామంలో మా ఇంటి స్థలం సమస్య పరిష్కరించా లని సుంకరి నారాయణరావు దరఖాస్తు సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, ఎండి యూసఫ్ నాగేశ్వరరావు, ఏడిఎం అండ్ హెచ్ ఓ.డా.అనూష, పీహెచ్ఓ కే.బిల్లి బాబు, డా.ఓబి.ఇందిరా, వెలుగు ఏపిడి వి.శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి రాంబాబు, వ్యవ సాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్.బెబి చౌదరి, ఏఎంవో సి.శ్రీహరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్రబాబు, దుర్గాప్రసాద్, ఎ.వెంకటేశ్వరరావు, చైతన్య, డా.గోపిక, జిసిసి డివిజనల్ పార్వతీశ్వర రావు, సిడిపిఓ సంధ్యారాణి, జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, మలేరియా అధికారి నక్క వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డాక్యులు సూపరింటెండెంట్ బి.కిషోర్, డిప్యూటీ తహశీల్దార్లు రవీంద్రబాబు, పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య, సీతం ఎన్.సి.సి. విద్యార్థుల ఆధ్వర్యంలో పునీత్ సాగర్ అభియాన్ 2023 నిర్వహణ


### ప్లాస్టిక్ సంచుల రహిత సమాజాన్ని నిర్మిద్దాం -ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల చైర్మన్ డాక్టర్ కేసలి అప్పారావు, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీరాముల నాయుడు, డీఎస్పీ గోవిందరావు -ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిరోధిద్దామని ప్రమాణం

మాధవధార, జూలై 3, ప్రభాతవార్త



పునీత్ సాగర్ అభియాన్ 2023లో భాగంగా సత్యా డిగ్రీ కళాశాల, సీతం కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్స్ సంయు క్తంగా 2 (ఆంధ్ర) గర్ల్స్ బెటాలియన్ ఎన్.సి.సి. విజయ నగరం వారి ఆధ్వర్యంలో క్యాడెట్స్ కాగితపు సంచులను తయారు చేసి వాటిని రద్దీగా ఉండే ప్రదేశాలలో మార్కెట్ ఏరియాలలో అయినటువంటి గంటస్తంభం నుంచి కాం ప్లెక్స్ వరకు 500 సంచులను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణ్రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధిస్తూ కాగితపు సంచులను వాడటం పర్యా వరణాన్ని కాపాడటంతో పాటు హైజనిగా ఉంటుందన్నారు. ఎన్.సి.సి. క్యాడెట్స్ ఇటువంటి కార్యక్రమాలను చేస్తూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా ఉండాలి అని చెబుతూ చెప్పడం జరిగింది. ప్రకాష్ సిల్వ ప్యాలెస్ యు.ప్రకాష్ రావు మాట్లాడారు. ఆయన ఎన్సిసి క్యాడెట్స్ అందరూ కలిసి 600 కాగితపు బ్యాగు లను తయారు చేయడం అనేది ఆశ్చర్యకరమైన విషయమని మెచ్చుకున్నారు. డా.కేసలి అప్పారావుగారు, చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఇంకా జరగాలని ఇంతటి ప్రోత్సాహం ఇస్తున్నందుకు, ఎన్సిసి వార్నింగంలో, ఇలా పర్యావరణాన్ని రక్షించాలని ఆలోచనలకు, అతను సీతం, సత్యాసంస్థలను మెచ్చుకున్నారు. గోవింద్ డిప్యూటీ స్పెర్టెండెంట్ ఆఫ్ పోలీస్, విజయనగరం ఈయన దీని గురించి చెబుతూ ట్రాఫిక్ పోలీసులు ఎంతగానో ప్లాస్టిక్ నివా రణను నివేదిద్దామని ప్రయత్నిస్తున్నారని అందులో ఎన్సిసి క్యాడెట్స్ కూడా ఈ విధంగా పేపర్ బ్యాగ్స్ తయారు చేసి పంచడం అనేది చాలా సంతోషకరమైన విషయమని చెప్పారు. శ్రీరాములు నాయుడు కమిషనర్ మున్సిపల్ కార్పొరేషన్ విజయనగరం ఈయన మాట్లాడుతూ 2017 నుంచి ప్లాస్టిక్ని చాలా వరకు నిర్మూలించడం జరుగుతుంది పద్నారని అంతేకాకుండా అందరూ ప్లాస్టిక్తో ఉండే ఏ ప్లాస్టిక్ వాడాలో ఏ ప్లాస్టిక్ వాడకూడదు అనేది కూడా రెండు వాక్యాల్లో చెప్పడం అనేది జరిగింది. ఎన్సిసి విద్యా ర్థులు తయారుచేసిన సుమారు 1000 పేపర్ బ్యాగులను ఈ సంత స్తంభం దగ్గర ప్రజలకు పంచి, పేపర్ బ్యాగులను వాడుదాం, ప్లాస్టిక్ సంచులను నిరోధిద్దామని ఎన్సిసి క్యాండెట్స్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ కేసలి అప్పారావు, చైర్మన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్, ఆర్ శ్రీరాములు నాయుడు, కమిషనర్ మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం డా.ఎం.శశిభూషణ రావు, డైరెక్టర్, సత్యా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, విజయనగరం, గోవింద్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయనగరం టౌన్, యు.ప్రకాశరావు ఓనర్ ప్రకాశం ప్యాలెస్ విజయనగరం కెప్టెన్ సత్యవేణి, రామ్ధర, సుబేదార్ మేజర్, టు ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ విజయనగరం, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఎన్సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్స్ రహిత గిరిప్రదక్షిణ



### మంచినీటి శిబిరాలకు విశేష స్పందన -50వ వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్

మాధవధార, జూలై 3, ప్రభాతవార్త

గిరి ప్రదక్షిణ భక్తుల కోసం మహా విశాఖ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన మంచినీటి శిబిరాలకు విశేష స్పందన వచ్చిందని 50వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్ తెలిపారు. సోమవారం గిరిప్రదక్షిణ 90శాతం భక్తులు పూర్తి చేసుకున్నారని, జీవీ ఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ప్లాస్టిక్ గ్లాస్ ఎక్కడ వినియోగించకూడదని, స్టీల్ గ్లాసులు అందు బాటులో లేకపోవడంతో పేపర్ గ్లాసుల వినియోగించామని తెలిపారు. భక్తులకు మంచినీటి శిబిరాలను ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి నీటి సమస్య రాలేదని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యర్థాలను సేకరిం చడం కోసం కార్మికులను ఏర్పాటు చేయడం వాటిని సేకరించడం కూడా జరిగిందని పేర్కొన్నారు. వార్డ్లో ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా ఎవరైతే ప్లాస్టిక్ వాడే షాపుల పైన జరిమానా విధించడం, అవగాహన కల్పించడం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గిరి ప్రదక్షిణలో భక్తులకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్ తెలిపారు. గిరి ప్రదక్షిణలో పిల్లలు తప్పిపోకుండా ఉండడం కోసం వారి చేతికి ట్యాగులు కట్టించే విధి చామని కూడా తెలిపారు. ఎక్కడికక్కడ భక్తులకి ఇబ్బంది లేకుండా టాయిలెట్లు, వాటిలో నీరు నిలవకుం డా గ్రీన్ మ్యాట్లు, మహిళలకు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేశామని తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంను ఉపయోగించుకోండి : ఎమ్‌పిపి అనూషాదేవి

చింతపల్లి, జూన్ 3, ప్రభాతవార్త



650 మంది వివిధ రకాల ధృవపత్రాల కొరకు దరఖా స్తు చేయగా వారిలో 190 మందికి జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవపత్రాలు అందజేయడం జరిగిందని అందర్నూ ఈ కార్యక్రమమును ఉపయెగించుకోవాలని స్థానిక ఎంపిపి కోరాబు అనుషాదేవి అన్నారు. సోమవారం మండలంలోని అన్నవరం పంచాయితీ పరిధి లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంనకు ఎంపిడిఓ ఆశాజ్యోతి, వివిధ శాఖల మండల అధికారులతో కలసి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ ధ్రువ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ గృహ సారధులు, వాలంటీర్లు వారివారి ఇళ్ళ వద్దకు వెళ్లి అందజేస్తారన్నారు. అనంతరం వంగసార గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిందీ, పిఎస్ ఉపాధ్యా యులు, బోధనేతర సిబ్బంది కొరత ఉందని తెలుసుకొని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, అన్నవరం తాజా, మాజీ సర్పంచ్‌లు సన్యాసిరావు, సుండ్రు చిన్నబ్బాయి నాయకులు, గృహాసారథులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మంగిలో జగనన్న సురక్ష కార్యక్రమం

### పాల్గొన్న జెడ్పీటీసీ బాలయ్య, డివిజనల్ పంచాయితీ అధికారి కుమార్



చింతపలి, జూలై 3, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎవరికి అందలేదో తెలు సుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన బృందాలను ఏర్పా టు చేసి వారి ద్వారా సర్వే నిర్వహించి అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలాగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయ డం జరిగిందని పాడేరు డివిజన్ పంచాయితీ అధికారి పిఎస్ కుమా ర్ అన్నారు. సోమవారం మండలంలోని కొమ్మంగి పంచాయితీ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగ నన్న సురక్ష కార్యక్రమంలో వివిధ ధ్రువపత్రాల కొరకు సుమారు 880 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూమి పట్టణాలకు సంబంధించి అనేక సమస్య లున్నాయని వాటి సత్వర పరిష్కారం కొరకు ప్రత్యేక ఏర్పాట్లు ఈ ప్రాంతంలో నిర్వహించాలని ఆయన తహశీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన జన్మ భూమి కార్యక్రమంలో అర్హత లేని వారి దగ్గర లబ్ది పొంది వారికి లబ్ది చేకూర్చేవారని ఆయన ఆరోపించారు. అటువంటి అవకతవకలకు తావులేకుండా నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎవరికీ లంచం ఇవ్వవలసిన పనిలేదన్నారు. గృహ సారథులు, వాలంటీర్లు మీ ఇళ్ల వద్దకే వచ్చి మీకు కావసిన ధ్రువ పత్రాలు అందిస్తారన్నారు. రైతు భరోసా పొందని వారు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చున్నారు. తహశీల్దార్ లచ్చా పాత్రుడు మాట్లాడుతూ గతంలో మీ అవసరల కొరకు మా దగ్గరకు వచ్చేవారని ఈ జగనన్న ప్రభుత్వంలో మేమే మీ వద్దకు వస్తున్నాం కాబట్టి మీ సమస్యలు తెలియపరచి మీరు మా చేత పని చేయిం చుకోవాల్సిన బాధ్యత మీకుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు వివిధ రకాలైన పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాంగి లక్ష్మి, ఎంపిటిసి జర్త రూతు, ఎటిడబ్ల్యూఓ నాగ జయలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జివి రమణి, సిడిపిఓ రామలక్ష్మి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, ఎన్ఆర్జిఎస్ ఎపిఓ కొండబాబు, ఈఓఆర్డి కె.శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రసూల్ నాయుడు, జగనన్న సురక్ష మండల కన్వీనర్ పాంగి గణబాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: వైద్యాధికారి డీకే హిమబిందు

చింతపల్లి, జూలై 3, ప్రభాతవార్త



గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దారకొండ పీహెచ్సీ వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం మండ లంలోని లోతుగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇద్దరు వైద్యులు సెల వుపై వెళ్లడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమీల్ భాష వారపు సంత రోగులను పరీక్షించేందుకు దారకొండ వైద్యాధికారిని ఒక్కరోజు విధులు నిర్వహించేందుకు నియమించారు. ఈ మేరకు వైద్యాధికారి 186 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎప్పటి మీకు సీజన్ కావడంతో గిరిజన గ్రామాల్లో జ్వరాలు, అతి సారా వ్యాధులు ప్రబలతాయన్నారు. జ్వర బాధితులు వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా, టైఫాయిడ్ నిర్ధారణ అయితే క్రమంగా మందులు వేసుకోవాలి అన్నారు. జ్వరాలపై నిర్లక్ష్యం చేయరాదని ఆమె సూచించారు. ఆదివాసీలు పసర మందులు నాటు వైద్యానికి పూర్తిగా దూరంగా ఉండాలని ఆమె తెలిపారు. చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ గుల్లెల సింహాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు కళకళలాడిన దేవాలయాలు

నక్కపల్లి, జూలై 3, ప్రభాతవార్త



గురు పౌర్ణమి సందర్భంగా మండలంలోని శిరిడి సాయి బాబా ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే మండలంలోని నెల్లిపూడి చిన్నదొడ్డిగల్లు నక్కపల్లి పట్టణంలోని కారం మిల్లి వీధిలో ఉన్న ఆలయంలోని, కొత్తపేటలో ఉన్న ఆలయంలోని ప్రత్యేక పూజలను చేశారు. ఈ మేరకు ప్రత్యేక అభిషేకాలు హెూమం నిర్వహించారు. నెల్లిపూడిలోని శిరిడీ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మని రాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, చినబాబు, సాయి దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## నక్కపల్లి ఎంఈఓగా నరేష్



నక్కపల్లి, జూలై 3, ప్రభాతవార్త

మండల విద్యాశాఖ అధికారిగా కె.నరేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మం డల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన డివిడి ప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నరేష్‌ను నియమించారు. ఈ మేరకు నరేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశా లలో ఉత్తమమైన ఫలితాలు, బోధన సాధించే విధంగా అందరు భాగస్వామ్యంతో కృషి చేస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ నరేష్‌ను యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పిఆర్‌టియు సంఘ నాయకులు కలిశారు.

## ఉద్దండపురంలో ఎమ్మెల్యే బాబురావుకు ఘన స్వాగతం



నక్కపల్లి, జూలై 3, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలం లోని ఉద్దండపురం గ్రామానికి వచ్చిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావుకు ఘనంగా స్వాగతం పలి కారు. రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యం లో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీలతోపాటు పార్టీ కార్యకర్త లు అధికారులు స్వాగతం పలికారు. ఎంపీపీ రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తిలు ఉన్నారు.

## సంక్షేమ పథకాలకు చిరునామాయే మన జగనన్న......

### జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, జూలై 3, ప్రభాతవార్త



పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిరునామా అయ్యారని పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని డిఎల్ పురం ఉద్దండపురం సచివాలయాల పరిధిలో ప్రతిష్టాత్మంగా జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో ధృవపత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారు లు వివరాలను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, తాసిల్దార్ అంబేద్కర్, ఉప తాసిల్దార్ నీరజ, ఈఓఆర్ డి.వెంకట్ నారాయణలు కలిసి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ సక్రమమైన ధృవపత్రాలు లేక సంక్షేమ పథకాలు పందులేని ఎంతోమంది పరిస్థితులు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హత కలిగిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి పథకాలు అందేటట్లు ఒకేసారి ఒక యజ్ఞం లాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇటువంటి కార్యక్రమం దేశంలో ఎవరు చేయలేదని అన్నారు. ప్రతి తలుపు తట్టి ఎవరికి ఏ ధృవపత్రం అవసరమో అది గుర్తించి ఉచితంగా సచివాలయం ద్వారా అందజేసే కార్యక్రమం చారిత్రాతకమైన కార్యక్రమాన్ని అన్నారు. ఒక సర్టిఫికెట్ పొందాలంటే కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని కానీ ఈనాడు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారంటే జగనన్న ప్రభుత్వం మీ ప్రభుత్వంగా నడిపిస్తున్నారని, అటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి 30సం.లు పాటు కొనసాగాల ని ఆ విధంగా మీరందరూ దీవించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి.త్రినాథ రావు, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు ఐనంపూడి మనిరాజు, మండల కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచులు పొడగట్ల వెంకటేశ్వరరావు, కిల్లాడ రామకృష్ణ, ఎంపీటీసీ బచ్చుల రాజు, పార్టీ సీనియర్ నాయకులు సీరం నరసింహమూర్తి, కే.సురేష్ వర్మ, పంచాయితీ కార్యదర్శులు నర్సింగరావు, రెవెన్యూ కార్యదర్శులు దేవుడు వసంతరావు, మండల జేవైసి కన్వీనర్ వియ్యపు శ్రీను, సచివాలయ, కన్వీనర్లు, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంతోనే సమస్యల పరిష్కారం సాధ్యం



హుకుంపేట, జూలై 3, ప్రభాతివార్త

సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకంతోనే సమస్యల పరిష్కారానికి సాధ్యపడుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టిపాల్గుణ అన్నారు. మండలంలోని సంతారి, భీమవరం పంచాయితీలలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి హాజరైయ్యారు. గత నెల 24 వతేది నుంచి 30 వరకు గ్రామల్లో వాలంటీర్లు చేసిన సర్వేలో వచ్చిన 1,658 ధృవపత్రాలు, తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తుతుల్లో సోమవారం జరిగిన జగన్న సురక్ష పథకం శిబిరంలో 922 ధృవత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా గిరిజ నులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంతో గిరిజనులకు అన్ని రకాల సమస్యలు తీరనుందని అన్నారు. దీంతో అర్హులైన ప్రతీ ఒక్కరికి సమస్య పరిష్కారం కావడ మే కాకుండా అన్ని రకాల సమస్యలు తీరనుందని అన్నారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, తహశీల్దార్ రాజ్యల క్ష్మి, పాడేరు డిపిఓ కొండలరావు, పంచాయితీరాజ్ ఏఈఎస్ సంజీవరావు, ఆర్‌బ్ల్యూఎస్‌జై ఈ రమేష్, మండల్ ఆర్ఐ రంగారావు, ఐసిడిఎస్ సిడిపిఓ బాల చంద్రమణి దేవి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మూర్తి, జేసీయస్ మండల ఇన్‌చార్జ్ కే.రామకృష్ణా, ఏంపిటిసి జి.సుశీల, స్థానిక సర్పంచ్ అప్పలనాయుడు, సింహాచలం, కాకరి బొంజు బాబు, ఎంపిటీసీలు నైని రజని, నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యాభివృద్ధికి నిరంతర కృషి : నూతన ఎంఈఓ చెల్లయ్య

హుకుంపేట, జూలై 3, ప్రభాతవార్త



మండల విద్యాభివృద్ధికి పూర్తిస్థాయిలో నిర్విరామ కృషి జరుపుతానని మండల విద్యా శాఖ అధికారిగా నియమితులై బాధ్యతలు స్వీకరించి న సోమేలి చెల్లయ్య అన్నారు. ఆయన సోమవారం స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వెనకబడిన మండలానికి శత శాతం అక్షరరాస్యత అభివృద్ధిగా తీర్చిదిద్దడానికి ఎనలేని కృషి జరుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ప్రతినిత్యం పాఠశాలలలో తనిఖీ చేస్తూ అక్కడ సమస్యలను గుర్తిస్తూ నివేదిక రూపొందిస్తూ ఆ సమస్యలపై ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఓ ప్రత్యేక నివేదిక అందిస్తూ విద్యా సమస్యలు పరిష్కా రానికి తనవంతు ప్రయత్నంగా ఎనలేని కృషి జరుపుతానని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా మండలంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా సక్రమంగా ఉపాధ్యాయులు హాజరయ్యేలా విద్యార్థులకు శతశాతం విద్యా బుద్ధులు నేర్పేల అలాగే విద్యాశాఖ తరపున ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. విధినిర్వ హణలో వెనక్కి తగ్గేది లేదని నిర్మో హమాటంగా ఉంటూ ప్రతి ఉపాధ్యాయులను చైతన్య పరుస్తూ గిరి విద్యార్థిని, విద్యార్థుల విద్య పట్ల ఆసక్తి పెంచేలా వారిని చైతన్య పరుస్తూ ముందుకు సాగుతానని ఆయన తెలపారు. మండలంలో ఎటువంటి విద్యా సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయేల కృషి చేస్తానని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో ప్రత్యేక సమా వేశాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆటపాటల్లో క్రీడ నైపుణ్యాలు ప్రతిభవంతం కనబరిచే విధంగా కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరయ్యేలా విద్యార్థు లకు క్రమశిక్షణతో మెలిగేలా కృషి చేస్తానన్నారు. ఎంఈఓగా నూతన బాధ్యతలు స్వీకరించిన చెల్లయ్యకు మండలలో ఉపాధ్యాయ సంఘల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఎంఈఓ 2 కోడ ఈశ్వరరావు, ఉపాధ్యాయ సంఘల నాయకులు ఎల్.వెంకటరమణ, దొర, టి.మత్స్య రాజు, బట్టి చిన్నా రావు, పి.సింహాద్రి, బి.కంఠంనాయుడు, ప్రభాకర్ పెద్ద బోంజబాబు, రామ్‌కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

హుకుంపేట, జూలై 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుడిమెట్ల వెంకటేశ్వర రావు ప్రసాద్ మాస్టారు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి పలువురకు ప్రసాదలను అందించారు. సోమవారం ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలను ఏర్పాటు చేశారు. పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామస్తులు శ్రీను గణేశ్, బుచ్చిరాజు, శివ, సూర్య, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు

కోటఊరట్ల, జూలై 3, ప్రభాతవార్త



గురుపౌర్ణమి సందర్భంగా మండలంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వేడుక లకు వైసిపి మండల ఉపాధ్యక్షులు సీతబాబురాజు, సర్పంచ్ అనిల్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు భాషా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దాబత్తుల సత్తిబాబౌ, మండల బూత్ కమిటీ కన్వీనర్ కిషోర్, ఆర్గనైజర్ వీర నాయుడు, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు చామంతుల శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

కోటవురట్ల, జూలై 3, ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో సచివాలయం పరిధి-2 రాట్నాలపాలెం గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపుల మధ్య సాగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యల ను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, ప్రజలకు సమస్యలు ఏమైనా ఉంటేసత్వర పరిష్కారం దొరుకుతుందని, ప్రజల కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. వైసిపి మండల ఉపాధ్యక్షులు సీతబాబు రాజు, సర్పంచ్ అనిల్, మండల కో ఆప్షన్ సభ్యులు భాష, వైసిపి సీనియర్ నాయకులు సిద్ధ బత్తుల సత్తిబాబు, మండల బూత్ కమిటీ కన్వీనర్ కిషోర్, సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



కోటవురట్ల, జూలై 3, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నెల రోజులపాటు నిర్వ హిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని మండలంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సమస్యలను చేరిస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసమే ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం కోటవుట్ల సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ అనిల్, వైసిపి మండల ఉపాధ్యక్షులు సిపాపరాజు, మండల కో-ఆప్షన్ సభ్యులు భాష, ఎంపీటీసీ రాంబాబు, వైసిపి సీనియర్ నాయకులు సిద్ధ బత్తుల సత్తిబాబు, మండల బూత్ కమిటీ కన్వీనర్ కిషోర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చౌడువాడలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం



కోటవురట్ల, జూలై 3 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం చౌడువాడ గ్రామంలో శ్రీ శ్రీ రామలక్ష్మ ణులు, లక్ష్మి తల్లి, షిరిడి సాయిబాబా విగ్రహాలు ప్రత్యేకించి 2 సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సోమవారం చౌడువాడ గ్రామంలో రామా లయం గుడి వద్ద భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దప్పులతో భారీ ఎత్తున శ్రీరామ్ లక్ష్మణులు విగ్రహాలను పల్లకిలో ఊరేగింపు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాలకృష్ణ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, పెద్దలు, చిన్నలు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం చేయడానికి నేను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటానని చెప్పారు. అదేవిధంగా చౌడువాడ గ్రామంలో శివాలయం కట్టించడానికి ఎవరైనా విరాళాలు ఇచ్చే దాతలు ఉంటే ఇవ్వొచ్చని దీని ఖర్చు సుమారుగా 12 లక్షలు ఖర్చు పైగా అవుతుందని సర్పంచ్ గోపాలకృష్ణ తెలిపారు.

## ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు భక్తులతో కిటకిటలాడిన సాయి మందిరాలు



యలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గురు పౌర్ణమి పురస్కరించుకుని సోమ వారం అధిక సంఖ్యలో భక్తులు సాయి మందిరాలకి వెళ్లి బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల షిరిడి సాయి మందిరంలో తులసి నగర్ ఉల్లకపేట శిరిడి సాయి మందిరంలోని అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పడ్డారు. బాబా మందిరాలు వద్ద మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు బాబాను దర్శనం చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామకుమారి, మున్సిపల్ కమిషనర్ వీరయ్య తదితరులు బాబాని దర్శించుకున్నారు. సాయంత్రం బాబా పల్లకి ఊరేగింపు అతి కన్నుల పండుగ నిర్వహించారు.

## కులాలు మతాలకు అతీతంగా అందరూ ఐకమత్యంగా ఉండాలి

### -క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్

జగదాంబ,జూలై 3,ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో సోమ వారం 'భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా క్రైస్తవ ఆత్మీయ సమా వేశంను టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసారు. విశాఖ పార్ల మెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్ మాట్లాడుతూ క్రైస్తవ్యం ఒక మతం కాదని,ఒక మార్గం అని యేసుక్రీస్తు ప్రభువు వారిలో 12 మంది శిష్యులలో ఒకరైన అపోస్తలుడైన తోమా భారతదేశానికి వచ్చి క్రీస్తు రక్షణ సువార్తను అందిం చి, ఆయన హత సాక్షులుగా ప్రభువు కొరకే ప్రాణాలు అర్పించారని క్రీశ72వ సంవత్సరం జూలై 3న ఇండియన్ క్రిస్టియన్ డే జరుపు కొనడానికి నిర్ణయించు కున్నారని, అందులో భాగంగా మెరుగైన సమాజం కోసమే అందరం కలిసికట్టుగా ఉండా లని, ప్రేమ,కరుణ, జాలి, క్షమించే గుణం, దయాళత్వం, వీటిని అవలంబించుకోవాలన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు – స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ – ప్రజల జీవన స్థితిగతులపై

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం, అచ్యుతాపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## ఎన్టీఆర్ కాలనీ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జూలై 3, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సి పాలిటీ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ సచివాలయంలో సోమవారం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు తమ పిల్లలకు చదువులకు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగే పని లేకుండా నేరుగా సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మీ వద్దకు వచ్చి సంబంధిత పత్రాలను సేకరించి మీకు ఆ సర్టిఫికెట్లను మంజూరు చేసేలా ఆ సర్టిఫికెట్ల ను మీకు పొందేలా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నేరుగా సంబంధిత పత్రాలు సమర్పించిన వెంటనే ధృవపత్రాల ను అందజేస్తారని తెలియజేశారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మున్సిపల్ కమిషనర్ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర, కౌన్సిలర్లు డాక్టర్ త్రినాథ్, రమణ మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ పూజా కార్యక్రమాలు



చోడవరం, జూలై 3, ప్రభాతవార్త

విజయరామరాజుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా వారి ఆలయంలో షిర్డీ సాయి నాథుడికి గురుపౌర్ణమి పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాను విశేషంగా అలంకరించి ముందుగా శ్రీవిఘ్నేశ్వర పూజతో ప్రారంభించి, శుద్ధి, పుణ్యాహవాచనము, సకల దేవతా ఆవాహనం, పాలాభిషేకం, పంచామృత అభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు, విశేషహారతి, ప్రసాద వితరణ, సాయంత్రం బాబా వారి పల్లకీ సేవ, కోలాటం, తీన్మార్ డ్రమ్స్‌లతో బాబా ఊరేగింపు జరుగుతుంది. భక్తులు విచ్చేసి బాబాను దర్శనం చేసుకుని అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నామని నాయుడు జగదీశ్వర, గ్రామస్తులు తెలిపారు.

## కూనవరం సిహెచ్‌సిలో వైద్యుల నియమకానికి చర్యలు

కూనవరం, జూలై 3, ప్రభాతవార్త



కూనవరం కోతుల గుట్ట వద్ద ఉన్న (సిహెచ్‌సి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో త్వరలో వైద్యుల నియామకం చేపడతామని పాడేరు డిసిహెచ్ ఎస్.డాక్టర్ కృష్ణారావు తెలిపారు. సోమ వారం ఆయన ఆసుపత్రిని సందర్శించారు. గత కొంతకాలంగా ఈ వైద్యశాలలో వైద్యుల కొరత ఉండటం గమనార్హం. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేల చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని అన్నారు. ఆసుపత్రి లో అన్ని రకాల పరీక్షలు చేసే విధంగా చూస్తామని అన్నారు. తర్వాత వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలను గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు ప్రతిరోజు మంచి ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఫార్మసీ ల్యాబ్, ఎక్రే, ప్రసూతి గదులను పరిశీలించారు. సూపరింటెండెంట్ డా.కోటిరెడ్డి, డా.నరేష్ ముఖర్జీ, డా.షేక్, డా.రమ్య, డాక్టర్ వంశీ ఉన్నారు.

## అప్పన్నపాలెంలో ఘనంగా గురు పౌర్ణమి



గొలుగొండ, జూలై 3, ప్రభాతవార్త

శ్రీ శ్రీ శ్రీ పాకలపాటి గురుదేవుల ఆశ్రమం అప్పన్నపాలెంలో గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం పాకలపాటి గురు దేవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శీలంరెడ్డి కొండల రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అక్కడే అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి అప్పన్నపాలెం, సుద్దలపాలెం అడ్డులోవ, కంటవరం, ఎర్రవరం వీధిగుమ్మలలో, దామరాజు వెంకట రామ యోగీశ్వర స్వామి వారికి ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అప్పన్నపాలెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైవ్వరూ పథకాలకు దూరం కాకూడదనే జగనన్న సురక్ష

### 534 ధృవపత్రాలు పంపిణీ : పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి


పాడేరు, జూలై 3,ప్రభాతవార్త



అర్హత కలిగిన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జి.మాడు గుల మండలం సొలభం సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అర్హులకు లబ్ధి చేకూరుస్తుందన్నారు. ఇకే కొన్ని సంక్షేమ కార్యక్రమాలకు సంబంధిత ధృవపత్రాలు లేక అర్హత కలిగినప్పటికీ సంక్షేమ ఫలాలు అందుకోలేని వారిని గుర్తించిన ము ఖ్యమంత్రి వారికి అవసరమైన ధృవపత్రాలు జారీకి జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, తద్వారా వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ఆయా ప్రజలకు అవసరమైన ధృవపత్రాలను సచివాల యాల ద్వారా ఆన్లైన్ చేసి ఒక్క రోజులోనే అందించడం చారిత్రాత్మక విషయమని వివరించారు. ఈ జగనన్న సురక్ష పథకంలో గుర్తించబడిన 11 రకాల సేవలను లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా, అవినీతికి తావు లేకుండా అన్ని సేవలు అందించడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ఎంపిటిసి సభ్యురాలు డా.వెంకటలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన వారిలో 95 శాతం పైగా లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని, వివిధ కారణాల వల్ల లబ్ధి పొందలేకపోతున్న మిగిలిన ఐదు శాతం మందికి కూడా లబ్ధి చేకూర్చడానికే జగనన్న సురక్ష ద్వారా అవసరమైన ధృవపత్రాలు జారీ చేయటం జరుగుతుందని ఆ అవకాశాన్ని సద్వినియోగ పరచుకో వాలని కోరారు. మండల ప్రత్యేకాధికారి డిపిఆర్ఓ పి.గోవింద రాజులు మాట్లాడుతూ సోలభం మండల పరిధిలో గల పెదలోచలి సచివాలయ పరిధిలో 565 టోకెన్లు నమోదు కాగా 396 ఆన్లైన్ చేయడం జరిగిందని, 240 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని, అదే విధంగా వంతల సచివాల యం పరిధిలో 341 టోకెన్లు నమోదు కాగా 323 ఆన్లైన్ చేయడం జరిగిందని, 294 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని తద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో 534 ధృవపత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఈ నెల ఐదవ తేదీన సొలభం-1, గదుతూరు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపిడిఓ చంద్ర శేఖర్, ఎటిడబ్ల్యుఓ పాల్, సిడిపిఓ సువ ర్ణమ్మ, సర్పంచులు చిన్న కుమారి, హనుమంత రావు, జేసిఎస్ ఇన్‌చార్జ్ లెంకల కల్యాణ్, వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జడ్పీటిసి డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, సోలభం సర్పంచ్ ఐసారం హనుమంతరావు, మండల అధ్యక్షులు నుర్మని మత్స్యకొండం నాయుడు, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, జి.మాడుగుల ఎంపిటిసి మత్స్యరాస విజయకుమారి, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, ప్రచార కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ, నాయకులు గౌరువ చిరంజీవి నాయుడు, ప్రసాదం మత్స్యలింగం నాయుడు, తెడ్ల బాలరాజు, కన్వీనర్లు మీనాక్షి, సూర్య ప్రకాష్ నాయుడు, కన్వీనర్ పూజారి మహేష్, వాలంటీర్లు అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న అందరికీ పథకాలు అందాలి : అవంతి

భీమునిపట్నం, జూలై 3, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గం పరిధిలో గల వెల్లంకి, గంభీరం, మజ్జివలస పంచాయితీల లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా అవంతి చేతులు మీదుగా అర్హత ఉన్న లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికేట్‌లు అందిచ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల ఎంపిపిలు జెడ్పిటిసిలు వైస్ ఎంపిపిలు సర్పంచ్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ ఆటగాళ్లు జిల్లా సంఘంలో నమోదు చేసుకోవాలి


భీమునిపట్నం, జూలై 3, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో ఫుట్ బాల్ శిక్షకులు, రిఫరీలు, క్రీడాకారులు ఫుట్‌బాల్ సంఘంలో నమోదు చేసుకోవాలని జిల్లా ఫుట్‌బాల్ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా ఫుట్‌బాల్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, కార్యదర్శి అక్కరమాని చినబాబు తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల నూతనంగా ఎంపిక అయిన రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం మేరకు ఫుట్‌బాల్ క్రీడాకారులు, శిక్షకులు, రిఫరీలు (ఫుట్‌బాల్ సంఘాలు) జిల్లా సంఘంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల చేత సెల్ టవర్ పనులకు శంకుస్థాపన

### భవిష్యత్తుకు సాంకేతికత చాలా అవసరం దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, జూలై 3, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ దారేల గ్రామంలో నూతనంగా మంజూరైన బిఎస్ఎన్ ఎల్ సెల్ టవర్‌ను అక్కడ చదువుకునే విద్యార్థుల చేత సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి శంకుస్థాపన చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ సాంకేతికత భవిష్యత్తుకు చాలా అవసరమని చాలా పోరాటాలు వల్ల ఈ సెల్ టవర్‌ను ప్రభుత్వం శాంక్షన్ చేసిందని సెల్ టవర్ వల్ల విద్యార్థులకు ప్రజలకు, పంచాయితీ పరిధిలో పనిచేసే సిబ్బందికి చాలా ఉపయోగపడుతుందని, ఈ సెల్ టవర్ ప్రజలు ఉపయోగించుకోవాలని రేపటి బాలలే నేటి పౌరులు అందువలన ఈ సెల్ టవర్ పనులు ప్రారంభోత్సవాన్ని విద్యార్థుల చేత శంకుస్థాపన చేయించడం జరిగిందని సర్పంచ్ పాండురంగ స్వామి తెలియజేశారు. కార్యక్రమంలో సైట్ ఇంజనీర్స్ మణికంత, సందీప్, సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయితీ పరిధిలోని గ్రామాలభివృద్ధే ధ్యేయం



### పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు

అరకులోయ, జూలై 3, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయితీ పరిధిలోని 22 గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఆ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తెలిపారు. సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈవో రాజ్ కుమార్ అధ్యక్షతన తాంగులగుడ, శరభగుడ, కంతంబౌసుగుడ, నిసానిగుడ తదితర గ్రామస్తులతో గ్రామసభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ దాసుబాబు తెలియజేశారు. ఈ మేరకు పాలకవర్గం, పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజల సమ్మతితో పలు తీర్మానాలను చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, ఇతర ప్రధాన సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అలాగే పంచాయితీ పరిధిలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు. అదేవిధంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం స్థలముకు సంబంధించి తీర్మానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న పంచాయితీ ఉప సర్పంచ్ విజయ నిర్మల, ఎంపీటీసీ ఎల్ బి భీమరాజు, వార్డు సభ్యులు ఎల్‌బి కిరణ్ కుమార్, సహదేవ్, సోమరాజు, త్రినాథ్, శివ, అమ్మలు, సుబ్బమ్మ, శైలజ సుమిత్ర, కుమారి మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, విద్యుత్తు, రోడ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ దాసు బాబును కోరారు. మాజీ సర్పంచ్, శ్రీ వెంకన్న ఆలయ కమిటీ చైర్మన్ సమర్థి రఘునాథ్ మాట్లాడుతూ పెదలబుడు మేజర్ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఆదర్శ పంచాయితీగా తీర్చి దిద్దాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్ద ప్రసన్నకుమార్ మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు గురించి, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.భగత్‌రాం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు కాపుగంటి కృష్ణారావు, కొల్లా రమేష్ ప్రస్తుత ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎస్.అప్పలరాం, ప్రధాన కార్యదర్శి చందు పాడి, కమిటీ సభ్యులు, పంచాయితీ పరిధిలోని గ్రామాల ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనతో ప్రతి గడపలోనూ సంతోషం: శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, జూలై 3,ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సంక్షేమ సారధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గడపగడపలనూ సంతోషం వెల్లువిరుస్తోందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం సొలభం గ్రామ సచివాలయం పరిధిలోని సొలభం, బెల్లం గరువు, తోట్లగొంది గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 210 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రజలు భాగ్యలక్ష్మికి తెలియజేసినటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులకు ఆయా గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. శాసనసభ్యుల స్వయంగా తమ గ్రామాలకు విచ్చేసి తమ సమస్యలు తెలుసుకోవడం అనేది చరిత్రలోనే చూడలేదని స్థానికులు చెబుతుండడం ఎంతో సంతోషంగా ఉందని సందర్భంగా భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో గ్రామ గ్రామాల్లోనూ సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక అయిందని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులే స్వయంగా ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్న గొప్ప విషయంగా తెలిపారు. భారతదేశ చరిత్రలోనే ప్రజల చేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు స్వయంగా గడపగడపకు తిరిగి సమస్యలు పరిష్కరించడం అనేది ఇదివరకు ఎన్నడూ చూడలేదని తెలిపారు. ఇప్పుడు ప్రజల ముంగిటికే పాలనను తీసుకొచ్చారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనితోపాటు అర్హత ఉండి కూడా ధృవీకరణ పత్రాలు లేక సంక్షేమ పథకాలు పొందని వారి కోసం ప్రత్యేకంగా సర్టిఫికెట్లను అందజేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా తీసుకొచ్చిన విషయాన్ని తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఐసారం హనుమంతరావు, మండల అధ్యక్షులు నుర్మని మత్స్యకొండం నాయుడు, మండల కన్వనర్ లంకెల కళ్యాణ్, జి.మాడుగుల ఎంపిటిసి మత్స్యరాస విజయకుమారి, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, ప్రచార కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ, నాయకులు గౌరువ చిరంజీవి నాయుడు, ప్రసాదం మత్స్యలింగం నాయుడు, తెడ్ల బాలరాజు, కన్వీనర్లు మీనాక్షి, సూర్య ప్రకాష్ నాయుడు, కన్వీనర్ పూజారి మహేష్, వాలంటీర్లు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన బాలికల వసతి గృహం వద్ద నిబంధనకు విరుద్ధంగా ఉన్న మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలి : మాజీ జిసిసి చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్



నర్సీపట్నం, జూలై 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీలోని దనిమి రెడ్డి వీధిలో గిరిజన బాలికల వసతి గృహం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్ నర్సీపట్నంలోని ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఆర్డీవో జయరాంకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆర్డీవో జయరాం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన బాలికలు ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ హాస్టల్ నందు ఉండి చదువుకుంటున్నారని వారి హాస్టల్‌కి దగ్గరగా ఈ మద్యం షాప్ ఏర్పాటు చేయడం వల్ల ఆకతాయిలు ఆగడాలు ఎక్కువయ్యాయని దానివల్ల బాలికలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో ఈ షాప్‌పై ఆర్‌డిఓకి స్పందనలో పిర్యాదు చెయ్యగా ఎంక్వైరీ చేయడం జరిగిందని ఎక్సైంజ్ ఆఫీస్ వారు వచ్చి 100 మీటర్ కంటే లోపుగా నిబంధనలకు విరుద్ధముగా ఈ షాపు పెట్టడం జరిగిందని దీన్ని తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇది జరిగి 20 రోజులు అయినా సరే ఎటువంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి ఈరోజు మా గిరిజన తరఫున మేము వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ షాపు వెంటనే తొలగించకపోతే విద్యార్థినుల తల్లిదండ్రులతో పాటు ఎక్సైంజ్ ఆఫీస్ ముందు ధర్నా చేసిపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు.

## షిరిడి సాయిబాబాను దర్శించుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల గణేష్

నర్సీపట్నం, జూలై 3, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీలోని అభిద్ సెంటర్లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా గుడిలోని గురు పౌర్ణమి మహోత్సవాల సందర్భంగా ఈరోజు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల గణేష్ దేవాలయం నందు బాబాను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాలువ కప్పి పూర్ణ కుంభంతో బాబా గుడిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్‌తో పాటు నర్సీపట్నం మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన శ్రీను, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు విశేషమైన స్పందన




### పాల్గొన్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల గణేష్

నర్సీపట్నం, జూలై 3, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ 15 వార్డులో సోమవారం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి, విశేషమైన స్పందన లభించింది. గడప గడపలో మహిళలు హారతులు పట్టి, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌కు స్వాగతం పలికారు. కొందరు తమ ఇంటిలోకి ఆహ్వానించి ఆనందపడ్డారు. పలుచోట్ల ప్రజలు సమస్యలను వివరించారు. మరికొన్నిచోట్ల జగనన్న నవరత్న పథకాల ద్వారా, తమకు అందుతున్న పథకాలను ఎమ్మెల్యేకి వివరించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. 15వ వార్డు ఎరుకల వీధిలో ఇప్పటికీ పూరి గుడిసెలో నివాసం ఉంటున్న, 13 కుటుంబాలకు వారికి, వారు నివసిస్తున్న ప్రాంతంలోనే, పక్కా ఇల్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గణేష్ హామీ ఇచ్చారు. అలాగే మీ నివాస ప్రాంతానికి వచ్చే మట్టి రోడ్డును, సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మంచినీటి కొళాయి వేయిస్తామని అభయం ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పల నాయుడు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమ రాన శ్రీను, 15 వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లి దొర, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకవరపు శారద, 23వ వార్డు ఇంచార్జ్ అన్నపూర్ణ, 27వ వార్డు ఇంచార్జ్ వరలక్ష్మి, టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏక శివ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, టౌన్ ఎస్ఐ సుధాకర్‌రావు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానపు వెలుగులు ప్రసాదించేది గురువు

భీమునిపట్నం, జూలై 3, ప్రభాతవార్త



గురు పౌర్ణమి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం కళాశాల నందు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఇంచార్జ్ ప్రధాన చార్యులు ఎల్.సుధాకర్ ప్రసంగిస్తూ అజ్ఞా నాన్ని తొలగించి విజ్ఞానపు వెలుగులు ప్రసాదించే గురువు స్థానం అద్వితమైనది విశిష్టమైనదని తెలిపారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులను ఉద్దేశించి గురు పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరు ఉన్నత విలువలను పాటించాలని మంచి విలువలతో కూడిన విద్యా బోధనలు చేసి సమాజాన్ని ఉద్ధరించే విశిష్ట బాధ్యత అందరిపై ఉందని పునరుద్ఘాటించారు. అనంతరం చాత్రోపాధ్యాయులు కళాశాల సిబ్బందిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు త్రినాధ రావు అల్లావుద్దీన్ మాధవి హరిణి తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎంవీవీఎస్ మూర్తి 85వ జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం, జూలై 3, ప్రభాతవార్త

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివంగత నేత గీతం యూనివర్సిటీ వ్యవస్థాపకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డా.మతకుమిల్లి వీర వెంకట సత్యనారాయణ మూర్తి (ఎంవివి ఎస్ మూర్తి) 85వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఒకటో వార్డు పార్టీ అధ్యక్షులు తమిన సూరిబాబు, మూడో వార్డు జనరల్ సెక్రెటరీ లోడగల నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు మారోజు సంజీవ్ కుమార్, నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ మూడో వార్డు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, సెక్రటరీ కంచర్ల కామేష్ ఒకటో వార్డ్ యువత అధ్యక్షులు గరే సదానంద, మూడో వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొక్కిరి అప్పన్న, యూనిట్ ఇంచార్జ్ చురకల రమణ, ఎక్స్ ఎంపిటిసి లోడగల వెంకటరావు, టిఎన్‌టియుసి నాయకులు వియ్యపు పోతురాజు, ఒకటో వార్డ్ ఎస్సీ సెల్ నాయకులు తాటిపూడి అప్పలరాజు సుబ్బు, సర్తరప్పు చిన్న, దండి వెంకటేష్ నియోజకవర్గ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలే కీలకం

### దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

ముంచంగిపుట్టు, జూలై 3, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీ జంగంపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతనికి నాయకులు కార్యకర్తలే కీలకమని రాబోయే 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయిడు ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యాంగా గ్రామాలలో ప్రచారం చేయాలనీ వైసీపీ ప్రభుత్వం వైపాళ్యలను ప్రజల్లో ప్రచారం చేయాలనీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ అడికటియ తిరుపతి రావు, మండల ఉపాధ్యక్షులు సామల బాబ్జి, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి కిల్లో సన్యాసమ్మ, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్ మాజీ సర్పంచ్ కిరసాని లైచోన్, మాజీ మండల అధ్యక్షులు నిలకంఠ పాత్రో, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మజ్జి చిన్ని బాబు, టీడీపీ నాయకులు కిల్లో లైకోన్ కావర్ల మన్మధరావు, కూడా సుబ్రహ్మణ్యం,చెండా గోపాల్,జరల్లోయ్ మధు, కిల్లో గోపాల్, లోకేష్, చెండా బాపూజీ, భోగడతాయ్ గోపాల్, మండి ప్రభాకర్, కుమ్మరిపుట్టు నాగేష్, సోమారన్న, చిన్ని, సుకంజి, జంగంపేట లక్ష్మణ్, రాజు, రామో, వెంకటరమణ, పూజారి త్రినాధ్, రామమూర్తి, పాంగి నారాయణ, కీరసని దొంబు, సుభాష్ కిరణ్, మండి కిషోర్ కుమార్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

చోడవరం, జూలై 3, ప్రభాతవార్త

ఆషాడ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రావికమతం మండలం కొత్తకోట గ్రామంలో గల షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలకు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భీశెట్టి సత్యవతి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిని వైస్సార్సీపీ నాయకులు సాదరంగా ఆహ్వానించి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. అనంతరం గౌరవ ఎంపీని గ్రామవైస్సార్సీపీ నాయకులు అందజేసి సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ దేవా, నూకేశ్వర రావు, నానాజీ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష జనానికి రక్ష : డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, జూలై 3, ప్రభాతవార్త



ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎటువంటి ఇబ్బందులు ఎదురవకోకూడదన్న ఒక ఆశయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష జనానికి రక్షణ అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. సోమవారం మాడుగుల మండలం ఆవురువాడ సచివాలయం పరిధిలో గల ఏ వీరనారాయణ గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మొత్తం 11 సేవలకు గాను ఈ గ్రామంలో 600 మందికి వారికి కావలసిన వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రి మాట్లాడుతూ ఇంటి ముంగిటికే ప్రభుత్వ సేవలో అందించే విధానాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని చెప్పారు. కాబట్టి ప్రజలు కూడా అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. ఎంపీపీ రామధర్మజ, ఎంపీడీవో మీనా కుమారి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో కానరాని కష్టాలు : డిప్యూటీ సీఎంతో అవురువాడ గ్రామస్తులు




మాడుగుల, జూలై 3, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు కష్టాలు కనిపించకుండా పోయాయని, సంక్షేమ పథకాలు అమృతంలా ఉన్నాయని గ్రామస్తులు కొనియాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగుల మండలం ఆవురువాడ సచివాలయం పరిధిలోని శివారు గ్రామలైన సంగ్యం, సీత బంధం, ఏ.వీరనారాయణం, చిన గౌరుగడ్డ, తుమ్మవాని పాలెం, పెద్ద గోరుగడ్డ, కొండవీది, అనుకూరు, పెద్ద శారాడ చిన్న శారాడ, కాగితలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుతో ఆయా గ్రామస్తులు ఆనందంగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు ఎంతో అండగా ఉంటూ సంతృప్తినిస్తున్నాయని మంత్రితో చెబుతూ కొనియాడారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల తమ బ్రతుకులలో కాకుండా కానరాకుండా పోయాయని, వృద్ధాప్యంలో అందుతున్న పింఛను ద్వారా ఒకరిపై ఆధార పడకుండా బ్రతుకు సాగిస్తున్నామని, వాలంటీర్ గడప వద్దకే వచ్చి నగదు అందజేయడం సంతోషంగా ఉందని, మారుమూల గ్రామాలకు రోడ్లు, మంచినీరు, పరిపాలన వ్యవస్థ మెరుగుపరచడం, పిల్లల విద్య విధానంలో విప్లవాత్మకమైన మార్పులు పై గ్రామస్తులు ముత్యాల నాయుడుతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి ఆదర్శ ముఖ్యమంత్రి పాలన కొనసాగాలంటే మీరంతా జగనన్నకు అండగా నిలవాలని కోరుతూ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించి, సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం శరభన్నపాలెం నుండి కాగిత మీదగా పెద్ద శారాడ వరకు 1.85 కోట్ల రూపాయలతో నిర్మించిన, 3.30కి. మీటర్ల పొడవైన తారురోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఏ.వీరనారాయణ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 14.62 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. జగనన్న సంక్షేమ పథకాలను విద్యార్థులు వివరించారు, సంక్షేమ పథకాలపై విద్యార్థులను ప్రశ్నించారు, సరైన సమాధానాలు చెప్పిన బాలికకు రూ.500 బహుమతిగా మంత్రి అందజేశారు. పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను మంత్రి పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజెసి, చిన్నారులకు అన్న ప్రసాన చేయించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించి, ప్రభుత్వ పరంగా అన్నీవిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పెద్ద గౌర్రెగడ్డ, కొండవీది గ్రామాల్లో నివాసం ఉంటున్న ప్రజలు బ్రిడ్జ్ నిర్మాణం కోసం మంత్రిని వేడుకోగా మంత్రి స్పందించి ఈ బ్రిడ్జ్ నిర్మాణం శాంక్షన్ లో ఉన్నదని, ఉగాది నాటికి బ్రిడ్జ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కొండ వీధిలోని పోతు రాజుదేవాలయానికి ఆర్థిక సహాయం చేశారు. మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఊరుకోటి అప్పారావు, ఎంపిపి వి రామధర్మజ, వైస్ ఎంపిపి టీవీ రాజారాం, సర్పంచ్ త్రిమూర్తులు దొర, ఎంపిడిఒ మీనా కుమారితో పాటు మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సత్వరమే ఉచిత సేవలు : ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు

మాడుగుల, జూలై 3, ప్రభాతవార్త



మాడుగుల మండలంలోని వీరనారాయణం, చీడికాడ మండ లంలోని అర్జునగిరి సచివాలయల్లో అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సోమవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని, సచివాలయం పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించే వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాల సమస్యలు, సర్టిఫికెట్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడు లబ్ధి పొందేలా చూసి, ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకూడదని, ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాలు లేదా ప్రభుత్వ పత్రాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. అనంతరం కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ వంటి పలు రకాలైన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయా మండలాల ఎంపిపిలు, జెడ్పీటీసీలు, ఎమ్మార్వోలు, ఎంపిడిఓలు సచివాలయ కన్వీనర్లు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్

రాజాం, జూలై 3, ప్రభాతవార్త

రాజాం తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మండలంలోని కొండంపేట గ్రామంలో ఖాళీ స్థలం సర్వే నిర్వహించేందుకు సర్వేయర్ చంద్రరావు 30వేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు సలాది రాందాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో సోమవారం బాధితుడి నుంచి సర్వేయర్ రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రైడ్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# దొంగే... దొంగ అన్నట్లు టీడీపీ నాయకుల తీరు

## రెండు నెలల్లో అంబటి సత్రం -కొత్తపేట రహదారి పనులు -మౌలిక సదుపాయాల కల్పన మా హయాంలోనే - ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల

విజయనగరం కార్పొరేషన్, జూలై 3, ప్రభాతవార్త



దొంగే...దొంగ, దొంగ అని అరిచిన చందంగా తెలుగుదేశం పార్టీ నాయకుల తీరు ఉందని ఎపి శాసన సభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ఎద్దేవా చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. టిడిపి హయాంలో చేయలేక, చేతులెత్తేసిన పనులను సైతం అభ్యంతరాలను పరిష్కరిస్తూ అడ్డంకులను అధిగమిస్తూ తాము పూర్తిచేసుకుని వస్తున్నామని వెల్లడించారు. పలు కారణాలతో కొన్నేళ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయిన అంబటి సత్రం కూడలి-కొత్తపేట నీళ్ల ట్యాంకు వరకు రహదారిని సోమవారం స్వయంగా ఆయన పరిశీలించారు. రహదారి మొత్తంనడిచి పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.నగరంలో మౌలికసదుపాయాల కల్పన తమ హయాంలోనే జరిగిందని వివరించారు. తాగునీటి సమస్యను పరష్కరించామని, మురుగు నీటి వ్యవస్థను మెరుగు పరిచామని అన్నారు. మారుమలూ ప్రాంతాలకు సైతం రహదారులను వేశామని అన్నార. కంటోన్మెంట్ నుంచి కలెక్టరేట్, మయూరి జంక్షన్ నుంచి బాలాజీ, అర్ అండ్ బి నుంచి పాల్ నగర్,బాలాజీ నుంచి గంటస్థంభం తదితర చోట్ల పనులుచేపట్టామని అన్నారు. కొన్ని చోట్ల పనులు పూర్తయ్యాయని అన్నారు. అంబటి సత్రం నుంచి కొత్తపేట రోడ్డుకు సంబంధించిన పైల్ ఆర్థిక శాఖ వద్ద సిద్ధంగా ఉందని అన్నారు. రెండు నెలల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు వెళ్తామని చెప్పారు. గడప గడపలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు వెళ్తున్నామని కోలగట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయయాదవ్, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వివి రాజేష్, జోనల్ ఇన్‌చార్జ్‌లు ముచ్చు శ్రీనుయాదవ్, ముద్దాడ మధు,అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు,పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి

## నూతన ప్రజారోగ్య అధికారి డా.సాంబమూర్తి



విజయనగరం కార్పొరేషన్, జూలై 3, ప్రభాతవార్త

ప్రజా సహకారంతో నగరంలో సంపూర్ణ పారిశుధ్యానికి కృషి చేస్తానని నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి అన్నారు. సోమవారం ప్రజారోగ్య అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సహకారంతో సిబ్బంది సమన్వయంతో నగరంలో మెరుగైన పారిశుద్యానికి కృషి చేస్తానని అన్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల నియంత్రణకు చర్యల చేపడతామని అన్నారు. వర్షాకాలంలో దోమల నివారణకు అవసరమైన అన్ని విధానాలను అవలంబిస్తామని అన్నారు. చెరువల్లో కుంటల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్, మందుల పిచ్‌కారీ వంటివి యుద్ధప్రాతిపదికన చేపడతామని అన్నారు. మెరకముడిదాం పిహెచ్‌సి నుంచి బదిలీ పై స్థానిక ప్రజారోగ్య అధికారిగా బాధ్యతలు చేపట్టారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో సంపూర్ణ పారిశుద్య విధానానికి నూతన ఒరవడితో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్య పర్యవేక్షకులు బాలకృష్ణ,సాల్మన్‌రాజు, పర్యావరణ ఇంజినీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శారదాపీఠంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

రేగిడి, జూలై 3, ప్రభాతవార్త



మండలం ఖండ్యాం గ్రామంలో శ్రీశారదా పీఠంలో పీఠం వ్యవస్థాపకులు రుద్రకోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా రుద్ర కోటేశ్వరశర్మ మాట్లాడుతూ ఈ గురుపరంపరలకు వ్యాస మహర్షి మొట్టమొదటి గురువు అని వారిని అనుసరిస్తూ వారి అడుగుజాడల్లో ఆదిశంకరాచార్యులు ఈ గురుపరంపరని మనుగడలోకి తీసుకు వస్తూ నాలుగు దిక్కుల నాలుగు పీఠాలను స్థాపించారని ఈ నాలుగు పీఠాలే నాలుగు వేదాలని గుర్తు చేశారు. వ్యాసమహర్షి జ్ఞానాన్ని బోధించిన రోజు అని తెలిపారు. శ్రీశారదాపీఠంలో నిర్వహించిన ఈ గురుపూర్ణిమ వేడుకలకు హైదరాబాద్, విజయవాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, రాయపూర్, భువనేశ్వర్, ఇతర జిల్లాల నుంచి పలువురు రుద్ర కోటేశ్వర శిష్య బృందం హాజరై గురువరు ్యలు రుద్ర కోటేశ్వరశర్మకు పాదపూజ కార్యక్రమం నిర్వహించి గురువు ఆశీస్సులు పొందారు. పాద పూజ అనంతరం రుద్రకోటేశ్వ రశర్మ దంపతులకు దంపతిపూజ నిర్వహించి అనంతరం దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. గురుపూర్ణిమ వేడుకల్లో భాగంగా శ్రీశారదాపీఠంలో రుద్ర కోటేశ్వరశర్మ శిష్య బృందంతో లఘు శ్రీచక్రార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులు హాజరై తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా రుద్రకోటేశ్వర శిష్య బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవులపై దాడులు ఆపాలి

వీరఘట్టం, జూలై 3, ప్రభాతవార్త

వీరఘట్టం మండల కేంద్రంలో సోమవారం రాత్రి తెలుగు ఆధ్వర్యంలో బాపిస్తూ దేవాలయం ఆధ్వర్యంలో క్రైస్తవులపై దాడులు ఆపాలని ర్యాలీ నిర్వహించారు.

# బ్రహ్మంగారి ఆలయ అభివృద్ధికి కృషి

## కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, మహేశ్వరి దంపతులు

నెల్లిమర్ల, జూలై 3, ప్రభాతవార్త



నెల్లిమర్లలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి తన జీవితాంతం విద్యుత్ బిల్లులు తానే చెల్లిస్తానని నగర పంచాయితీలోని 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ వెల్లడించారు.ఆ ఆలయాన్ని తన సతీమణి, వైసిపి నాయకురాలు మహేశ్వరితో కలిసి సోమవారం సందర్శించారు. బ్రహ్మంగారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుడు మణిబాబు నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహక కమిటి ప్రతినిధులు రామాచారి మాస్టారు, కొండపల్లి రమణలతో కలిసి ఆలయ నిర్వహణ పరిస్థితులను ఆరా తీశారు. ఆలయానికి ఆర్థిక వనరులు పెద్దగా లేకపోవడంతో నిర్వహణ కష్టమవుతుందని చెప్పడంతో వెంటనే కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, మహేశ్వరి దంపతులు స్పందించారు. వందల ఏళ్ల క్రితమే కాలజ్ఞానం పేరిట పుస్తకం రాసి భవిష్యత్తును అంచనా వేసిన మహానుభావుడు, దైవ సమానుడు వీరబ్రహ్మంగారు అని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రధానంగా ప్రతి నెలా వచ్చే విద్యుత్ బిల్లును ఇక నుంచి తామే చెల్లిస్తామని ప్రసాద్, మహేశ్వరి వివరించారు. దీంతో ఆలయ కమిటి ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాచారి మాస్టారు, కొండపల్లి రమణలతో పాటు ప్రతినిధులు ముంతా ప్రసాద్, అరటికట్ల బాబు, కొండపల్లి అప్పారావు, పెదగాడ రాజారావు, గానుగుల అప్పలాచారి తదితరులు పాల్గొన్నారు

# అమ్మఒడిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కడుబండి

వేపాడ, జూలై 3, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు శృంగవరపుకోట ఎంఎల్‌ఎ కడుబండి శ్రీనివాసరావు కోరారు. సోమవారం వేపాడ మండలం వల్లంపూడి ఉన్నత పాఠశాలలో అమ్మఒడి మండల స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు చినరామునాయుడు, ఎఎంసి చైర్మన్ మూకల కస్తూరి, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పారావు, పంచాయితీ రాజ్ జోనల్ ఇన్‌చార్జ్ మెరపల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, ఎన్‌ఆర్‌ఇడి క్యాప్ డైరెక్టర్ సిహెచ్ పద్మావతి,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, వైసిపి నాయకులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

విజయనగరం, జూలై 3, ప్రభాతవార్త

వివిద సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులకు ఆయా ప్రభ్వుశాఖల ద్వారా సంతృప్తికర పరిస్కారానికి చేపట్టిన చర్యలుపై ఆయా శాఖల అధికారులు సిబ్బంది స్వయంగా అర్జిదారులను కలసి వివరించడం ద్వారా సంతృప్తి పరచవచ్చుని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పేర్కొన్నారు. దీనివల్ల సంబందిత సమస్యను పరిష్కరించలేనప్పట్టికి కొంత కాలవ్యవదిలో ఆమస్య పరిస్కారం అవుతుందని నమ్మకం అర్జీదారులలో ఏర్పడి ఆర్జీల పరిస్కారంపై సంతృప్తి వ్యక్తం చేసే ఆవకాశం ఉంటుందని అన్నారు. జగనన్నకు చెబుతాం పరిస్కారంలో భాగంగా గతవారంలో ఆర్జీదారులనుంచి అసంతృప్తి వ్యమైన వినతులుపై జిల్లా కలెక్టర్ , జేసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అధికార్లు తో సమిక్షించారు.వినతులు పై పూర్తిస్థాయి లో దరా ్యప్తుచేయకుండా తగిన చర్యలు పూర్తి కాకుండా మూసివేయవద్దని స్పష్టం చేసారు. గ్రానైట్‌లీజులను అక్రమంగా కేటాయించారంటూ వచ్చిన వినతి పై గనులు,రెవిన్యూ, జలవనరులు, సర్వేవిభాగం అధికార్లు సంయుక్తంగా విచారణ చేపట్టి నేవిదిక అందించాలని ఆమె ఆదేశించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, విద్యుత్ సాంఘికసంక్షేమ, గృహ నిర్మాణం, గనులు, ఏపివివిపి, పంచాయితీ రాజ్, పోలీస్, రిజిస్ట్రేషన్లు, డ్వ్యామా, మహిళా శిసుసంక్షేమ వాఖలకు సంభందించి అస్పృప్తి వ్యక్తమైన వినతులు పై శాఖలు అధికార్లు వివరణ అడిగారు. జగనన్నకు చెబుతాం 217వినతులు కలెక్టర్ వద్ద నిర్వహించిన వినతులు వివిద వర్గాల ప్రజల నుంచి ,అందాయి. రెవెన్యూ శాఖకు సంబందించిన సమస్యలుపై అత్యధికంగా 142వినతులు అందాయి. పంచాయితీ రాజ్ శాఖకు సంబందించి 15,గృహనిర్మాణంకు 11, గ్రామ వార్డు సచివాలయ శాఖకు 25, మున్సిపల్ 9, వైద్యఆరోగ్యశాఖ 5,జిల్లా ఆసుపత్రులు 3,డిఆర్‌డిఎకు సంభందించి 7, వినతులు అందాయి,జిల్లా యంత్రాంగం దీనిపై చర్యలుతీసుకొనున్నారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్

విజయనగరం, జూలై 3, ప్రభాతవార్త

రిజర్వుభ్యాంకు ఆఫ్‌ఇండియా జిల్లా స్థాయిలోపాఠశాల విద్యార్దులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలగా నిలిచిన ఎపి మోడల్ స్కూల్ బొగాపురం విద్యార్దులు జి తరుణ్, కె తరుణ్‌లను కలెక్టర్ అభినంనందించారు. విశాఖలో జరిగే రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో జిల్లాకు ప్రాతినిద్యం వహిస్ధారని డిఇఓ లింగేశ్వర రెడ్డి వివరించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు నమోదు సర్వే

విజయనగరం, జూలై 3, ప్రభాతవార్త

మిషన్ గ్రాస్ ఎన్రోల్మెంట్, రేషియోక్రింద 1వ తరగతి నుండి 10వతరగతివరకు విద్యార్దులు నమోదు శతశాతం జరగాలని కలెక్టర్ తెలిపారు. 2005నుంచి 2018లోపు జన్మించిర వారందరిని వాలంటీర్ యాప్‌ద్వారా సర్వే చేయాలని అన్నారు. ఇప్పటి వరకు 43శాతం పూర్తిఅయిందని మిగిలిన వారని 15వతేదీ లోగా సర్వే పూర్తి కావాలని చూచించారు. 6వ తరగతి నుండి 7వతరగతికి , 10వతరగతి నుండి 11వ తరగతికి చేరే విద్యార్దులను తప్పని సరిగా సర్వే చేయాలని అన్నారు. ఎంఇఓలు , ప్రధానోపాద్యాయులు, వీరిని తదుపరి తరగతలులలో శాతశాతం నమోదు అయ్యిలా చూడాలని అన్నారు. అదే విదంగా బధిలీపై వచ్చే కొత్తగా చేరిన వారి వివరాలను హెచ్‌ఎంలు , ఎంపిడిఒలకు ,ఎంఇఓలకు అందజేయాలని అన్నారు. ప్రతీ విద్యార్థి ఎక్కడ చదువు చున్నది నమోదు కావాలని అన్నారు. జిల్లా అధికార్లుతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు.

# ఎట్టకేలకు కురిసిన వర్షంతో రైతుల్లో హర్షం



వంగర, జూలై 3, ప్రభాతవార్త

వంగర మండలంలో వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. సోమవారం సాయంత్రం వర్షం కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్ వరి సాగుకు సిద్దమవుతున్నారు. మండలం మొత్తం పైన ఈ రోజు వర్షం కురిసింది. వర్షం పడడంతో రైతులు వరి విత్తనాలు చల్లడానికి సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే వరి నారు మళ్ల సిద ్ధం చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచి వరి విత్తనాలు చల్లి వరి నారుమళ్ల తయారు చేసి నారు ఉడుపునకు అందే వరకు అవసరమైన జాగ్రత్తలు తీసుకుని అనంతరం దమ్ముకు సిద్ధం కానున్నారు. మండల ం మొత్తం పైన 29 గ్రామ పంచాయతీల్లో గల 38 గ్రామాల్లో సుమారు 13000 పైగా పల్లపు భూమిలో వరి సాగు చేయనున్నారు. మండలంలో తోటపల్లి కుడి కాల్వ ఆయకట్టు పరిధిలో సుమారు 12 గ్రామాలకు సంబంధించి సుమారుగా నాలుగు వేల పై గా ఆయకట్టు భూములకు సాగు నీరు అందించవలసి ఉంది. అంతే కాకుండా సువర్ణ ముఖీ కాల్వ నుంచి ఐదు, ఆరు గ్రామాలకుసహా నీరు అందించవలసి ఉంది. అంతే కాకుండా సువర్ణ ముఖీ కాల్వ నుంచి ఐదారు గ్రామాలకు పెదంక్లాం కాల్వ నుంచి ఐదు గ్రామాలకు సహా నీరు అందించాల్సి ఉంది.మద్దువలస కుడి ప్రధాన కాల్వ నుంచి సుమారుగా 2500 వరకు నాలుగు గ్రామాల పంట పొలాలకు సాగు నీరు అందించాల్సి ఉంది. అయితే ఇంత వరకు ఇటు తోట పల్లి, అటు మద్దువలస, ఎస్‌ఎస్ చానల్ నుంచి పెదంక్లాం కాల్వ నుంచి ఇంత వరకు సాగు నీరు అందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి : డిప్యూటీ సీఎం రాజన్న దొర

మెంటాడ, జూలై 3, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు, స్తానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోసోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పథకాలను లబ్దిదారులకు చేర్చే బాధ్యత అధికారులదేనని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఇందులో వలంటీర్ల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను అందించాలని ఆయన సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ అద్యక్షుడు రెడ్డి సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు రెడ్డి రాజఅప్పలనాయుడు, జెడ్‌పిటిసి అధికార ప్రతినిధి, వైస్‌ఎంపీపీలు , అధికారులు పాల్గొన్నారు

# మందరాడలో ఘనంగా గురుపౌర్ణమి దినోత్సవం

సంతకవిటి, జూలై 3, ప్రభాతవార్త



గురు పౌర్ణమి ఆవశ్యకత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని వికాస తరంగిణి సెంట్రల్ కమిటి అధ్యక్షులు టిటివి రమణ మూర్తి (బుస్కీ మాస్టర్) అన్నారు. గురుపౌర్ణమిని పురస్క రించుకుని మండలంలోని మందరాడ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన గురుపౌర్ణమి విశిష్టతను విద్యార్దులకు వివరించారు.ఆధ్యాత్మిక జీవనం, గురువులను ఎందుకు సత్కరించాలన్న విషయాలపై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గడే అప్పలనాయుడును వికాస తరంగిణి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉరిటి రవిశంకర్,ఉపాద్యాయులు, వికాస తరంగిణి రాజాం శాఖ ముఖ్య సమన్వయ కర్త అమనాన నీలకంఠం, వాకచర్ల పైడిరాజు, మహంతి సత్యనారాయణ, అమనాన లలిత, పద్మశ్రీ మన్మధ తదితరులు పాల్గొన్నారు.

# వంద రూపాయలు ఇస్తేనే వారానికి 16 వందలు కొట్టుబాటు

కోటబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న వేతనదారులు వారానికి ఒక్కొక్క వేతనదారు క్షేత్ర సహాయకునకు వంద రూపాయలు సమర్పించుకుంటూనే వారిని 1600 రూపాయలు కిట్టుబాటు ఉంటుందని ఈ మేరకు ఆ మొత్తానికి వసూళ్లకు పాల్పడుతన్నాడని ఆ గ్రామానికి చెందిన వేతనదారులు వి.రామారావు, బి.మహాలక్ష్మి, బి.మీనాక్షి, ఎం.కాంతమ్మ, తదితరులు ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ఆయనకు వారు ఆ ఫిర్యాదు అందజేశారు. ఎస్సీలకు పని కల్పించకుండా బిసిలకు మాత్రమే పని కల్పిస్తున్నాడని ఇటీవల గ్రామంలో జరిగిన సామాజిక తనిఖీ గ్రామసభ ముందురోజు దండోరా వేయాల్సి ఉండగా దండోరా వేయలేదన్నారు. 2020-21 సంవత్సరంనకు సంబంధించిన వేతనదారులకు కొన్ని వారాల పాటు ఇంత వరకు వేతనాలు అందలేదన్నారు. తనిఖీ బృందం వెనుక ఎఫ్‌ఎ తండ్రి ఉండి వేతనదారులు తమ సమస్యలను తనిఖీ బృందానికి చెప్పుకునేందుకు వీలు లేకుండా చేశారన్నారు. అలాగే గ్రామంలో నివాసం లేకుండా సుదూర ప్రాంతాల్లో ఉన్న వారికి మేట్లు భర్తలకు, కుటుంబ సభ్యులకు పనికి రాకుండా మస్టర్లు నమోదు చేస్తున్నారని దీనిపై దర్యాప్తు జరిపి తగు న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.



పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# తల్లికి వందనం ద్వారా రూ.15వేలు లబ్ధి

కోటబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త



మహానాడులో ప్రకటించిన తెలుగు దేశం పార్టీ మినీ మేనిఫెస్టో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం ద్వారా 15వేల రూపాయలు లబ్ధి చేకూరునుందని టెక్కలి శాసన సభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కన్నేవలస చుట్టుగుండం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ నిధి మహాశక్తి ద్వారా ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 18000 రూపాయలు లబ్ధి, రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సాయం కాకుండా ప్రతి రైతుకు 20వేల రూపాయల లబ్ధి తదితర విషయాలు రైతులకు యువకులకు వివరించారు. ఈ పర్యటనలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, సర్పంచ్ రావాడ రాజేష్, శ్రీను, గుండ లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

# ఉషోదయ సేవలు అద్భుతం : ఎమ్మెల్సీ నర్తు రామారావు



కవిటి, జూలై 3, ప్రభాతవార్త

ఉషోదయ యువజన సేవా సంఘం సేవలు అద్భుతం, అమోఘ మంటూ ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. సోమవారం కవిటి మండల కేంద్రంలో స్థానిక ఉషోదయ యువ జన సంఘం ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి రాగోలు వారి సౌజన్యంతో నిర్వహించబడిన గుండెవ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అందుకు సంబంధించి అవసరమైతే ఆపరేషన్ కూడా ఏర్పాట్లు చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ ఉషోదయ యువజన సంఘం కవిటి గత 30ఏళ్ల కాలంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి జిల్లాకే తలమానికంగా నిలుస్తున్నారని భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మరియు సామాజిక సేవల్లో నిమగ్నమై సేవలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి అనేక నిధులు వెచ్చిస్తూ విద్య, వైద్యం ఆయన రెండుకళ్లుగా భావిస్తున్నారని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్, ఉషోదయ సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఉషోదయ మాజీ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగి త్రివిక్రమరావు, వైసీపీ నేతలు పిన్నింటి జయరాం, బెందాళం రమణమూర్తి, మొగిలిపురి నాగేశ్వరరావు, స్థానిక డాక్టర్లు రాంజీ, సతీష్, జెమ్స్ ఆసుపత్రి ఎఓ చిన్నారావుతో పాటు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 223 మంది రోగులు పాల్గొని ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం మరింత విశేషం.

# పారాపురం రేషన్ డిపోలో విజిలెన్స్ అధికారులు దాడులు

కొత్తూరు, జూలై 3, ప్రభాతవార్త



మండలంలోని పారాపురం రేషన్ డిపోలో జరిగిన అవకత వకలపై వచ్చిన అను మానాలపై సోమవారం విజిలెన్స్ ఎస్సై బి.రామారావు ఆకస్మిక దాడులు జరిపారు. ఈ దాడుల్లో 53.85 క్వింటాళ్ల బియ్యం, 500 గ్రాముల పంచదార ప్యాకెట్లు ఉండవలసిన స్టాకులో తక్కువ ఉన్నట్లు తనిఖీల్లో నిర్ధారణ జరిగిందని కొత్తూరు సివిల్ సప్లయ్ డీటీ ఆర్.రవి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ నేపథ్యంలో పారాపురం డీలర్ ఉర్జాన త్రినాధరావు వద్దనున్న ఈ పాస్ మిషన్ మరియు డిపోలో ఉన్న స్టాకును అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇదే విషయమై డీలర్ ఏమైనా చర్యలుంటాయా అన్న ప్రశ్నకు ఈ కేసు జాయింట్ కలెక్టర్ పరిధిలో ఉంటుందని తదుపరి చర్యలు జాయింట్ కలెక్టర్ తీసుకుంటారని సమాధానమిచ్చారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్సై బి.రామారావు వెంట సివిల్ సప్లయ్ డిటి ఆర్.రవి, పారాపురం విఆర్వో నారాయణరావు, విజిలెన్స్ సిబ్బంది, డిలర్, ఉర్జాన త్రినాధరావు, వాలంటీర్ యజ్జల వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# 6న ధర్నా విజయవంతం చేయండి



నరసన్నపేట, జూలై 3, ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఈ నెల 6న జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు తెలిపారు. నరసన్నపేటలో విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు. ఆర్‌బికె కేంద్రాల్లో కాళీగా ఉన్న అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ రిలీఫ్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి 10వేలు రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు రాము, కర్ణవీరుడు పాల్గొన్నారు. అనంతరం ధర్నాకు సంబంధించిన పోస్టర్లును ఆవిష్కరించారు.

# గురువుల దిశా నిర్దేశంతోనే మెరుగైన జీవితం

## నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, జూలై 3, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు గురువులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని నగరపంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జరజాపుపేట సత్యజ్ఞానానంద ఆశ్రమం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువు ఆవశ్యకత నువివరించారు. గురువు దిశా నిర్ధేశంతోనే జీవితం మంచి మార్గం వైపు మళ్లుతుందని అన్నారు. ప్రతి వ్యక్తి విజయం వెనుక గురువు సూచనలు, సలహాలు ఉంటాయని రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాతా సత్య జ్ఞానాంబ, అచల రామానందాచార్యులులతో పాటు మరో ముగ్గురు సాధు పుంగవులకుఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, అవనాపు సత్యనారాయణ, తుమ్ము నారాయణమూర్తి, గరివిడి ఎంఇఓ పోలుబోతు రామారావు, నల్లి చంద్ర శేఖర్, ఎంఎం.నాయుడు, నల్లి శివప్రసాద్, కాళ్ల రాజశేఖర్, పోలుబోతు గణేష్ తదితరులు పాల్గొన్నారు

4-7 Pg 9cheli :Layout 1 7/4/23 12:16 AM Page 1



# మేకప్ కోసం సరైనవి ఎంచుకుంటే ..



వేడుకల్లో తాజాగా కనిపించాలని రకరకాల మేకప్‌లు, క్రీములు రాసుకుంటాం. వేడి చెమట, అవన్నీ సరైన పద్ధతిలో వాడుతున్నారా చూసుకోమంటున్నారు నిపుణులు. అందంగా తీర్చిదిద్దేందుకు చాలా రకాల ఉత్పత్తులే ఉన్నాయి. వాటిలో సరైనవి ఎంచుకుంటే ఎన్ని గంటలైనా తాజాగా మెరిసిపోవచ్చు.

- బిబి క్రీమ్ ఎంచుకుంటే మంచిది. పగలు ఫౌండేషన్ వాడటం వల్ల చర్మంపై ప్యాచ్‌లుగా మరకలు కనిపిస్తాయి. ఒకవేళ ఫౌండేషన్ తప్పక వాడాల్సొస్తే ఎస్‌పిఎఫ్ లేనిదైతే మంచిది.
- కళ్లకు వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, కాటుక ఎంచుకుంటే మేలు. చెమట పట్టినప్పుడు కళ్లనుంచి అది ముఖమంతా వ్యాపించకుండా ఉంటుంది. ఎక్కువ సమయం తీసుకున్నా నిదానంగా రాసుకోండి. ఎందుకంటే వాటర్ ప్రూఫ్ ఉత్పత్తులు ముఖంపై ఎక్కడైనా అంటుకుంటే మేకప్‌పాడవుతుంది.
- క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేశాక ఐస్‌క్యూబ్‌తో రుద్దిలి. జిడ్డు చర్మం ఉన్న వారు గంటముందు సన్‌స్క్రీన్ లోషన్‌ని రాసుకోవాలి. సన్‌స్క్రీన్ లోషన్‌ని బయటకు వెళ్లినప్పుడు కూడా తీసుకెళ్లడం చాలా మంచిది. తర్వాత అలోవెరా జెల్‌ని రాయాలి. దీని వల్ల చర్మంపై మేకప్ ఎంత సేపు ఉన్నా హాని కలగదు.
- వేసవిలోను, వాతావరణం వేడిగా ఉన్నప్పుడూ లిఫ్‌స్టిక్‌ని వాడక పోవడమే నయం. తప్పనిసరైతే తేలిక రంగులు ఎంచుకోవాలి.
- పౌడర్ వాడాలనుకున్నప్పుడు కాంపాక్ట్ కంటే పౌడర్ ఎంపికే మంచిది. కాంపాక్ట్ పౌడర్ ముఖాన్ని కొద్ది సేపటికే జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. లూజు పౌడర్‌తో ఆ సమస్య ఉండదు. ❑

# ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ..

**పదహారేళ్లప్పుడు తండ్రి చనిపోతే తల్లి అండతో చదువుకున్నారు. వ్యాపారం ప్రారంభించిన ఆరునెల్లలకే భర్త దూరమైతే స్వశక్తినే నమ్ముకొని మరో ఇరవై కుటుంబానికి అండగా నిలిచారు. చీరలపై ప్రింటింగ్ చేస్తూ ఆ రంగంలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు 57 ఏళ్ల మంజులారాణి.**



మాది గుంటూరు జిల్లా కొండపాటూరులోని వ్యవసాయ కుటుంబం. నాన్న పమిడి వెంకట్రావు. అమ్మ అరుణాదేవి. మేం ఐదుగురు సంతానం. ఓ రోజు హఠాత్తుగా గుండెపోటుతో నాన్న చనిపోయారు. అప్పటికి నాకు పదహారేళ్ల. అమ్మే కష్టపడి.. మా అయిదుగుర్నీ డిగ్రీ వరకూ చదివించింది. నేను బిఎల్, ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివాక పెదగొట్టిపాడుకు చెందిన గుంటుపల్లి వీరయ్య చౌదరితో వివాహమైంది. వాళ్లది విద్యావేత్తల కుటుంబం. అందరికీ మంచి విద్యను అందించాలని మావారు. అత్తగారి పేరిట పుష్ప పబ్లిక్ స్కూలు నడిపేవారు. నాలుగేళ్ల నడిపాక కొన్ని కారణాల వల్ల విద్యా సంస్థకు మూసేసి 1992లో హైదరాబాద్ వచ్చాం. అక్కడ మావారు ఇన్సూరెన్స్ సర్వేయర్‌గా పని చేసేవారు. నేను స్థానిక పాఠశాలలో టీచరుగా చేసేదాన్ని. నాకు స్క్రీన్, బ్లాక్, బాతిక్, కలంకారీ ప్రింట్ చేసిన నేత చీరలంటే ఇష్టం. కాటన్ చీరలపై ఎంబ్రాయిడరీ, జర్దోసీ పనులు, మిర్రర్, థ్రెడ్ వర్క్‌లను ఇష్టంగా చేయించుకునేదాన్ని. అవిచూసి తోటి ఉపాధ్యాయినులంతా ముచ్చటపడేవారు. మాకూ అలాంటి చీరలు కొనుక్కురమ్మనేవారు. దాంతో భారతీయత ఉట్టిపడే సంప్రదాయ కళాత్మక చీరలు తయారు చేయించాలనే కోరిక కలిగింది. మావారితో అంటే ఇంత చదువుకుని చీరల వ్యాపారమా?' అన్నారు. ఆయన ఉత్సాహం చూపించలేదు. కానీ నా ఆసక్తిని కాదనలేకపోయారు.

**రూ.30 వేల పెట్టుబడితో...** 'ఎంప్రెస్' పేరుతో ఈసిఐఎల్‌లో 2002లో బొటిక్ తెరిచా. రూ.30వేల పెట్టుబడి సూరత్, కోల్‌కతా, కోయంబత్తూరు, చీరాల నుంచి ముడిసరకు తెప్పించి స్థానిక కళాకారులతో జర్దోసీ పని చేయించేదాన్ని, టైలర్లను కూడా నియమించుకుని వినియోగదారులకు నచ్చినట్టుగా కుట్టించడంతో మంచి పేరొచ్చింది. దుకాణం ప్రారంభించిన ఆర్నెల్లలకే వ్యాపారం పుంజుకుంటే చాలా సంతోషించా. అది కాస్తా.. మావారు హఠాత్తుగా కామెర్లతో చనిపోవడంతో ఆవిరైపోయింది. అప్పటికి బాబుకి పదకొండేళ్లు. బాధను గుండెల్లో దాచుకుని బొటిక్ కొనసాగించా. పెళ్లి, శుభకార్యాలకు పెద్దఎత్తున ఆర్డర్లు వచ్చేవి. ఆ సమయంలో తీరిక ఉండేది కాదు. 2011లో డైయింగ్, ప్రింటింగ్ యూనిట్‌ను అమ్ముతామంటూ ఒకరు సంప్రదించారు. అందులో శిక్షణ ఇస్తానంటే కొంటానని షరతు పెట్టి కొనుగోలు చేశా. అలా 'సాయి ముద్రిక డిజైనర్స్' ప్రారంభించా. వాళ్లు పది రోజులు ట్రైనింగిచ్చి వెళ్లి పోయారు. దాంతో మరింత నైపుణ్యం కోసం చేనేత భవన్‌లో సంప్రదించి ట్రైనర్‌ను తీసుకొచ్చి మా సిబ్బందికి మళ్లీ శిక్షణ ఇచ్చా. కానీ రంగుల వల్ల ఇళ్లు అద్దెకిచ్చిన వాళ్లు పదేపదే ఖాళీ చేయించేవాళ్లు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో ఓ షెడ్డు అద్దెకు తీసుకుని యూనిట్‌ని కొనసాగిస్తున్నా. ప్రస్తుతం మా సంస్థలో 20 మంది ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ స్క్రీన్, బ్లాక్, బాతిక్ ప్రింట్, టై అండ్ డైలతో చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్నాం. మధ్యలో



వెన్నునొప్పి బాధిస్తే శస్త్రచికిత్స చేయించుకున్నా. కొవిడ్ సమయంలోనూ నష్టాల బారిన పడ్డా. అవన్నీ దాటుకుని ప్రస్తుతం రోజుకి 150 వరకూ చీరలు తయారు చేస్తున్నాం. వీటిని హోల్‌సేల్ వ్యాపారులు, ఇళ్లలో చీరలు అమ్ముకొనే వారు వచ్చి కొనుక్కువెళ్తుంటారు. ఆన్‌లైన్‌లోనూ అమ్ముతున్నాం. మా అబ్బాయి ఎంబియే చదివి తోడుగా ఉంటున్నాడు. గత సంవత్సరం రూ. కోటి పైగా టర్నోవర్ జరిగింది. వ్యాపారంలో లాభాల కన్నా ఇరవై కుటుంబాలు జీవనోపాధి కల్పిస్తున్నానేదే ఎక్కువ సంతృప్తినిస్తూ ఉంటుంది. సహజరంగులు అద్దిన వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయాలనే ప్రణాళికతో ఉన్నాం. ❑

# 'లెక్కల'తో తినండి

**తక్కువ కెలోరీలు.. చక్కెరకు పూర్తిగా దూరం. బరువు తగ్గడం, ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి. కారణమేదైతేనేం ఇలా లెక్కలేసుకొని తినే అమ్మాయిలెందరో! ఇదీ ఒకరకమైన ఒత్తిడే? ఇలాంటప్పుడే చీట్ చేయమంటున్నారు నిపుణులు.**

- వారంలో ఒకరోజు.. గంటలకొద్దీ పనిచేశాక కొద్దిసేపు విరామం తీసుకుంటాం కదా! డైట్‌కీ ఈ సూత్రం వర్తిస్తుంది. చేసేది ఆరోగ్యం కోసమే అయినా మనసును బలవంతంగా కట్టడి చేయడమూ అంత మంచిది కాదు. దేనిమీదా దృష్టిపెట్టేం. కాబట్టి 'చీటింగ్ డే' ని పెట్టేసుకోండి.
- ఇన్ని రోజులు వీటినే తినాలి అని ప్లాన్ చేసుకుని. ఏదోక రోజు నాలుకను నియంత్రించుకోలేక తినేస్తుంటాం. తీరా తినేశాక 'అయ్యో' అనుకుంటాం. ఆ భారం తప్పాలన్నా ఈ చీటింగ్ నియమం మంచిదే. అయితే దీన్నో నియమంలా పెట్టుకోవాలి. అంటే వారానికోసారి నెలలో రెండుసార్లు.. ఇలా గన్న మాట. అయితే దాన్ని మాత్రం తప్పకూడదు.
- చీటింగ్ డే రోజు నచ్చినవి తినొచ్చు. అలాగని ఇన్ని రోజులూ నోరు కట్టుకొని ఆరోజు మాత్రం పూర్తిగా వాటినే తినేయమని కాదు. పోషకాలకు ప్రాధాన్యమిస్తూనే వీటినీ రుచి చూడండి. అంటే ఆరోగ్యకరమైన ఆహారం 80 శాతం తీసుకుంటే జంక్‌ఫుడ్ 20 శాతం. అలా ప్లాన్ చేసుకోవాలి. దీంతో డైటింగూ పక్కకు వెళ్లదు. నోరు కట్టేసుకున్నామన్న భావనా ఉండదు. ❑



## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# ఈ పెన్నుతో ఫోన్ చేయొచ్చు !

పెన్ను అంటే కేవలం రాసుకోవడానికే అన్నమాట ఎప్పుడో పోయింది. తర్వాత్తర్వాత దీంట్లోనే స్కేలూ, రబ్బరూ, షార్ప్‌నరూ లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. ఇప్పుడైతే ఏకంగా ఫోన్‌తో కలిపీ తయారైపోయింది ఓ కొత్తరకం స్మార్ట్ పెన్. పెన్ మినీ బ్లూటూత్ ఫోన్ పేరుతో దొరుకు తున్న ఈ పెన్నులో.. బ్యాటరీ, మెమరీ స్టోరేజ్ కార్డూ ఉంటాయి. దీంట్లోనే సిమ్ కార్డులు పెట్టుకునే వీలు కూడా ఉంటుంది. పెన్ను మీద చిన్న స్క్రీనూ, కింద అంకెలూ ఉంటాయి. ఎంచక్కా వాటి సాయంతో ఇతరులకు ఫోన్ చేసుకోవచ్చు. రేడియో పెట్టుకుని పాటలూ వినొచ్చు. దీంట్లో ఉన్న చిన్న




కెమెరాతో ఫొటోలూ తీసుకోవచ్చు. ఫోన్‌లాగ్ దీనికీ ఛార్జింగ్ పెట్టుకుంటే సరి. ఇటు రాసుకోవడానికి పెన్నులా ఉపయోగపడుతూనే ఫోనులానూ పనిచేస్తుంది. ఈ ఫోన్ పెన్నులు రకరకాల రంగుల్లో ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయి. కాస్త పెద్ద పిల్లలకు అత్యవసరంగా ఫోన్ చేయడానికి వీలుగా స్మార్ట్ వాచీలాంటివి కొనిస్తున్నట్టే దీన్నీ ఇవ్వొచ్చు. ❑

# ఏం చెబుతున్నారో వినాలి..

**కోపంలో చటుక్కున** ఏదో ఒక మాటతో అవతలి వారిని బాధపెట్టడం చాలామందికి అలవాటు. దంపతుల్లోనూ ఇది ఉంటుంది. భేదాభిప్రాయం వచ్చినప్పుడు చర్చించుకోవాలి. అయితే అప్పుడు అవతలివారికి మాట్లాడే అవకాశమివ్వాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. కానీ చాలామంది భార్యాభర్తల వాదన ఒకే వైపున సాగుతుంది. అటువంటప్పుడు అపార్థాలు కొనసాగే ప్రమాదం ఉంది. దీన్ని నివారించాలంటే అవతలివారి అభిప్రాయాన్ని సానుకూలంగా వినే సహనం ఉండాలి. అప్పుడే వారిని అర్థం చేసుకోవచ్చు. దాంతో మీ ప్రతికూల అభిప్రాయాన్ని



మార్చుకోవచ్చు. కోపం, దాంతో పాటు మీ మధ్య దూరమూ తగ్గుతుంది.

వినడంతో... ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం ఒక కళ.. ఇది భార్యాభర్తల్లో ఉన్నప్పుడు ఆ దాంపత్యంలో సాన్నిహిత్యం పెరుగుతుంది. అవతలివారు చెప్పేది వినాలనుకోవడతో అహం దూరమవుతుంది. ఎదుటివారికి ఏమీ తెలియదని తక్కువ అంచనా వేస్తూ, వారు చెప్పేది వినడమేంటనే ఆలోచన ఆ ఇరువురి బంధాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని మొక్కుబడిగా అడిగి, దాన్ని పట్టించుకోనట్లు ఉండకుండా, వారు చెప్పేది పూర్తిగా విని సమస్యను పరిష్కరించడానికి ఉపయోగిస్తే ఆ సంసారంలో ఎలాంటి కష్టమైనా దూదిపింజలా ఎగిరిపోతుంది. ఆ దాంపత్యం కలకాలం సంతోషంగా సాగుతుంది. ❑

# పాలక్ దోసె



**కావలసినవి :** పాలకూర పేస్ట్‌- అరకప్పు, మినపప్పు- పావు కప్పు, మెంతులు- అరటీస్పూన్, గోధుమపిండి- కప్పు, ఉప్పు-పావు టీస్పూన్ లేదా రుచికి తగినంత, నూనె-2 టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి నిండుగా నీటిని పోసి మూడు లేదా నాలుగు గంటల సేపు నానబెట్టాలి. ఆ తర్వాత తగినంత నీటిని కలుపుకుంటూ మెత్తగా రుబ్బాలి. ఈ పిండిలో పాలకూర పేస్ట్, గోధుమపిండి, ఉప్పువేసి అవసరమైతే మరికొన్ని నీటిని పోసి గరిటె జారుడుగా కలిపి పది నిమిషాల సేపు పక్కన ఉంచాలి.ఆ తర్వాత పెనం వేడి చేసి దోసె పోసుకోవాలి. దోసె మీద నూనె వేసుకోవడం ఇష్టం లేకపోతే నెయ్యి లేదా వెన్నవేసుకోవచ్చు. ❑

# గోడలే కాన్వాసులైతే..

సాధారణంగా పిల్లలున్న ఇంటిని తేలికగా గుర్తుపట్టొచ్చు. గది గోడలన్నీ గీతలతో నిండిపోయి ఉంటాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ఇందులో స్వేచ్ఛనిస్తే, మరికొందరు మాత్రం క్రమశిక్షణంటూ గోడ దరిదాపులకు వెళ్లనివ్వరు. అయితే ఇలా కనపించిన చోటల్లా గీతలు గీయడం, బొమ్మలేయడం వంటివి పిల్లల మానసిక ఎదుగుదలను సూచించేవే అంటున్నారు నిపుణులు. మెదడులో కలిగే ఆలోచనలు, ఊహలను చిన్నారులు అలా గోడలపై గీస్తూ ప్రదర్శిస్తారు. పెద్దవాళ్లేళ్ల పిచ్చి గీతలని పిలిచే అవన్నీ తమ ఎదురుగా కనిపించే వస్తువులు, దృశ్యాలకు పిల్లలు గీసే ప్రతిరూపాలే. అలా చేయొద్దని నిరోధిస్తే ఆ చిట్టి మెదడులో కలిగే ఆలోచనలకు తల్లిదండ్రులు అనకట్ట వేసినట్లే. మరో మార్గం.. మనసులో తోచినదానికి రూపాన్నివ్వాలనుకున్నప్పుడు కంటికెదురుగా కనిపించే గోడే పిల్లలకు కాన్వాస్ అవుతుంది. అందినంత మేరకు సునాయసంగా గీతలు గీస్తారు. ఎదుగుతున్న కొద్దీ కంటికి కనిపించినవాటన్నింటినీ గోడపై బొమ్మల్లా వేస్తారు. వారి మెదడులోని ఆలోచనలను నిరోధించ కుండా ప్రోత్సహిం చడం పెద్దవాళ్ల బాధ్యత. బొమ్మలు గీయడానికి చిన్నారులకు మరో మార్గాన్నివ్వాలి. చిన్న బ్లాక్ బోర్డు లేదా వైట్ బోర్డు సౌకర్యాన్ని కల్పిం చాలి. దానిపై మార్కర్, చాక్‌పీస్‌తో గీయడం నేర్పించాలి. వారిని ప్రోత్సహించి సృజనాత్మకతను వెలికి తీయాలి. రెండేళ్ల వయసుకు డ్రాయింగ్ పుస్తకంలో క్రేయాన్స్‌తో రంగులు నింపడ మెలాగో చెప్పాలి. అమ్మానాన్నా ఇచ్చే ప్రోత్సాహమే పిల్లల్లో చిత్రకారు డిని బయటకు తెస్తుంది. అయిదేళ్ల నిండేసరికి వారికి తెలియ కుండానే ఇదొక అభిరుచిగా మారే అవకాశం ఉంది. ❑



# బాధ్యతల భారాన్ని తగ్గించుకోవాలంటే..

**జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. పెళ్లికి ముందు భారం, బాధ్యతల గురించి తెలియక పోయినా.. తర్వాత వాటిని తలకెత్తుకోక తప్పదు. ఇలాంటప్పుడు ప్రతికూలతలు మీ దరికి చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మిమ్మల్ని మీరు రీఛార్జ్ చేసుకోవాలి. అదెలాగంటే...**



- ఏ కాస్త ఒత్తిడిగా అనిపించినా.. పదే పదే అవే ఆలోచనలతో సతమతమయిపోవద్దు. వాటి నుంచి బయటపడటానికి కాసేపైనా ప్రకృతిలో సేదతీరే ప్రయత్నం చేయండి. ఏ కాస్త ఖాళీ దొరికినా ఉద్యానవనాలు, పొలాలు, తోటలు ఏదైనా ప్రకృతి ఒడిలో ఓ రోజంతా గడిపితే ఒత్తిడి తగ్గ, పనిలో చురుకుదనం పెరుగుతుంది.
- కుటుంబ బాధ్యతలన్నీ మీదున్నాయని సంతోషాల్ని దూరం చేసుకుంటే ఎలా? ఒంటరితనం సమస్యల్ని మరింత కఠినంగా మార్చేస్తుంది. వీలైతే మీ స్నేహితులూ, బంధువుల్లో మీ మనసుకి నచ్చిన వారుంటే వారితో కాసేపు గడపడానికి ప్రయత్నించండి. మనసు విప్పి మాట్లాడండి. ఇది మీకు కొత్త శక్తిని ఇవ్వొచ్చు.
- బాధను, ఒత్తిడినీ జయించాలంటే..కాస్తంతైనా సేదతీరే సమయంమీకు చిక్కాలి. ఇందు కోసం మీ కోసం కొంత సమయాన్ని కేటాయించుకోండి. కామెడీ సినిమాలు చూడండి. పుస్తకాలు చదవండి. హాయిగా ఓ గంట నిద్రపోండి. అదీ లేదంటే పాదాలకూ, మెదడుకూ ఉపశమనాన్నిచ్చేలా స్పాచేయించుకోండి. ఇవన్నీ మీ శరీరంతో పాటు మెదడునీ తేలికపరుస్తాయి.
- ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మీతో మీరు ఎప్పుడైనా మాట్లాడుకున్నారా? అదేంటి అని ఆశ్చర్యపోకండి? మీరేంటో? మీలో ఎంత శక్తి ఉందో మీకు మాత్రమే తెలుస్తుంది. ఒక్కసారి ఏకాంతంగా కూర్చుని మాట్లాడుకోండి. మీ బలాలు, బలహీనతలు చర్చించుకోండి. దీనివల్ల ఏదైనా సమస్య ఎదురైనపుడు మీవల్ల అవుతుందో లేదో తెలిసిపోతుంది. ❑


# స్నేహ మాధుర్యం

ఆధ్యాత్మికం

స్నేహం అనేది కల్మషం లేనిదిగా ఉండాలి. మనసు విప్పి మాట్లాడుకునేది ఒక్క స్నేహితులతోనే ఆడ, మగ ఎవరైనా స్నేహితులతోనే అన్నీ పంచుకుంటారు. వారితో చెబితేనె సగం బరువు తగ్గినట్లు ఉంటుంది. స్నేహం అంటే దుర్యోధన, కర్ణ స్నేహమే చెప్పుకోవాలి. యుద్ధంలో ఓటమి తప్పదు అని తెలుసుకున్న సుయోధనున్ని వీడలేదు కర్ణుడు, కౌరవులను వదలి పాండవుల పక్షాన చేరుఅని విన్నపాలు వచ్చినా, ఎవరూ ఎంత వత్తిడి చేసినా కర్ణుడు తన మిత్రుని వీడలేదు. అసలు సిసలు స్నేహం వీరిదే. రామునికి, గుహునికి స్నేహం ఉన్నా అది వీరి స్నేహంతో పోల్చదగ్గది కాదు. అలాగే సుగ్రీవ, రాముని స్నేహం కూడా. కష్టకాలంలో నాకు తోడ్పాటు ఇచ్చింది. నన్ను గౌరవించింది రారాజు మాత్రమే. నాబొందిలో ప్రాణం ఉన్నంత వరకు దుర్యోధనున్ని వీడేది లేద అని ఖరాఖండిగా శ్రీకృష్ణునికి చెప్పిన వ్యక్తి కర్ణుడు. భారతంలో ఎక్కడా దుర్యోధనున్ని, కర్ణుడు మందలించిన సందర్భం లేదు. కురుక్షేత్ర సమరంలో తాత భీష్ముడుని సుయోధనుడు నమ్మలేదు. ఆశలన్నీ కర్ణుడి పైనే పెట్టుకున్నాడు. కర్ణుడు కూడా శక్తి వంచన లేకుండా పోరాడాడు. కొన్ని కట్టుబాట్లకు లోనైనాడు. ఆశించిన విజయం లభించలేదు. నాగాస్త్రం చెప్పకుండ సంధించి ఉంటే అర్జునుని ప్రాణాలు పోయి ఉండేవి. అక్కడ కృష్ణుడు, అర్జునుడి ప్రాణాలు కాపాడాడు. మరోసారి ప్రయోగించమని నాగస్రం కర్ణునికి తెలియజేసిన, కర్ణుడు చిరునవ్వుతో వీరులు ఒకసారి వదిలిన అస్త్రం మరోసారి వదలరు అని నిక్కచ్చిగా చెప్పాడు. అదే కర్ణుడు చేసిన తప్పు. నమ్ముకున్న ప్రాణ మిత్రులకు విజయం అందించలేకపోయాడు. కర్ణుని మరణంతో దుర్యోధనుని సగం బలం పోయినట్లు అయింది. ఆ చింతతోనే దుర్యోధనుడు పరాజయం పాలయినాడు. భీముని చేతిలో మరణం పొంది తన మిత్రుడు కర్ణుని దగ్గరకు చేరుకున్నారు. సృష్టిలో కర్ణ, సుయోధనుల స్నేహం అజరామరమైంది. వీరి స్నేహం ఒక మాధుర్యం వంటిది. సువర్ణక్షరాలతో లిఖించదగ్గది.

**- కనుమ ఎల్లారెడ్డి**





# వాష్‌బేసిన్‌కు అద్దాల సోకు

ఈ రోజుల్లో ఇంటికి ఆధునిక లుక్‌ను తెచ్చేందుకు గదుల్లోని అరల్లేన కాదు. తలుపులూ, కిటికీలూ.. ఇలా ప్రతిదాన్నీ వీలైనంత ప్రత్యేకంగా కనిపించేలా చేసేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు చాలామంది. మరి వాటన్నింటినీ ఆచితూచి ఎంచు కున్నా వాష్‌బేసిన్, సింక్ లాంటివాటిని వదిలేయడ ఎందుకు అనుకునేవారికి.. ఇప్పుడు స్టెయిన్డ్‌గ్లాస్ మెరుపుల్ని అద్దుకున్న వాష్‌బేసిన్‌లు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. ప్రకృతి అందాలు, అబ్‌స్ట్రాక్ట్ డిజైన్లతో ఆకట్టుకుంటున్న ఈ స్టెయిన్డ్‌గ్లాస్ వాష్‌బెసిన్‌లపైన ఎపోక్సీ రెజిన్‌తో ప్రత్యేక కోటింగ్ కూడా వేయడంతో ఇవి ఎన్నేళ్లయినా మెరుపును కోల్పోవట. ❑

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



ఇచ్ఛాపురం, జూలై 3, ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా పురుషోత్తపురం పుష్పగిరి సాయి బాబా ఆలయంలో వేడుకలు నిర్వహించారు. కాగడ హారతి, సుప్రభాతసేవ, క్షీరాభిషేకం, అలంకారం, అర్చన, దర్శనం నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం సాయి సత్సంగం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో గల సాయి బాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా హారతులు, అభిషేకాలు నిర్వహించారు. తిరువీధి కార్యక్రమం జరిగింది. ఈదుపురం సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, విఆర్వో ఉప్పాడ రాజారెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత క్రైస్తవ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జూలై 3, ప్రభాతవార్త



భారత క్రైస్తవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. యేసుక్రీస్తు 12 మంది శిష్యుల్లో ఒకరైన థోమస్ చెన్నై మైలాపూర్‌లో క్రీస్తు శకం 72లో మరణించారు. క్రైస్తవ మిషనరీల సేవలకు గుర్తుగా బస్టాండ్ నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు డిఎస్‌విఎస్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, 20వ వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, బి.ఎలియా, సుందరరాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్వేష్ నిరుపేద క్రైస్తవులకు నెల రోజులకు సరిపడా కిట్‌లను అందజేశారు.



## ప్రైవేటు స్కూల్ బస్సులు తనిఖీలు

ఇచ్ఛాపురం, జూలై 3, ప్రభాతవార్త

పట్టణ పరిధిలో ప్రైవేటు స్కూల్ బస్సులను ఎంవిఐ టి.దుర్గాప్రసాద్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఫిట్‌నెస్‌లు, పర్మిట్‌లు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళితే కేసులు నమోదు చేస్తామని, రెగ్యులర్ డ్రైవర్లు మాత్రమే బస్సులు నడపాలని, రికార్డులన్నీ అందుబాటులో ఉండాలని చెప్పారు.

## వర్షాల కోసం పూజలు

ఇచ్ఛాపురం, జూలై 3, ప్రభాతవార్త



మండలం సముద్రతీర ప్రాంత గ్రామం బూర్జపాడులో వర్షాల రాక కోరుతూ పూజలు నిర్వహించారు. గ్రామనాయుడు దున్న ఆనందరావు ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలంతా బిందెలతో నీటిని తీసుకుని వెళ్లి గ్రామ శివాలయంలో జలాభిషేకాలు నిర్వహిం చారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై జూలై నెల వచ్చినప్పటికి వర్షాలు లేకపోవడంతో పాటు ఎండలు అధికంగా ఉండడంతో రుతుపవనాల రాకను కోరుతూ పూజలు నిర్వహించడం విశేషం.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



సోంపేట, జూలై 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సోంపేట మండల ఎంపీడీఓ వెంకటరమణ సూచించారు. సోమవారం మండలంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనపై సమీక్షించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలి : గండివలస

కొత్తూరు, జూలై 3, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు అన్నారు. మండల కేంద్రమైన కొత్తూరులో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని వినూత్న ఆలోచనలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమవుతాయని ఈ సందర్భంగా గండివలస ఆనందరావు కొనియాడారు. అర్హులైన వారందరికీ విధిగా ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల వైకాపా ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, పంకజ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం కట్టిన సునీల్ మహంతి

మందస, జూలై 3, ప్రభాతవార్త



మందస మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గత ఏడాది 500 పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ సీఈఓ సునీల్ మహంతి విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రతిభా ప్రోత్సహకాలు అందించారు. సునీల్ మహంతి ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థిగా ఉండి పాఠశాలకు మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించడంలో ముందు ఉంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థుల్లో పోటీతత్వం అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సునీల్ మహంతి ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగిరి తారకేశ్వరరావు, శివప్రసాద్ మహంతి, దల్లి జానకిరావు, పాఠశాల ప్రథమ సహాయకులు సోమనాథ్, జగన్నాథ్, సింహాచలపతి, నారాయణరావు, ఢిల్లీరావు, శశి, బాబూరావు, తనూజ, మోహనరావు, హరితరాణి, వేణుగోపాల్, రమణారావు, వైకుంఠరావు, కామేశ్వరరావు, ఈశ్వరరావు, మురళి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి పర్వదినాన షిర్డీ సాయి ఆలయానికి పోటెత్తిన జనావళి

కొత్తూరు, జూలై 3, ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామం లోని శ్రీషిర్డీసాయి ఆలయానికి గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని చుట్టుప్రక్కల గ్రామస్తులు, భక్తులు సోమవారం ఉదయం నుంచే పెద్దఎత్తున పోటెత్తారు. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, మేలుకొలుపులతో పాటు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు బాబా పాలరాతి మూలవిరాట్‌కు భక్తులచే పాలాభిషేకం జరిగింది. అలాగే ఉదయం 9.30 గంటల నుంచి బాబావారి ధ్యాన మందిరంలో సాయి కమిటీలో విశేషంగా సేవచేసి స్వర్గస్తులైన కమిటీ సభ్యుల ఫోటో ఆవిష్కరణ గావించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ ఆవరణలో సాయి కమిటీ ఆధ్వర్యంలో సుమారు 5వేల మందికి మహాన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి గ్రామ పురవీధుల్లో బాబా వారి చావడి ఉత్సవం పల్లకి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అంతకంటే ముందు మహిళలు చేపట్టిన కోలాటం, నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో పాటు ఇటీవల లక్షలాది రూపాయల వ్యయంతో షిర్డీసాయి ఆలయంలో కొత్తూరుకు చెందిన ఊన్న కామయ్య దంపతుల కుమారుడు ప్రదీప్‌కుమార్ నగీనాల సాయంతో నిర్మించిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు సందర్శించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురుపౌర్ణమి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకులు మామిడి హరికృష్ణ, సాయిభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో పశువులకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలు

సంతబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త



మండలం సంతబొమ్మాళి ఆర్‌బికె 2 పరిధిలో గల లక్ష్మీపురం గ్రామంలో పశువులకు సోమవారం ఉచితంగా గొంతు మరియు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. పశువైద్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ టీకాల కార్యక్రమంలో 84 పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. రైతులందరూ పశువులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఐ.వీరాస్వామి, డి.తిరుపతిరావు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా వరల్డ్ మెకానిక్స్ డే వేడుకలు

కొత్తూరు, జూలై 3, ప్రభాతవార్త



మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో శ్రీవిజయదుర్గ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మెకానిక్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణు గోపాల్ వెలుగు అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి బి.సంజీవరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తూరు సిఐ వేణుగోపాల్ మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పిస్తూ ప్రధానంగా మెకానిక్‌ల వద్దకు వచ్చిన వాహనాలకు పత్రాలు ఉన్నాయా లేవా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. అలాగే వాహన చోదకులకు అధిక వేగం వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేయాల్సిన బాధ్యత తీసుకోవలన్నారు. వీటితో పాటు ప్రతి ఒక్క మెకానిక్ క్వాలిటీ జీవితాన్ని గడుపుతూ పిల్లలకు కూడా విలువైన జీవితాలను అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతకంటే ముందు కొత్తూరు సిఐ వేణుగోపాల్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కొత్తూరు మెకానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భాస్కరరావు, ప్రెసిడెంట్ పి.చంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ పి.లక్ష్మణరావు, కార్యదర్శి ఎస్.వెంకటరమణ, కోశాధికారి సిహెచ్ భాస్కరరావు, ముఖ్య సలహాదారులు కె.వెంకటరమణ, వి.రమేష్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాలువలు ఇలా ఉంటే సాగునీరు అందేదెలా?

### పూడికలతో పేరుకుపోయిన వంశధార కాలువలు

సంతబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త



వంశధార కాలువలు ద్వారా చివరి ఎకరం వరకు సాగునీరు అందిస్తామని పాలకులు చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిపోతున్నాయి. ప్రతి ఏటా ఖరీఫ్‌లో సాగునీరు అందకపోవడం, నీటి కోసం రైతులు కష్టాలు తప్పడం లేదు. దాదాపు ఖరీఫ్ సీజన్ ఆరంభం అయినప్పటికీ టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలంలోని పలు వంశధార కాలువలు,పిల్ల కాలువల దుస్థితి ఇలా ఉంటే నీరెలా సాగెదని పలువురు రైతులు అంటున్నారు. ముఖ్యంగా తీర ప్రాంతంలోని వంశధార కాలువలు పిచ్చి మొక్కలు, పూడికతో పేరుకుపోయి రూపురేఖలే మారి పోయాయి. సంబంధిత శాఖ అధికారులు ఈ కాలువలు దుస్థితి



కనీసం చూసిన పాపాన పోవడం లేదని పలువురు నాయకులు,రైతులు అంటున్నారు. ఇలా మరువాడ, మలగాం, మేఘవరం, సంతబొమ్మాళి, ఉమిలాడ, జగన్నాథపురం, ఆర్‌హెచ్‌పురం, సున్నాపల్లి, మూలపేట, మర్రిపాడు, నౌపడ, యమాల పేట, ఆకాశలక్కవరం, కోటపాడు తదితర గ్రామాల్లో వంశధార పిల్లకాలువలు దుస్థితి అత్యంత దారుణంగా తయారయ్యాయి. ఉపాధి వేతనదారులతో కొన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని పలువురు అంటున్నారు. మేఘవరం 29ఆర్‌ఎల్ వంశధార కాలువ ద్వారా నీరు వెళ్లేందుకు మరమ్మతులు చేయాలని కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం రైతులు కోరారు. ఈ ప్రధాన కాలువలో చెట్లు గడ్డితో నిండిపోయిందని ఖరీఫ్ వస్తున్నా పూడికతీత పనులు చేపట్టలేదని అన్నారు. ఈ కాలువ ద్వారా కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం, కె.లింగూడు, మూలపేట పంచాయతీల్లో 4550 ఎకరాల్లో రైతులు వ్యవసాయాన్ని సాగు చేస్తున్నారన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణం వంశధార కాలువ మరమ్మతు పనులు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## నౌపడలో జగనన్న సురక్షపై సర్వే



సంతబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ఇంటింటి సర్వే మండలంలో నౌపడ గ్రామంలో సోమవారం నుంచి ప్రారంభమై చురుగ్గా సాగుతుంది. కుల, నివాస, జనన, మరణ, ఆదాయ, వివాహ, ఫ్యామిలీ మెంబర్, ధృవీకరణపత్రాలతో పాటు మొత్తం 11 రకాల సర్టిఫికేట్లు అందించబడునని నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, వార్డు మెంబర్లు, ఇంటింటికి వెళ్లి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నవి లేనిది ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎం.రవికుమార్, యు.ఉమాపతి, ఉపసర్పంచ్, వాడరేవు రవి, తదితరులు పాల్గొన్నారు.

## కియా ఇండియా నుంచి నూతన సెల్టోస్ ఆవిష్కరణ

ఎచ్చెర్ల, జూలై 3, ప్రభాతవార్త

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా నుంచి జూలై 4న కొత్త సెల్టోస్ విడుదల చేస్తున్నామని కియా ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. కొత్త అవతారంలోని సెల్టోస్, తాజా డిజైన్ శ్రేణిలోనే మెరుగైన ఫీచర్స్‌ను కలిగి ఉందన్నారు. తమ శ్రేణిలోని ప్రముఖ ఫీచర్స్ మరియు డిజైన్ నాయకత్వంతో ఆటోమొబైల్ పరిశ్రమలోనే సెల్టోస్ బ్రాండ్ కొత్త విప్లవాన్ని ఆరంభించిందన్నారు. ఆగస్టు 2019లో కియా సెల్టోస్ ఆవిష్కరణతో భారతదేశపు మార్కెట్‌లోకి అడుగు పెట్టిందని, భారతదేశపు ఆధునిక వినియోగదారుల హృదయాలను చూరగొంది. అతి తక్కువ సమయంలో కేవలం 46 నెలల్లో సెల్టోస్, 5 లక్షల మైలురాయి సేల్స్‌ను దాటి అతి వేగవంతమైన ఎస్‌యూవీగా మారిందని తెలిపారు.

## టాటా మ్యాజిక్ బోల్తా... విద్యార్థులకు గాయాలు



పలాస, జూలై 3, ప్రభాతవార్త

మండలం కిష్టుపురం గ్రామ సమీపంలో సోమవారం ఉదయం స్కూల్ పిల్లలతో వెళ్తున్న టాటా మ్యాజిక్ ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. స్థానికులు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం అంటున్నారు.

## సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష

ఆముదాలవలస, జూలై 3, ప్రభాతవార్త



ప్రజాసమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించే మార్గమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని మండల ప్రత్యేకాధికారి కాళేశ్వరరావు అన్నారు. మండలంలో నిమ్మతొర్లాడ గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా 11 రకాల సేవలను ప్రజలకు అందజేస్తుందని తెలిపారు. రైతులు, విద్యార్థులు, మహిళలు తమ ధరఖాస్తులు అందజేస్తే ఉచితంగా సిటిజన్ సర్వీసులను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, ఎఓ మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఎఇ బి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సర్పంచ్ సోమరాజు శ్రీదేవి, తొగరాం గ్రామ పంచాయతీ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాథం, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుంటే నిరాశ్రయులం అవుతాం!

### సరుబుజ్జిలి మండలం అమృతలింగా నగరం రైతుల ఆవేదన

ఆముదాలవలస, జూలై 3, ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం బొప్పడం పంచాయతీ పరిధిలో అమృతలింగా నగరం గ్రామ పరిధి జగనన్న కాలనీ వద్ద వంశధార నాగావళి అనుసంధాన కాలువ పనులు వద్ద జంబాడరోడ్డును కాలువ క్రాస్ అవ్వడంతో అక్కడ రోడ్డును తవ్వేస్తామని అధికారులు సన్నద్ధం కావడంతో అక్కడ బ్రిడ్జి లేకపోతే ఆరు గ్రామాల రైతులు నిరాశ్రయులు అవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆరు గ్రామాల రైతులతో జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే అదే రోడ్డు వద్ద వంశధార నాగావళి అనుంధాన కాలువ పనులు సుమారు 200 మీటర్లు గత ఆరు సంవత్సరాలుగా ఆగిపోయాయి. అందుకు కారణం కొందరు రైతులు భూములకు పరిహారం చాలదంటూ కోర్టుకు వెళ్లడం వల్ల పనులు ఆగిపోయాయి. అదే ప్రాంతంలో సరుబుజ్జిలి నుంచి జాంబాడ, మురగడ, బూచేంద్రి మీదుగా కడగండి పోవుటకు 40 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారి ఉంది. ఈ రహదారి వలన బొప్పడం, అమృతలింగా నగరం గ్రామాలకు చెందిన రైతులకు సుమారు 500 ఎకరాల వ్యవసాయ సేద్య భూములు కొండకు ఆనుకుని ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఈ సంవత్సరం ఆగస్టు నెలలోగా వంశధార నాగావళి అనుంధ కాలువ పనులు పూర్తి చేసి నీరు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంట వెంటనే పరిష్కారం చేసి రైతులతో మాట్లాడి ఒప్పించేలా ఉన్నతాధికారులకు, స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యేలకు చెప్పడంతో ప్రస్తుతం ఆ పనులు గత రెండు రోజులుగా ప్రారంభం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం వచ్చి పనులు పరిశీలించి రోడ్డుపై ఎటువంటి బ్రిడ్జి లేదని దాని తవ్వేస్తామని, ఈ ప్రదేశంలోనే వంశధార నాగావళి అనుసంధాన కాలువ క్రాసింగ్ అవుతుందని, వారు అక్కడే ఉన్న కొందరు స్థానిక రైతులకు తెల్పడంతో వారు ఈ విషయాన్ని గ్రామస్తులకు చేరవేశారు. ఈ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి కడతారని ఇంతవరకు స్థానిక ప్రజలు అనుకున్నారు. ఇప్పుడు ఒక్కసారిగా అధికారులు లేదని చెప్పడంతో వారిలో ఆందోళన మొదలై సుమారు 200 పైగా గ్రామ ప్రజలు అక్కడకు చేరుకుని బ్రిడ్జి లేకపోతే పనులు జరగనివ్వమని అడ్డుకున్నారు. జాంపాడు రోడ్డు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా అధికారులు పనులు ముందుకు వెళితే అన్ని గ్రామాల ప్రజలు వచ్చి పనులు అడ్డుకుని నివాసం ఏర్పాటు చేసుకుంటామని వారికి తెలిపారు. పండ్లు, కూరగాయాలు తదితర ఆహార పదార్థాలు మార్కెట్‌కు తెచ్చుటకు మార్గం ఉండదని, దీంతో మేమంతా నిరాశ్రయులం అవుతామని మా ఆవేదనను అధికారులు, అధికార పార్టీ నాయకులు గుర్తించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో వారంతా వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళిమోహన్, ఆమదాలవలస మండల నాయకులు వీరఘట్టపు బాల మురళి, తవిటినాయుడు,పూజారి యశ్వంత్‌కుమార్, ఆరుగ్రామాల ప్రజలు భూషణం, కోటి, అప్పలనాయుడు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలు లేని ఆదర్శ గ్రామాలు : తిలక్

నందిగాం, జూలై 3, ప్రభాతవార్త



జగనన్న సురక్ష పథకంతో సమస్యలు లేని ఆదర్శ గ్రామాలను తయారు చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని గ్రామాల్లో అర్హులై ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందజేయడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం నందిగాం మండలం శివరాంపురంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని తిలక్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన లబ్ధిదారులందరికీ నేరుగా ప్రభుత్వ పథకాలు వారి ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా మధ్యవర్తిత్వం లేకుండా లంచగొండితనం లేకుండా పేదలకు పథకాలు అందజేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, జగనన్న సురక్ష కార్యక్రమం వినియోగించుకుని మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలనని కోరారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న 186 మంది లబ్ధిదారులకు సర్టిఫికేట్లును తిలక్, ఎంపీపీ శ్రీరామ్మూర్తి, అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, స్థానిక సర్పంచ్ సబ్బి జానకిరామ్, ఎంపీడీఓ శివప్రసాద్, తహశీల్దార్ వై.పద్మావతి, వైస్ ఎంపీపీ ప్రతినిధి ఆర్.కూర్మారావు, జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, సర్పంచ్‌లు మడపాల సంజీవరావు, బొమ్మాళి గున్నయ్య, కొనాలి రామారావు, శంబాన దానయ్య, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలు



పాతపట్నం, జూలై 3, ప్రభాతవార్త

పాతపట్నం షిరిడిగిరిపై వెలసిన శ్రీషిరిడిసాయి నాధుని సన్నిధిలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి అభిషేకాలతో ప్రారంభమైన వేడుకలు రాత్రి సమయం వరకు సాయి హారతులతో ముగిసింది. ముఖ్యంగా మహిళలచే కుంకుమార్చనలు, సాయినాధుని నామ పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువు యొక్క గొప్పతనాన్ని గూర్చి గురువు అవసరం గూర్చి ఆధ్యాత్మిక వేత్తలు తెలిపారు.

## కారు ఢీకొని ఒకరికి గాయాలు

బూర్జ, జూలై 3, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పినివలస, సింగన్నపాలెం మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసుదేవపట్నం గ్రామానికి చెందిన అన్నెపు వినోద్‌కుమార్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు కథనం ప్రకారం సంతకవిటి మండలం వాసుదేవపట్నం గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ తన బైక్‌పై శ్రీకాకుళం వెళ్తుండగా శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళు _న్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వినోద్‌కుమార్ అనే వ్యక్తికి కాలు విరిగిపోయిందని వెంటనే 108 వాహనంలో రాగోలులో ఉన్న జెమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. క్షతగాత్రుడు వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బి.అశోక్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కట్యాచార్యులపేటలో అన్నదానం



ఆముదాలవలస, జూలై 3, ప్రభాతవార్త

మండలంలో కట్యాచార్యులపేట గ్రామంలో గల షిర్డీసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం బాబాకు విశేష పూజలు నిర్వహించారు. షిర్డీసాయి విగ్రహాలకు పాలాభిషేకాలు, జలాభిషేకాలు, పుష్పాబిషేకాలు పూజలువంటివి ఆలయ అర్చకులు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విశాఖపట్నం షిర్డీసాయిబాబా ఆలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## విగ్రహాలు ప్రతిష్ట



కోటబొమ్మాళి, జూలై 3, ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీవెంకటేశ్వర ఆలయంలో సోమవారం ప్రాథమికంగా విగ్రహాల ప్రతిష్ట నెలకొల్పారు. ఈ మేరకు సర్పంచ్ గొండు చాందిని మురళిచే పురోహితులు ప్రత్యేకపూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ముఖ్యకార్యకర్తలు బాడాన గోవిందరావు, వెలమల కుమార్, నెయ్యిల కిరణ్, జిల్లా కన్వీనర్ రుప్ప రమణమూర్తి, సహకన్వీనర్ ప్రగడ మురళీమోహన్, జిల్లా పరియోజన మరియు దేవాలయాల ఇన్‌చార్జ్ పెరుమాళ్ల రాంబాబు, సబ్ డివిజన్ కన్వీనర్ వెలంగి గవరయ్య, సీతారాం, సిమ్మ శ్రీరాములు తదితరులు ఉన్నారు.

4-7Pg10:Layout 1 7/4/23 12:23 AM Page 1



# ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌లు వదులుకోండి

## రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ జైషా లేఖలు



ఆట

**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ మ్యాచ్‌ల ఆతిథ్యం దక్కకపోవడంతో నిరాశలో ఉన్న రాష్ట్ర క్రికెట్‌సంఘాల్ని బిసిసిఐ ఓదార్చే పనిలో పడింది. సొంతగడ్డపై టీమిండియా పాల్గొనే ద్వైపాక్షిక సిరీస్‌ల మ్యాచ్‌లను వదులుకోవాలని ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న పది రాష్ట్ర సంఘాలకు సూచించింది. 2023 ప్రపంచకప్ మ్యాచ్‌ల న్యాయబద్ధమైన కేటాయింపు లకోసం బోర్డు సమావేశంలో ఒకపరిష్కారాన్ని సూచించా. వార్మ్‌ప్ మ్యాచ్‌లకు ఆతిత్యం ఇస్తున్న అస్సాం కేరళలను కాకుండా మిగిలిన పది ప్రధాన వేదికలుప్రస్తుత సీజన్‌లో టీమిండియా ఆడే వన్డేలకు స్వచ్ఛందంగా వదులుకోవాలి. ప్రపంచ కప్ ఆతిథ్యానికి దూరమైన రాష్ట్ర సంఘాలకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈప్రతిపాదనచేస్తున్నామని, దీనికి ఏకగ్రీవ అంగీకారం మద్దతు లభించాయని రాష్ట్ర సంఘాలకు రాసిన లేఖలో బిసిసిఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు.

# చాహెల్‌పై ఓ కన్నేయండి!

## సెలక్టర్లకు గంగూలీ సూచనలు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కోసం సీనియర్ స్పిన్నర్‌యుజ్వేంద్రచాహల్ కీలకంగా మారతాడని బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు. మణికట్టు స్పిన్నర్లు రవి బిష్ణోయ్, కుల్‌దీప్ యాదవ్‌లు ఉన్నారని, చాహల్ ఇటీవలి టోర్నమెంట్లలో ఆడటంలేదు. కానీ టి20 ఫార్మాట్ అయినా, వన్డేలైనా ఆతడి నుంచి మంచి నిలకడైన ప్రదర్శన ఉంటుందని, అందువల్లప్రపంచకప్ టోర్నీకి ఆతడిపైనా దృష్టిసారించాలని గంగూలీ పేర్కొన్నాడు. స్వదేశంలో టోర్నీ జరుగుతున్నందున సేనా దేశాలు మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడతాయని దాదా అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలతో ఇలాంటిపరిస్థితుల్లో ఆడేటపుడు మణికట్టు స్పిన్నర్లు బాగా రాణిస్తారని, 2011లో పియూష్ చావ్లా బాగా బౌలింగ్‌చేసాడని గంగూలీ గుర్తుచేసాడు. ఇక స్పిన్నర్లు చెలరేగిన సమయాల్లో భారత్ ఎక్కువ విజయాలను నమోదుచేసిందని దాదా విశ్లేషించాడు.

2007లో దక్షిణాఫ్రికాకువెళ్లినపుడు ఫాస్ట్‌బౌలర్లతోపాటు మణికట్టు స్పిన్నర్లు బాగారాణించారని, భారత్‌లోనిపరిస్థితులనుచూస్తే మణికట్టు స్పిన్నర్ జట్టులో ఉండటం ఎంతోకీలకమని అన్నాడు. ఇప్పటికేఐసిసి షెడ్యూలు విడుదలచేసింది. చెన్నైలో టీమిండియా అక్టోబరు 8వ తేదీ ఆస్ట్రేలియాతోమ్యాచ్‌తో తన ప్రపంచకప్ పోరును ప్రారంభించనున్నది.

# యాషెస్‌లో ఆసీస్‌కు నాథన్ షాక్!





**లండన్:** యాషెస్ రెండోటెస్టులో పీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆస్ట్రేలియా ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. లార్డ్స్ వేదికగా జరిగిన రెండోటెస్టు రెండోరోజు పీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతిని ఆపేక్రమంలో ఆతని కాలి పిక్క కండరాలు పట్టేశాయి. అప్పుడు ఫిజియోల సాయంతో మైదానాన్ని వీడిన లియాన్‌మరుసటిరోజు స్టాండ్స్ సాయంతో నడుస్తూకని పించాడు. కానీ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో కుంటుతూనే వచ్చాడు. బ్రాడ్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టాడు. అనంతరం అదే స్కోరు వద్ద ఔట్ అయ్యాడు. తీవ్ర గాయంతో బ్యాటింగ్‌చేసి ప్రశంసలు కూడా అందుకున్నాడు. గాయంతీవ్రత వల్ల యాషెస్ సిరీస్‌లోని చివరి మూడు టెస్టులు ఆడటంలేదని ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కనీసం రెండునెలలు సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఆతడికి రెస్ట్ ఇచ్చింది. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై కూడా ప్రభావవంతంగా బౌలింగ్‌చేయడం లైయాన్‌ప్రత్యేకత. అందుకే ఆస్ట్రేలియా 2013నుంచి ఆడిన ప్రతి టెస్టులోనూ లైయాన్ ఆడాడు. యాషెస్ రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా టెస్టుల్లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఆటగాడిగా రికార్డుసాధించాడు. ఇప్పటికే ఐదుగురు ఇలా వంద టెస్టులు ఆడగా లైయాన్ ఆరో ఆటగాడిగానిలిచాడు. అంతా బ్యాటర్లే అయినా లైయాన్ ఒక్కడే బౌలర్. బౌలింగ్‌తోనేకాకుండా బ్యాటర్‌గా కూడా కీలకపాత్ర పోషించాడు. యాషెస్ తొలిటెస్టులో నాలుగు వికెట్లు తీసి కమిన్స్‌తో కలిసి 55 పరుగులు జోడించి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. ఇప్పటికే యాషెస్‌లో ఆస్ట్రేలియా రెండుటెస్టుల్లో గెలిచింది. 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. జులై ఆరవ తేదీనుంచి లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా మూడో టెస్టుప్రారంభం కానుంది.



## ఆసీస్‌క్రికెటర్లకు లార్డ్స్‌ఎంసిసి క్షమాపణ

**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌ఆసీస్‌లమధ్య జరిగిన రెండో టెస్టులో విజయం కన్నా బెయిర్‌స్టో ఔట్ వివాదం ఎక్కువ హైలైట్ అయింది. ఆసీస్‌జట్టుకు నేరుగా గెలవడం చేతకాక ఇలా చీటింగ్‌చేసి గెలవాలని చూసిందంటూ ఇంగ్లండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. నిజానికి బెయిర్‌స్టో ఔట్ సరైనదే. బంతి డెడ్‌కాకముందే క్రీజులోనుంచి బయటికి వెళ్లి మాట్లాడటం తప్పు ఇదే అదనుగా భావించినఅలెక్స్ క్యారీ వికెట్లవైపు బంతిని వేసి తన కర్తవ్యాన్ని పూర్తిచేసారు. దీన్ని క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని ఆసీస్‌టీమ్‌పై ఎంసిసి సభ్యులుకూడా ఆసీస్ ప్లేయర్లను బూతులు తిట్టారు. వీరితో ఉస్మాన్‌ఖవాజా, డేవిడ్ వార్నర్ వాగ్వాదానికి దిగారు. సాధారణంగా ఇతర వేదికలకంటే లార్డ్స్‌లో లాంగ్‌రూమ్‌పేరుతో ఎంసిసి సభ్యులకోసం ఒక లాంగ్‌రూమ్ ఉంటుంది. ఇందులో మెర్లీబోన్‌క్రికెట్‌క్లబ్, మిడిల్‌సెక్స్ కౌంటీక్రికెట్‌క్లబ్ సభ్యులకు మాత్రమే ఎంట్రీ ఉంటుంది. వీళ్లు వివిఐపిల హోదాల లాంగ్‌రూమ్‌లో కూర్చుని మ్యాచ్ చూస్తారు. రెండుజట్లు సభ్యులు వీరిమీదుగానే డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లాలి. అక్కడే ఉన్న కొందరు ఉస్మాన్ ఖవాజాతో గొడవపడ్డారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ ప్రతినిధులను వారించాల్సిందిపోయి ఉస్మాన్‌ఖవాజాను బలవంతంగాతోసేసారు. తర్వాత వార్నర్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆతడుసైతం తగ్గకుండా వాదించాడు. దీనితో సెక్యూరిటీ వార్నర్‌ను కూడా బలవంతంగా అక్కడినుంచి పంపించేశాడు. ఈసంఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంసిసి ఆస్ట్రేలియా జట్టుకు క్షమాపణలు కోరుతూ బహిరంగ లేఖ విడుదలచేసింది. ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్‌కవాజా, వార్నర్‌లకు క్షమాపణలు అమర్యాదగా ప్రవర్తించిన సభ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై సస్పెన్షన్‌వేటు వేసామని, గ్రౌండ్‌లో జరిగిన అంశాన్ని నిలదీసే అధికారం బయటివారికి లేదని, అది వారికి సంబంధంలేని అంశమని లార్డ్స్ ఎంసిసి ప్రకటన విడుదలచేయడంతో వివాదం సద్దుమణిగింది.

# ఐసిసి ఆపోస్టు తొలగించాలి!

## యూనివర్సల్ బాస్ క్రిస్‌గేల్ డిమాండ్



**న్యూఢిల్లీ:** రెండుసార్లు ఛాంపియన్ ఆటతోక్రికెట్‌ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్ టీమ్‌ప్రస్తుతం ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. సరికదా పసికూన చేతిలో ఓడి ఇంటికి పోయింది. ఈ టోర్నీలో వెస్టిండీస్ లేకపోవడంపై అనేకమంది అభిమానులు ఆవేదన వ్యక్తంచేసారు. ఐసిసి కూడా వెస్టిండీస్ టీమ్ ఆటగాళ్ల ఆవేదనను తెలుపుతూ ఇన్‌స్టాలో ఓరీల్‌షేర్‌చేసింది. వెస్టిండీస్ టీమ్ ప్లేయర్లు, మాజీ ప్లేయర్లు తీవ్రబాధను వ్యక్తంచేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ విడియోపై స్పందించిన వెస్టిండీస్ దిగ్గజ ప్లేయర్ క్రిస్‌గేల్ ఈపోస్టును తొలగించాలని ఐసిసిని కోరాడు. వెస్టిండీస్‌పతనానికి ఆర్థిక సంక్షోభం కూడా కారణమని జట్టు దిగ్గజ క్రికెటర్ ఇయాన్‌బిషప్ అన్నాడు. ఆజట్టులోని ఆటగాళ్లు క్రికెట్‌లోకి రాకముందే పతనం ప్రారంభం అయిందన్నాడు. ప్రస్తుత జట్టుక్రికెట్‌ఆరంభించకముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపుపదేళ్లుగా మాజట్టు వన్డేల్లో పెద్దజట్లపై సరైన ప్రదర్శన చేయలేదని అన్నాడు. టి20ల్లో మాత్రమే రెండుసార్లుప్రపంచ ఛాంపియన్లు అయాం. తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ప్రస్తుత విండీస్‌కు ఇంతకుమించి ప్రదర్శనచేసే సత్తా ఉందని నమ్ముతున్నా. కోచ్‌లు, కెప్టెన్‌లు మారారు. వారికి కుదురుకునే సమయం ఇవ్వాలి. తక్కువ వనరులతోనే జింబాబ్వే అదరగొడుతుంటే వెస్టిండీస్‌ఎందుకు మెరుగవ్వదు అని బిషప్‌ప్రశ్నించాడు.

# కొత్తరూపంలో హాకీ ఇండియా లీగ్

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్‌ను తిరిగి కొత్తరూపంలో తీసుకొచ్చేందుకు హాకీ ఇండియా కృషిచేస్తోంది. ఈసారి పురుషులతోపాటు మహిళలకు కూడా మ్యాచ్‌లునిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 2024 చివరిలో లేదా 2025 ఆరంభంలో ఈలీగ్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఆర్థిక సమసనయలు, ఫ్రాంచైజీ యజమానులనుంచి సహకారం లేకపోవడంతో 2017లో హెచ్‌ఐఎల్‌ను ఆపేసారు. ఇపుడు దిలీప్ టిర్కీ సారథ్యంలోని హాకీ ఇండియా ద్వారాయువ ఆటగాళ్లకుప్రోత్సాహాన్ని అందించి దేశంలో హాకీ పునరుజ్జీవం దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈక్రమంలోనే హాకి ఇండియా లీగ్‌నిర్వహించేందుకు వచ్చే ఏడాది కొంతసమయం కేటాయించాలని అంతర్జాతీయ హాకీ సమఖ్యను హెచ్‌ఐ కోరింది. హెచ్‌ఐఎల్‌నిర్వహణకోసం వచ్చే ఏడాది ఒలింపిక్స్ తర్వాత లేదా 2025 జనవరిలో కొంత కాలవ్యవధినివ్వాలని కోరామని దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీనుంచి అధికారిక వివరణకోసం చూస్తున్నట్లు దిలీప్ అన్నాడు. పురుషులతోపాటు మహిళలకు కూడా లీగ్‌నిర్వహించాలనుకుంటున్నట్లు పురుషుల్లో ఎనిమిది, మహిలల్లో నాలుగు జట్లు ఉంటాయని, దేశంలోని యువ హాకీ ప్లేయర్లకు కావాల్సిన ప్రోత్సాహాన్ని ఈ లీగ్‌అందిస్తుందని అన్నాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు అందరూ ఈ లీగ్‌లో ఆడే అవకాశం ఉంది. 2013లో జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ఆరుజట్లు పోటీకి దిగాయి.

# మళ్లీ ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబై, జులై 3:** కార్ల దిగ్గజం టాటామోటార్స్ మరోసారి కస్టమర్లకు షాకిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తన వాహనాల ధరలను పెంచిన సంస్థ తాజాగా మరోసారి ధరల పెంపును ప్రకటించింది. అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. అన్నిమోడళ్ల, వేరియంట్లపై సగటు 0.6 శాతం ధరల భారం ఉంటుందని టాటా మోటార్స్ వెల్లడించింది. దీంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల ధరలు కూడా పెరగనున్నాయి. ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కార్లు, ఎస్‌యువిల ధరలు జులై 17 నుంచి వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. ధరల భారం లేకుండా ఉండాలంటే ఈ తేదీలోపు కొనుగోలు చేయవచ్చు. అలాగే జులై 16 లోపు చేసుకును బుకింగ్స్‌పై, 2023 జులై 31 వరకు అయ్యే డెలివరీలపై ధరల పెంపు భారం ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. టాటా నెక్సాన్, టాటా పంచ్, టాటా హారియర్, టాటా సఫారీ, టాటా ఆల్ట్రోజ్ వంటి మోడల్స్ పాపులర్ మోడల్స్‌గా ఉన్నాయి. నెక్సాన్ ఈవీ, టియాగో ఈవీ, టిగోర్ ఈవీ అమ్మకాలతో ఈవీ సెగ్మెంట్‌లో టాప్‌లో ఉన్న విషయం విదితమే. కాగా 2022-23 మొదటి త్రైమాసికంలో టాటామోటార్స్ 2,31,248 యూనిట్లతో పోలిస్తే 2023-24 తొలి త్రైమాసికంలో 2,26,245 వాహన విక్రయాలను నమోదు చేసింది. జూన్ 2023 నెల దేశీయ అమ్మకాలపరంగా, టాటా మోటార్స్ 80,383 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది జూన్ అమ్మకాల కంటే 79,606 వద్ద స్వల్పంగా ఎక్కువ. దేశీయ విపణిలో పివిల పరంగా మొత్తం విక్రయాలపరంగా, జూన్ 2022లో 45,197 యూనిట్లతో పోలిస్తే జూన్ 2023లో టాటా మోటార్స్ 47,235 యూనిట్లను విక్రయించింది.



# పాక్‌లో జాక్‌మా ఆకస్మిక పర్యటన..

**ఇస్లామాబాద్,జులై 3:** చైనా పాలక వర్గాన్ని విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అలీబాబా సంస్థల వ్యవస్థాపకుడు జాక్ మా పలు దేశాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాజాగా ఆయన పాకిస్థాన్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ మేరకు పాక్ కథనం వెల్లడించింది. అయితే పర్యటన వివరాలు గోప్యంగా ఉండడంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మాజీ చైర్మన్ మహమ్మద్ అజ్ఫర్ అహ్సన్ ఈ పర్యటనను ధ్రువీకరించినట్లు కూడా వెల్లడించాయి. జూన్ 29న జాక్‌మా లాహోర్ వచ్చారని, 23గంటల పాటు అక్కడ ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ అధికారులు, మీడియాతో ఎటువంటి సంభాషణ జరపలేదు. ఒక ప్రైవేట్ ప్రాంతంలో బస చేసిన ఆయన, జూన్ 30న తిరిగి వెళ్లిపోయారు. ఆ పర్యటన వేళ జాక్ మా వెంట ఏడుగురు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం. ఆయన నేపాల్ నుంచి పాకిస్థాన్ చేరుకున్నారని సమాచారం. ఈ పర్యటనతో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. వారు పాక్‌లో వ్యాపార అవకాశాలను అన్వేషించినట్లు తెలుస్తోంది. అలాగే ట్రేడ్‌సెంటర్‌లో సందర్శన, ప్రముఖ వ్యాపారవేత్తలో సమావేశాలు నిర్వహించారు. అయితే ఏమైనా ఒప్పందాలు జరిగాయా? అనే విషయం మాత్రం బయటకు రాలేదు. ఈ ఆకస్మిక రాక వివరాలు గోప్యంగా ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు ఇది సానుకూల ఫలితాలను ఇస్తుందని అహ్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని, దీని గురించి చైనా దౌత్యకార్యాలయానికి కూడా సమాచారం లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం జాక్‌మాతో సమావేశాలు జరిపి, ఆయనకున్న అనుభవాన్ని దేశ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తంఅయ్యాయి. అలీబాబాగ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగినజాక్‌మా, 2020 లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లోపడ్డారు. తర్వాత ప్రభుత్వం యాంట్‌గ్రూప్‌పై చర్యలు చేపట్టింది. కొన్ని నెలల పాటు బాహ్య ప్రపంచానికి ఆయన కనిపించలేదు. దీంతో 2021 చివర్లో ఆయన చైనాకువీడారు. ఆతర్వాత జాక్‌మా బహిరంగంగా కనిపించిన సందర్భాలు అరుదు. జపాన్, ఆస్ట్రేలియా,థాయ్‌లాండ్ వంటి దేశా ల్లో ఉన్నట్లు ఫోటోలు మాత్రం దర్శనమిచ్చాయి. దాదాపు ఏడాదిన్న తర్వాత మార్చిలో జాక్‌మా గతనెలలో చైనాకు తిరిగి వచ్చారు.



# తయారీ రంగం మందగమనం!



**న్యూఢిల్లీ, జులై 3:** భారత తయారీ పరిశ్రమ ఈ యేడాది జూన్‌లో రెండో అత్యధిక వృద్ధి రేటును నమోదుచేసింది. అయితే అంతకుముందు మే నెల కంటే కొంచెం నెమ్మదించిందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) తెలిపింది. గత నెల గ్లోబల్ మార్కెట్లలో అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉండడంతో పిఎంఐ సూచి 58.7 పాయింట్లకు పడిపోయింది. అయితే దేశీయ వస్తువులకు ఉన్న బలమైన డిమాండ్ కారణంగా పిఎంఐ సూచి అధికంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ వెల్లడించింది. దాంతో వరుస 24 నెలల నుంచి పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎగువన నమోదవుతూ వచ్చింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి గానూ దానికి దిగువన ఉంటే వృద్ధి క్షీణతగానూ పరిగణిస్తారు. జూన్‌లో పెరిగిన అమ్మకాలకు తగినట్లుగా కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. సరఫరా కూడా మెరుగ్గా ఉంది. దానివల్లే గత యేడాదిన్నర కాలంలో అత్యంత వేగవంతమైన వృద్ధిగా జూన్ నెల పిఎంఐ సూచి నమోదైందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియాన డి లిమా అన్నారు. సమీక్షించిన నెలలో కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాకుండా వరుసగా 15వ నెలలో విదేశీ డిమాండ్ పుంజుకుందని పొలియాన డి లిమా పేర్కొన్నారు.

# రష్యా క్రూడ్ దిగుమతులు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, జులై 3:** దేశంలోకి రష్యా ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. గడచిన కొన్ని నెలలుగా దిగుమతులను అంతకంతకూ పెంచుకుంటూ వస్తున్న భారత్ జూన్‌లోనూ ఆ ఒరవడిని కొనసాగించింది. ఏకంగా రోజుకు 2.2మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. యేళ్లుగా మధ్యప్రాచ్య దేశాల నుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం చౌక ధరకే చమురును విక్రయించడం మొదలుపెట్టాక రష్యా నుంచి భారత్ తన దిగుమతులను పెంచుకుంటూ వస్తోంది. దేశంలోకి చమురు దిగుమతుల్లో ఒకప్పుడు 2శాతంగా ఉన్న రష్యా వాటా మే నెలలో 46శాతానికి చేరింది. తాజాగా జూన్‌నెలలో సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు భారత్‌కు చేసే ఎగుమతుల కంటే రష్యా క్రూడాయిల్ ఎగుమతులే అధికం కావడం విశేషం. ఇప్పటికే రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులు పీక్‌కు చేరిన నేపథ్యంలో ఇంతకుమించి పెరగకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్డంకులతో పాటు ఇతర చమురు సరఫరా దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించడమూ కారణమని అంటున్నారు. రష్యా చమురు సప్లయ్ తగ్గుముఖం పట్టడం వల్ల వచ్చే నెల దిగుమతులు తగ్గే అవకాశం ఉందనీ భావిస్తున్నారు. రష్యా క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థ ఇండియా ఆయిల్ కార్పొరేషన్ అగ్రస్థానంలోఉండగా, ఆ తర్వాత స్థానంలో రిలయన్స్ ఉందని తెలిపింది.



# టాప్‌గేర్‌లో విద్యుత్ వాహన రంగం

**న్యూఢిల్లీ, జులై 3:** రానున్న సంవత్సరాల్లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అత్యంత వేగవంతంగా పెరుగుతుందని ఒక నివేదిక నివేదించింది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతుతో పాటు మెరుగైన ఛార్జింగ్ సదుపాయాలు, క్లీన్ అండ్ సస్టైనబుల్ మొబిలిటీ పరిష్కారాలకు మారడానికి వినియోగదారులు సానుకూలంగా ఉండడం ద్వారా ఈవీల వృద్ధి గణనీయంగా ఉంటుందని ప్రముఖ ఆటో పరికరాల తయారీ సంస్థ రానె బ్రేక్ లైనింగ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన పాత వాహనాల స్క్రాప్ చేసే కార్యక్రమం మొత్తం వాహన పరిశ్రమ వృద్ధికి సహాయపడనుంది. ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న పరికరాలపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ సరఫరాను పటిష్టం చేయడంపై పరిశ్రమ దృష్టిసారించగలిగితే వృద్ధి ఊపందుకుంటుందని కంపెనీ అభిప్రాయపడింది. అలాగే భారత్‌ను గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీ హబ్‌గా మార్చేందుకు టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టడం, తయారీ, తయారీయేతర కార్యకలాపాలను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు కృషి చేయాలని కంపెనీ వివరించింది. ఇక ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 ఉద్గార నిబంధనల రెండవ దశ వల్ల వాహనాల ధరలు పెరిగాయి. ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య పరిశ్రమపై ఈ పరిణామం కొత్త ఒత్తిడిని కలిగించినప్పటికీ, వృద్ధి కొనసాగుతుందని కూడా రానె బ్రేక్ లైనింగ్ పేర్కొంది.



# వాణిజ్యం

## సరికొత్త గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లతో దేశీయ స్టాక్ సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. మరోసారి సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలను చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దూసుకెళ్లాయి. చివరికి సెన్సెక్స్ 486.49 పాయింట్లు పెరిగి 65,205.05 పాయింట్ల నిలిచింది. నిఫ్టీ కూడా 133.50 పాయింట్లు పెరిగి 19,322.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, మారుతి సుజుకీ, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద నిలిచింది.

## 792 బిలియన్ డాలర్లకు యాప్ ఎకానమీ!

**న్యూఢిల్లీ, జులై 3:** దేశీయంగా యాప్ ఎకానమీ 2030 నాటికి 792 బిలియన్ డాలర్లకు చేరనుంది. తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 12శాతం వాటాను దక్కించుకోనుంది. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బిఐఎఫ్) రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. బిఐఎఫ్ తరఫున ఐసిఆర్‌ఐఇఆర్ సీనియర్ విజిటింగ్ ప్రొఫెసర్ రేఖా జైన్, ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్లు విశ్వనాథ్ పింగళి, అంకుర్ సిన్హా దీన్ని తయారు చేశారు. మొబైల్ అప్లికేషన్ల చుట్టూ తిరిగే యాప్‌ల అభివృద్ధి, ఇన్-యాప్ కొనుగోళ్లు, సబ్‌స్క్రిప్షన్లు, ప్రకటనలు మొదలైన వాటి వ్యవస్థను యాప్ ఎకానమీగా నివేదిక వివరించింది. దీని ప్రకారం ప్రస్తుతం జిడిపి 3,820 బిలియన్ డాలర్లుగా ఉండగా యాప్ ఎకానమీ 145 బిలియన్ డాలర్లుగా ఉంది. జిడిపి 6,590 బిలియన్ డాలర్లకు చేరినప్పుడు ఇది 791.98 బిలియన్ డాలర్లకు చేరనుంది. జిడిపి వృద్ధి కన్నా నాలుగు రెట్లు అధికంగా యాప్ ఎకానమీ 32శాతం స్థాయిలో వృద్ధి చెందనుందని జైన్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ యూజర్ల పెరుగుదల, ఎకానమీ వృద్ధి ఇందుకు దోహదపడగలదని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.